ప్రభాతనవ
SINGIDI | తెలుగు దినపత్రిక
# సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
బుధవారం 16 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 90 | పేజీలు 12 | వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

మనం ఇంకా సిద్ధం కాలేదు..

బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు

2






## యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు ఖరారు

2

కస్టమర్లపై భారం లేదన్న ఎన్‌పీసీఐ

రూ. 2,000 దాటిన మర్చంట్ పేమెంట్లపై 0.4 శాతం ఛార్జీ

వినియోగదారులకు ఎలాంటి అదనపు భారం ఉండదు



"పచ్చని ప్రకృతి ఒడిలో, వాన చినుకుల సాక్షిగా సాగుతున్న కల్మషం లేని చిన్నారుల స్నేహానికి...ఐక్యత ను చూపే దృశ్యానికి అక్షర రూపం ఈ కవిత."

### ప్రకృతి ఒడిలో పచ్చని స్నేహం..

## వాన చినుకుల కోలాహలం !

ఆకాశం అల్లిన నీలి రంగు మేఘాల చాటున, నేలమ్మ మురిసిపోయే పచ్చని చెట్ల నీడన, చిరు జల్లుల సంగీతం మొదలవుతుంటే, బాల్యపు స్నేహం సరికొత్త రాగం తీస్తోంది!
కొబ్బరి ఆకులపై పడుతున్న వాన బిందువులు, మట్టి వాసనను మోసుకొచ్చే చల్లని గాలులు, ప్రకృతి పరవశించి చూస్తున్న వేళ, ఈ చిన్నారుల అడుగులు ఆనంద తాండవం చేస్తున్నాయి!
చేతులు కలిపి, మనసులు ముడిపి, కష్టాన్ని సైతం ఇష్టంగా మార్చుకుంటూ, తడిసిన దారిలో ఒకరి కొకరు తోడై, నిష్కల్మషమైన స్నేహానికి రూపంలా నడుస్తున్నారు!
వాన దేవుడు కురిపించే ప్రతి చినుకు, ఈ పిల్లల నవ్వుల్లో ముత్య మై మెరుస్తోంది, ప్రకృతి ఇచ్చిన ఈ పచ్చని వేదికపై, కల్మషం లేని బాల్యం పండగలా విరుస్తోంది!

(గిరి ప్రసాద్ సోములు... జర్నలిస్ట్ )

## ఎర్రవల్లిలో శుద్ధి ఘటనలో ఏడుగురి అరెస్ట్

సిద్దిపేట: సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద పసుపు నీళ్లతో శుద్ధి చేసిన కేసులో ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వరదరాజ్‌పూర్‌కు చెందిన మాజీ సర్పంచ్‌తో పాటు ఆరుగురు బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు. విజయవాడ లోని ఓ లాడ్జిలో ఉండగా వారిని పట్టుకున్నట్లు సమాచారం. ఆరుగురి ఫోన్లు స్విచాఫ్‌లో ఉండగా.. మరొకరు ఆన్ చేయడంతో పోలీసులు లొకేషన్ ట్రాక్ చేసి పట్టుకున్నారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (సింగిడి):

2





## అరెస్టుపై హైకోర్టు బ్రేక్


నిందితులకు నోటీసులు ఇచ్చి దర్యాప్తు చేయాలని ఆదేశం

ఏడేళ్లలోపు శిక్ష వర్తించే కేసులపై పోలీసులను నిలదీసిన కోర్టు

సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాలని స్పష్టీకరణ

అరెస్టులపై పోలీసుల తీరును తప్పుబట్టిన హైకోర్టు

2



## ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌తో రేవంత్ భేటీ

వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు విజ్ఞప్తి

ఫ్యూచర్ సిటీపై ఆగా ఖాన్ ఆసక్తి

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం

2

హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్–Vతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా సమావేశ మయ్యారు. ఈ భేటీలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు , ఆగా ఖాన్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇటీవల దివంగతులైన ప్రిన్స్ రహీమ్ తండ్రి ఆగా ఖాన్–IV మృతి పట్ల సీఎం సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తెలంగాణ వారసత్వ సంపద పునరుద్ధరణలో ఫౌండేషన్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. శాసనమండలి భవనం, కుతుబ్ షాహీ టూంబ్స్ అభివృద్ధిలో ఫౌండేషన్ అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

హైదరాబాద్ (సింగిడి)

## 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది: రఘునందన్ రావు

2

రిజిస్ట్రేషన్లు కాక లక్షలాది మంది ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు

అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ

కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు

# ఆలోచింపజేస్తున్న సింగిడి కథనాలు

SINGIDI

### డిపార్ట్మెంట్‌లో చర్చనీయాంశం

పోలీసింగ్‌పై ప్రజల్లోకి వెళ్తున్న స్టోరీస్... సంస్కరణలు తథ్యమంటున్న మేధావులు




(స్టేట్ బ్యూరో - సింగిడి)

పది రోజులుగా సింగిడి తెలుగు దినపత్రికలో 'ఖద్దరు క్రీ(నీ)డలో ఖాకీలు' పేరిట ప్రచురితమవుతున్న స్టోరీలు మంచి జనాదరణ పొందుతున్నాయి. పోలీసింగ్ విధానంతో పాటు తప్పొప్పులను నిర్మొహమాటంగా చెప్పడం, రాజకీయ నాయకులు పోలీసులను ఎలా వాడుకుంటున్నారో విడమర్చి చెప్పడం ప్రజలను ఆకట్టుకుంది. కథనం ప్రచురితమైన ప్రతిరోజూ 'సింగిడి' ప్రతినిధులకు వస్తున్న ఫోన్ కాల్సే అందుకు నిదర్శనం. విధుల్లో చేరినప్పటి నుండి అంచలంచెలుగా ఎదుగుతున్న తీరుతో పాటు ఎదురు దెబ్బలు తగులుతున్న తీరును సైతం వివరించడం అందర్నీ ఆకట్టుకుంటున్నది. అదే సమయంలో రాజకీయ నాయకులు ఎంత ఒత్తిడికి గురిచేస్తున్నారనేది కూడా నిర్మొహమాటంగా చెప్పడం జరిగింది. ఇక మంచి అధికారులకు 'గ్రహణం' పట్టినట్లు రాజకీయ నాయకులు,పరిపాలకులు వ్యవహరించడం కూడా గట్టిగా రాశాం. అత్యంత క్రమశిక్షణ గల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన పోలీస్ డిపార్ట్మెంట్ లో సంస్కరణలు తథ్యమని, ముఖ్యంగా పేద,అమాయక ప్రజలకు పోలీస్ సేవలు మరింత అవసరమనే అభిప్రాయం మేధావుల నుంచి వినిపిస్తున్నది. ఈ క్రమంలో అందరి దృష్టి డిజిపి సి వి ఆనంద్ పై పడింది. సమర్థవంతమైన అధికారిగా పేరున్న ఆయన మరి ఎలాంటి సంస్కరణలు తేనున్నాడో చూద్దాం.

ఆనంద్... మంచి కాఫీలాంటి ఆఫీసరే... కానీ....?

తరువాతి సంచికలో..



## సీఎం రేవంత్‌రెడ్డితో ఎలాంటి విభేదాలు లేవు

ప్రభుత్వం, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడి

పార్టీ సమస్యలను అంతర్గత వేదికల్లోనే చర్చించాలని సూచన

కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే.. కానీ,: మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి

పార్టీ హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని స్పష్టీకరణ

2

## మనసున్న మంత్రి

### ప్రత్యర్థి కుటుంబానికి అండగా అడ్లూరి



**ఎన్నికల ప్రచారంలో పోటీపడ్డారు... తిట్టుకున్నారు... రెండు పార్టీలు పోటాపోటీ ప్రచారం చేశాయి. ఓ పార్టీ ఓడిపోయింది.. ఓ పార్టీ గెలిచింది...కాలం మారింది...గెలిచినాయన అదృష్టవశాత్తు మంత్రయ్యారు... పాపం ఎదుటి పార్టీ నుండి ఖర్చు పెట్టుకుని తండ్లాడిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. చివరిగా ఆయన రాసిన లేఖతో అందరిని ఏడిపించారు. లక్షలాది మందిని కంటతడి పెట్టించిన ఈ సంఘటనలో.., మంత్రి తన మనసు చాటుకున్నారు.**

(స్టేట్ బ్యూరో - సింగిడి)

మంగళవారం మృతి ఇంటికి వెళ్లి కుటుంబానికి కాస్త ఆర్థిక సాయం చేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాగా మృతుడు ఎండవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్. ప్రత్యర్థి కుటుంబమే అయినప్పటికీ ఎక్కడ కూడా అలాంటి ధోరణి లేకుండా మానవత్వంతో వ్యవహరించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయి. జగన్ ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధాకరమని, బాధను దిగమింగుకొని కుటుంబం భవిష్యత్తుపై ఆశతో గడపాలని, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆ కుటుంబాన్ని భుజం తట్టి లక్ష్మణ్ హామీ ఇచ్చారు.జగన్ భార్యకు ఔట్సోర్సింగ్ ఉద్యోగంతో పాటు పిల్లల చదువుకు కూడా తోడ్పడుతానని అందరి ముందూ హామీ ఇచ్చారు.మనసున్న మంత్రిగా లక్ష్మణ్ కుమార్ పై గ్రామమంతా ప్రశంసించారు.

## 22-ఏ నిషేధిత భూముల జాబితాపై ప్రభుత్వం కసరత్తు

2

నేడు అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధం

అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

### తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ కానుక

అదనంగా 5 లక్షల ఇళ్లు మంజూరు

ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్ల కేటాయింపు

తెలంగాణకు 2 లక్షల ఇళ్లు

ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రయోజనం

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులకు ఇళ్ల నిర్మాణానికి అవకాశం

త్వరలో జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక

2



ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద తెలుగు రాష్ట్రాలకు అదనంగా మరో 5 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఇప్పటికే కేటాయించిన ఇళ్లకు అదనంగా ఈ ఇళ్లను అందించనుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షలు, తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించింది. ఈ నిర్ణయంతో రెండు రాష్ట్రాల్లోని ఇళ్లు లేని పేద కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద తెలుగు రాష్ట్రాలకు అదనంగా మరో 5 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఇప్పటికే కేటాయించిన ఇళ్లకు అదనంగా ఈ ఇళ్లను అందించనుంది.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 (సింగిడి)

## 2029 నాటికి అర్హులందరికీ సొంతిల్లు

### గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

2027 మార్చి నాటికి 5.52 లక్షల గృహాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశం

ఉచిత ఇళ్ల స్థలాల కోసం పారదర్శక విధానం అమలు చేయాలని సూచన

కేంద్ర సహకారంతో రాష్ట్రంలో పారిశ్రామిక టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళిక

కుప్పం నియోజకవర్గంలో సంతృప్త స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్దేశం

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన గృహాన్ని అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 'హౌసింగ్ ఫర్ ఆల్' కార్యక్రమాన్ని సాచురేషన్ విధానంలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని గడువు నిర్దేశించారు.

అమరావతి, సెప్టెంబర్ 15 (సింగిడి)

2



## తిరుమలలో బ్రహ్మోత్సవాల శోభ

### ధ్వజారోహణంతో మొదలైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



2

పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేసిన వేద పండితులు

కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసిన చంద్రబాబు

# 22-ఏ నిషేధిత భూముల జాబితాపై ప్రభుత్వం కసరత్తు

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (సింగిడి)**

22-ఏ నిషేధిత భూముల జాబితాపై తెలంగాణ ప్రభుత్వం కీలక కసరత్తు చేస్తోంది. నేడు అసెంబ్లీలో 22-ఏ భూముల అంశంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇవ్వనున్నందున సీఎం పలువురు మంత్రులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ ఎంసీహెచ్‌ఆర్డీ క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు.
22-ఏ జాబితాలో ఉన్న భూముల విషయంలో ప్రజలు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించిన్నట్లు తెలుస్తోంది. నిషేధిత జాబితాలో ఉన్న భూములను పరిశీలించి అర్హమైన భూములను జాబితా నుంచి తొలగించడం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే మార్గాలపై మంత్రులతో సీఎం చర్చించిన్నట్లు సమాచారం. అదేవిధంగా భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం. రేపటి అసెంబ్లీ చర్చలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని వెల్లడించేలా ఇప్పటికే వివిధ శాఖల నుంచి అందిన సమాచారం, 22-ఏ భూములకు సంబంధించిన వివరాలను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. మంత్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటూ అసెంబ్లీలో ఇవ్వాల్సిన సమాధానంపై తుది కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద 22-ఏ నిషేధిత భూముల జాబితా ప్రక్షాళన, భూ యజమానుల సమస్యల పరిష్కారం, రిజిస్ట్రేషన్లకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో 22ఏ భూముల విషయంలో జరిగిన పరిణామాలు, ప్రస్తుతం ఉన్న సమస్యలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభలో వివరించే అవకాశం ఉంది. అదే విధంగా అసెంబ్లీలో 22ఏ అంశాన్ని ఎలా ప్రస్తావించాలి, ప్రతిపక్షాల విమర్శలకు ఏ విధంగా సమాధానం ఇవ్వాలనే దానిపైనా మంత్రులతో చర్చించినట్లు తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భూ అక్రమాల అంశాన్ని కూడా రేపు సభలో ప్రస్తావించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. 22ఏ భూముల వ్యవహారంలో అసలు సమస్యకు కారణాలేంటి? గతంలో భూముల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? ఎవరి హయాంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు? అనే అంశాలను సభా వేదికగా సీఎం వివరించే అవకాశం ఉంది.
మొత్తంగా 22ఏ భూముల అంశంపై రేపటి అసెంబ్లీ చర్చకు ముందే రేవంత్ రెడ్డి మంత్రులతో కసరత్తు చేసినట్లు సమాచారం. ఒకవైపు ప్రభుత్వ నిర్ణయంపై స్పష్టత ఇవ్వడంతోపాటు, మరోవైపు నిజంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులకు వెసులుబాటు కల్పించేలా పరిష్కార మార్గాలను అన్వేషించిన్నట్లు తెలుస్తోంది.



# 2029 నాటికి అర్హులందరికీ సొంతిల్లు

మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు ఆ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్), పీఎం జన్ మన్ వంటి వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణ పనులను వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో 1.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. డిసెంబరు 2026 నాటికి 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారుల గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పీఎంఏవై 1.0, 2.0, పీఎం జన్ మన్ పథకాల కింద మొత్తం 18.72 లక్షల ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 13.20 లక్షలు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో 16.11 లక్షల ఇళ్లకు గాను 11.31 లక్షలు, ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గాను 1.88 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు.



**ఉచిత ఇళ్ల స్థలాలపై ప్రత్యేక కార్యాచరణ**

ఇంటి స్థలం లేని అర్హులైన కుటుంబాలను కచ్చితంగా గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖలతో పాటు ఆర్టీజీఎస్ నుంచి డేటాను అనుసంధానం చేసి, డూప్లికేషన్ లేకుండా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక జాబితాలు ప్రచురించి, అభ్యంతరాలు స్వీకరించి, పారదర్శకంగా పరిష్కరించిన తర్వాతే తుది జాబితాలను ఖరారు చేయాలని స్పష్టం చేశారు.
ఇప్పటికే ఉన్న లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరాన్ని బట్టి 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని నిర్దేశించారు. కుప్పం నియోజకవర్గంలో సాచురేషన్ విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలని ప్రత్యేకంగా ఆదేశించారు.

**పారిశ్రామిక టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళిక**

రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలను పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పారిశ్రామిక టౌన్‌షిప్‌లను నిర్మించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. శ్రీసిటీ సహా ఇతర పారిశ్రామిక ప్రాంతాల్లో ఈ టౌన్‌షిప్‌ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ)తో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.
2027 డిసెంబరు నాటికి మరో 75 వేల కొత్త గృహాలు మంజూరయ్యేలా, 1.5 లక్షల ఇళ్లను పైప్‌లైన్‌లో ఉంచేలా చూడాలని, ఇందుకు అవసరమైన నిధుల కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.




# ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

**న్యూఢిల్లీ (సింగిడి)**

టెక్నాలజీ రంగంలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఏఐ' పురోగతి వేగాన్ని కొంతమేర తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ సాంకేతికత తీసుకురాబోయే భారీ మార్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచం ఇంకా సిద్ధంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక అంశాలను పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది గతంలోని పర్సనల్ కంప్యూటర్లు లేదా ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణల కంటే భిన్నమైనదని, ఇది సమాజంలో లోతైన మార్పులకు కారణమవుతుందని బిల్ గేట్స్ వివరించారు. "ఇంత వేగవంతమైన, విస్తృతమైన మార్పులకు మనం ఇంకా సంసిద్ధం కాలేదు. నిరంతరం ఆవిష్కరణలను ప్రోత్సహించే నేనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యంగా అనిపించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో ఏఐ ఆధారిత సైబర్ దాడుల రూపంలో పెను ముప్పు పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలోనే, స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ మోడల్స్ నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు వచ్చిన 'హగ్గింగ్ ఫేస్ ఘటన'ను ఆయన ప్రస్తావించారు. ఇటీవల టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ వంటి టెక్ దిగ్గజాలు సైతం ఏఐ అభివృద్ధి వేగం పట్ల ఇటువంటి ఆందోళనలనే వ్యక్తం చేశారు. ఇప్పుడు బిల్ గేట్స్ కూడా వారి వాదనతో ఏకీభవించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు, ఏఐ వల్ల అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయని గేట్స్ ఫౌండేషన్ విశ్వసిస్తోంది. తమ 'గోల్‌కీపర్స్ రిపోర్ట్'లో పేర్కొన్నట్లుగా, ఏఐని సరైన మార్గంలో నడిపిస్తే, అది సామాజిక సమానత్వాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనంగా మారుతుందని వెల్లడించింది. ఈ దిశగా, సమానత్వంతో కూడిన ఏఐ అభివృద్ధి కోసం తమ ఫౌండేషన్ 1 బిలియన్ డాలర్లను కేటాయించినట్లు స్పష్టం చేసింది.

## 22ఏ భూముల సమస్య
# తీవ్ర రూపం దాల్చింది

**లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు**

**అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ**

**కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (సింగిడి):**

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

# తిరుమలలో బ్రహ్మోత్సవాల శోభ

**తిరుమల, సెప్టెంబర్ 15 (సింగిడి):**

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం సాయంత్రం ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ రెండు ప్రధాన ఘట్టాలతో తిరుమల గిరులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచికగా, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారి సమక్షంలో పండితుల వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేశారు. ఈ ధ్వజారోహణం ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను, సకల జీవరాశులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం సంప్రదాయం. ఈ కార్యక్రమంతో తొమ్మిది రోజుల ఉత్సవాలకు వైభవంగా తెర లేచింది. మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని పాటించారు. సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్నారు. సీఎం వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రహ్మణి ఉన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ముందుగా బేడి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత పట్టువస్త్రాలను తలపై ఉంచుకుని, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి అర్చకస్వాములు వేదాశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర నేతలు, అధికారులు ఉన్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ కూడా ఈ సందర్భంగా ఆలయంలో కనిపించారు.





# యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు ఖరారు

**న్యూఢిల్లీ (సింగిడి)**

దేశవ్యాప్తంగా విస్తృతంగా వినియోగంలో ఉన్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కీలక ప్రకటన చేసింది. వ్యాపారులకు చేసే చెల్లింపులపై కొన్ని రుసుములను ప్రవేశపెట్టినప్పటికీ, ఆ భారం వినియోగదారులపై పడదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం కోట్లాది మంది యూపీఐ వినియోగదారులకు పెద్ద ఊరటనిస్తోంది. ఎన్‌పీసీఐ తాజా నిబంధనల ప్రకారం, వ్యాపార చెల్లింపులలో (మర్చంట్ పేమెంట్స్) రూ. 2,000 దాటిన లావాదేవీలపై 0.4 శాతం రుసుము వర్తిస్తుంది. అయితే, ఈ ఛార్జీని కస్టమర్ల నుంచి వసూలు చేయకుండా వ్యాపారులే భరించాల్సి ఉంటుంది. గరిష్ఠంగా ఈ రుసుము రూ. 300 మించకుండా పరిమితి విధించారు. దీనివల్ల సాధారణ వినియోగదారులు తమ జేబు నుంచి ఎలాంటి అదనపు మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదు. మొత్తం పీ2ఎం (పర్సన్ టు మర్చంట్) లావాదేవీల్లో 95 శాతానికి పైగా రూ. 2,000 లోపే ఉండటం వల్ల చిన్న వ్యాపారులపై కూడా ఎటువంటి ప్రభావం ఉండదని ఎన్‌పీసీఐ పేర్కొంది. క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, వ్యాలెట్లతో పోలిస్తే సవరించిన ఈ యూపీఐ ఎండీఆర్ రుసుములు చాలా తక్కువని వెల్లడించింది. అదే సమయంలో రైల్వే, టెలికాం సేవలు, ఇన్సూరెన్స్, ఇంధనం వంటి కొన్ని ప్రత్యేక విభాగాల్లో రూ. 2,000 దాటిన యూపీఐ చెల్లింపులపై ఫ్లాట్‌గా రూ. 5 రుసుము వర్తిస్తుందని ఎన్‌పీసీఐ పేర్కొంది. ఈ ఛార్జీలను సైతం సంబంధిత వ్యాపారులు, సేవా సంస్థలే చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు, ఇద్దరు వ్యక్తుల మధ్య (పీ2పీ) లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని, అవి ఎంత మొత్తమైనా యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలు కేవలం మర్చంట్ పేమెంట్లకే పరిమితం కావడంతో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగదు.

# ఎర్రవల్లిలో శుద్ధి ఘటనలో ఏడుగురి అరెస్ట్

సోమవారం ఉదయం 10 గంటలకు వీరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అక్కడి నుంచి గజ్వేల్‌కు తరలించారు. నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచగా 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం వారిని సిద్దిపేట జైలుకు తరలించారు. దళితులను అవమానించారని కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఈ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఫాంహౌస్ పరిసరాల్లో ఇప్పటికే ఫోరెన్సిక్ ఆధారాలను పోలీసులు సేకరించారు.

# అరెస్టుపై హైకోర్టు బ్రేక్

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (సింగిడి):**

ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి దర్యాప్తు కొనసాగించాలని పోలీసులకు స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసులు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తుచేసింది. వాటిని పక్కనపెట్టి అరెస్టులకు ఎలా వెళతారని పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి ప్రాంతంలో కాంగ్రెస్ నిర్వహించిన నిరసన కార్యక్రమం తర్వాత ఈ వివాదం మొదలైంది. నిరసన జరిగిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు, స్థానికుల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో వారిలో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం.. నిందితుల అరెస్టుపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. తదుపరి చర్యలను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పోలీసులను ఆదేశించింది.

## తెలుగు రాష్ట్రాలకు
# కేంద్రం భారీ కానుక

ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షలు, తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించింది. ఈ నిర్ణయంతో రెండు రాష్ట్రాల్లోని ఇళ్లు లేని పేద కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హత ఉన్న కుటుంబాలు సొంతింటి నిర్మాణానికి కేంద్రం అందించే సాయాన్ని పొందే అవకాశం ఉంటుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద భారీగా ఇళ్లను కేటాయించిన కేంద్రం.. తాజాగా మరో 5 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపింది. కొత్త కేటాయింపులతో మరింత మంది నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరే అవకాశం ఉంది. త్వరలో జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది. అర్హతలు, ఎంపిక విధానం, లబ్ధిదారుల జాబితాకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నారు. అర్హత ఉన్న కుటుంబాలు ప్రభుత్వ ప్రకటనలపై దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో
# ఎలాంటి విభేదాలు లేవు

**ప్రభుత్వం, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడి**

**పార్టీ సమస్యలను అంతర్గత వేదికల్లోనే చర్చించాలని సూచన**

**కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే.. కానీ,: మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు**

**పార్టీ హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని స్పష్టీకరణ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (సింగిడి):**

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు.''పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు'' అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు.రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.

# ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌తో రేవంత్ భేటీ

మూసీ నది పునరుజ్జీవనం ద్వారా నైట్ ఎకానమీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సీఎం వివరించారు. ఈ పరివాహక ప్రాంతంలోని చారిత్రక ఆధారాలైన సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా ఆసుపత్రికి గోషామహల్‌లో నూతన భవనం నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరుద్ధరించాలని కోరారు.
భారత్ ఫ్యూచర్ సిటీపై ఆగా ఖాన్ ఆసక్తి
శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టుపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ తీవ్ర ఆసక్తి కనబరిచారు. దీనిని 15 వేల ఎకరాల గ్రీన్ జోన్‌తో నెట్-జీరో సిటీగా తీర్చిదిద్దుతున్నామని, సింగపూర్ కంపెనీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందని సీఎం వెల్లడించారు. ఇప్పటికే అమెజాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా ఈ సందర్భంగా ప్రతిపాదించారు.
లంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం
2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరు కావాల్సిందిగా ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌ను ఆహ్వానించారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో పెట్టుబడులు , భాగస్వామ్యాలకు విస్తృత అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు



## నా ఆరోపణలు అబద్ధమైతే..
# రాజకీయ సన్యాసం తీసుకుంటా!

**మంత్రి పొంగులేటిపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర వ్యాఖ్యలు**

**హైదర్ నగర్ భూముల విషయంలో సభను తప్పుదోవ పట్టించారని ఆరోపణ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 (సింగిడి):**

తెలంగాణ శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. మంత్రి సభను తప్పుదోవ పట్టించారని ఆరోపించిన ఆయన, తాను చెబుతున్నది అబద్ధమని నిరూపిస్తే రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటానని సంచలన సవాల్ విసిరారు. నేడు హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, హైదర్ నగర్‌లోని సర్వే నంబర్లు 145, 163 భూముల విషయంలో మంత్రి వాస్తవాలను మరుగుపరిచారని విమర్శించారు. మంత్రి పేర్కొన్నట్లుగా ఆ భూములపై ఏళ్ల తరబడి రిజిస్ట్రేషన్లు నిలిచిపోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏడాది పాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ యథాతథంగా కొనసాగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై 22ఏ సెక్షన్ కింద సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తనకు మాట్లాడే అవకాశం కల్పిస్తే, 22ఏకు సంబంధించిన పూర్తి ఆధారాలను సభ ముందు ఉంచి తన వాదనను నిరూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, "నేను చెప్పేది అబద్ధమని తేలితే, రాజకీయ సన్యాసం తీసుకుంటాను" అని ఆయన పునరుద్ఘాటించారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి





● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్, సెప్టెంబర్ 15(సింగిడి):** పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని సాయికృపా కాలనీ, సాయి భగవాన్ కాలనీలలో నూతనంగా నిర్మించిన వినాయక షెడ్డులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక చవితి సందర్భంగా కాలనీల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలంతా ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. కాలనీల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలందరికి. వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు మల్లేష్, బాలరాజు, కృష్ణ, జగదీష్ తదితరులతో పాటు ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి

● ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, సెప్టెంబర్ 15(సింగిడి):** విఘ్నాలకు అధిపతి అయిన శ్రీ వినాయకుడి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వినాయక నవరాత్రి వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలు, ఐక్యత, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు. విఘ్నేశ్వరుడి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషం వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లోని కష్టాలు, విఘ్నాలన్నీ తొలగిపోవాలని, ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా ప్రజలు, యువత, ఉత్సవ కమిటీలు ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద భక్తుల రద్దీ దృష్ట్యా భద్రతా చర్యలు, విద్యుత్ సౌకర్యాలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులను ప్రోత్సహిస్తూ, పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. విఘ్నేశ్వరుడి దీవెనలతో ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ గెలుపు తథ్యం

### ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాబు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15(సింగిడి):** ఆర్టీసీ కార్మికుల సంక్షేమం ఎంప్లాయిస్ యూనియన్ తోనే సాధ్యమని త్వరలో జరగనున్న ఆర్టీసీ ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ ను గెలిపించాలని కోరుతూ జీడిమెట్ల డిపో వద్ద జరిగిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు బాబు పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ హయాంలో నే ఆర్టీసీ కార్మికుల హక్కుల గురించి మాట్లాడిన ఏకైక సంఘం మనదేనని మొన్నటిసారి జరిగిన సమ్మెలో కూడా ప్రధాన పాత్ర వహించి విజయవంతం కావడానికి ముఖ్య కారణం ఎంప్లాయిస్ యూనియన్ అని పేర్కొన్నారు. కొన్ని సంఘాలు గత కొన్ని సంవత్సరాలుగా మాట్లాడకుండా నేడు కార్మికులకు మాయమాటలు,అబద్ధాలు చెప్పి మోసాగించడానికి వస్తున్నాయని దాన్ని గ్రహించిన కార్మికులు నేడు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఎంప్లాయిస్ యూనియన్ లో చేరుతున్నారని జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో సహితం ఎంప్లాయిస్ యూనియన్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో గౌరవ అధ్యక్షులు ఉమా మహేష్,రీజినల్ కార్యదర్శి నగేష్ పటేల్, జోనల్ కార్యదర్శులు ఎస్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్య పరిష్కారం కోసం నిత్యం పనిచేసేది ఎర్రజండా అని వివరించారు. త్వరలో జరగనున్న ఆర్టీసీ ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ ను గెలిపించుకొని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు కార్మికులు ఐక్యంగా ఉండాలని దానికి సిపిఐ,ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వివరించారు.ఈ సమావేశానికి డిపో సెక్రటరీ డేనియల్ అధ్యక్షత వహించగా ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షుడుప్రవీణ్ పాటలు పాడి కార్మికులలో స్ఫూర్తి నింపారు.డిపో అధ్యక్షుడు పాషాతో పాటు అశోక్, నారాయణ, ఖయూమ్, రాజేష్,భాస్కర్, కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమావేశంను విజయవంతం చేశారు.

## ఆయిమాత" అమ్మవారి కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15(సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్‌లోని అయిమాత దేవాలయంలో సిర్వీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆయిమాత అమ్మవారి 611వ జయంతి, దేవాలయ 23వ వార్షికోత్సవ వేడుకలకు" బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయిమాత కృపా కటాక్షాలు, సిర్వి సమాజ్ సంపూర్ణ మద్దతుతో నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన మీకు అందరకీ ధన్యవాదాలు తెలిపారు. సమాజసభ్యులకు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.అనంతరం సిర్వి సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిర్వి సమాజ్ అధ్యక్షులు రావత్ రాంజీ బర్ఫా, ఉపాధ్యక్షులు సోహన్ లాల్జీ పరిహార్ , దుర్గా రాంజీ ములేవా, కార్యదర్శి ప్రేమ్ పావార్, జాయింట్ సెక్రెటరీ మంగల్ పావార్, ట్రెజరర్ పవర్ లాల్ ఖగ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశనుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి

● సమాజం నుండి మాదకద్రవ్యాలను తరిమికొట్టాలి..
● పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
● పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక ప్రథమ జాతీయస్థాయి ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీలు..






**పటాన్చెరు, సెప్టెంబర్ 15(సింగిడి):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత, శారీరక ధారుఢ్యత కోసం విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని.. నియోజకవర్గంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే జిఎంఆర్ సౌజన్యంతో ఛాంపియన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక ప్రథమ జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పటాన్చెరు కేంద్రంగా జాతీయ స్థాయిలో కరాటే, కుంగ్ ఫూ పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది క్రీడాకారులు టోర్నమెంట్ కు హాజరు కావడం పటాన్చెరు నియోజకవర్గం యొక్క ఖ్యాతిని నలుదిశలా చాటి చెప్పినట్లు అయ్యిందని అన్నారు. చిన్ననాటి నుండి తనకు క్రీడలు అంటే ఎంతో మక్కువ అని, నియోజకవర్గ స్థాయిలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానాన్ని ఆధునికరించడంతోపాటు.. ఏడాది పొడవునా వివిధ క్రీడ అంశాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా మూడు మినీ స్టేడియాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని. సమాజం నుండి వాటిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశ నుండి పిల్లలకు వాటి దుష్పరిమానాలను వివరించాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలపైన ఆసక్తి పెంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. క్రీడాకారులకు ఎటువంటి సహకారం కావాలన్న తనను సంప్రదించాలని కోరారు. జాతీయస్థాయి పోటీలు నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు నిర్వాహకులు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, రామ్మోహన్, షకీల్, చంద్రకుమార్, కరాటే మాస్టర్లు లక్ష్మణ్, రాజు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు, తల్లిదండ్రులు, అకాడమీ మాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భానూర్‌లో పర్యావరణహిత వినాయక చవితి

**ప్రవళిక నరేందర్ ఆధ్వర్యంలో 200 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..**



**పటాన్చెరు, సెప్టెంబర్ 15(సింగిడి):** వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో భానూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు మండలం భానూర్ గ్రామంలోని 8వ వార్డులో వార్డు సభ్యురాలు కుమ్మరి ప్రవళిక నరేందర్, సామాజిక కార్యకర్త శివ అచ్చిని ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు ఉచితంగా అందించారు.

**పర్యావరణ పరిరక్షణే పండుగ లక్ష్యం**

వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయనిక రంగులు వినియోగించడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని నిర్వాహకులు తెలిపారు. అందువల్ల మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. పూజ అనంతరం మట్టి విగ్రహాలను సహజ పద్ధతిలో నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.

**భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ**

వినాయక చవితి కేవలం ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాదని, ప్రకృతిని గౌరవించే భారతీయ సంస్కృతికి ప్రతీక అని నిర్వాహకులు పేర్కొన్నారు. పండుగల సమయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, నీటి వనరులు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. భక్తి, సంప్రదాయాలను పాటిస్తూనే పర్యావరణహితంగా పండుగను నిర్వహించాలని పిలుపునిచ్చారు. మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ద్వారా గ్రామ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. విగ్రహాలను స్వీకరించిన భక్తులు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దశరథ్‌రెడ్డి, కమల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, స్థానికులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులతోనే ప్రకృతి రక్షణ

**తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(సింగిడి):** రాజేంద్ర నగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకృతిని పూజించడం సనాతన ధర్మం యొక్క ముఖ్యాంశమని పేర్కొన్నారు. పంచభూతాల్లో ఒకటైన భూమి నుంచి వచ్చే మట్టితో రూపొందించిన గణపతిని పూజించడం అంటే భూమాతను పూజించడమేనని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల జరిగే నీటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే వినియోగించాలని పిలుపునిచ్చారు. ముక్కోటి దేవతలలో తొలిపూజ అందుకునే విఘ్నేశ్వరుడిని మట్టి ప్రతిమలతోనే పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు ఆడికే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, సంతు గౌడ్, రామారావు, ప్రభుదాస్, రమేష్ రెడ్డి, సురేష్, రాంబాబు, శేఖర్, మహమ్మద్, శంకర్ రెడ్డి, మాణిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సీతారాం ధూళిపాల



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15(సింగిడి):** యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సీతారాం ధూళిపాల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రేయోభిలాషులు, అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బాజా భజంత్రీలతో, టపాకాయలు పేలుస్తూ, మిఠాయిలు పంచుకుని పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు.అయనకు బొమ్ము ఉపేందర్, అందె లక్ష్మణ్ రావు, ఆరిఫ్ మహమ్మద్, సుమనలిని, బొడ్డు శ్రీధర్, జై రామ్, మంజుల, దేవిప్రియ, మాసాని చంద్రబాబులు కలిసికట్టుగా దుశ్శాలువాలు కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సీతారాం ధూళిపాల మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి, ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని ఆచరణలో పెట్టి పట్టణ సమస్యల పరిష్కారానికి, ప్రజా శ్రేయస్సు కోసం రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్, స్వీయ నిర్వహణ వేదికలుగా మనుగడ సాధిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సహచరుల సంపూర్ణ మద్దతుతో, అందరితో సమాలోచనలు జరిపి ముందుకు సాగుతామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ త్రివిభజన ఏర్పాట్ల అనంతరం ప్రతిపాదించిన 'కోర్ అర్బన్ 2026' ప్రతిపాదనలోని లోటుపాట్లను సరిదిద్దే వరకు, అలాగే ఇతర కీలకమైన పట్టణ సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు.

# గ్రామంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

● పేద ప్రజల కోసమే ఉచిత వైద్య శిబిరం
● గ్రామ సర్పంచ్ గూడూరు రామచంద్రయ్య గౌడ్



**చేవెళ్ల సెప్టెంబర్ 15(సింగిడి):** ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రధాన లక్ష్యంతో గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో,మెడికవర్ ఆస్పత్రి హైటెక్ సిటీ సౌజన్యంతో,ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ గోటూరు రామచంద్రయ్య గౌడ్ ఆకాంక్షించారు. చేవెళ్ల మండల పరిధిలోని రావుల పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణ లో మెడికోవర్ ఆసుపత్రి ,హైటెక్ సిటీ వారు ,రావులపల్లి గ్రామ సర్పంచ్ గోటూరి రామచెంద్రయ్య గౌడ్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరానికి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం మేడికవర్ ఆసుపత్రి డాక్టర్స్ డాక్టర్ సాయి కిరణ్ కార్డియాలిజిస్ట్ డాక్టర్ లీడియా గైనకాలిజిస్ట్,వి శ్రీనివాస్ సీనియర్ మార్కెటింగ్ అసోసియట్ పాలుగొని గ్రామ ప్రజలకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రావులపల్లి ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్ ,పి ఏ సి ఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్,వార్డు సభ్యులు కౌకుంట్ల జ్యోతి వెంకటేష్,జి మల్లీశ్వరి హనుమంత్,కుమ్మరి గోపాల్,మాజీ ఉప సర్పంచ్ పి నాగి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పి హనుమంత్ రెడ్డి,బుద్దనోల కుమార్,సి అశోక్,గజ్జలి యాదయ్య,బుద్దనోల కృష్ణ ప్రసాద్,గోటూరి విజయ్ కుమార్, బేగరి బాలరాజ్,బేగరి రవీందర్ ,పల్లె శ్రీశైలం,కిష్టాపురం శ్రీనివాస్,సుబాన్ రెడ్డి ,పల్లె వెంకటేష్,సి మాణిక్యం ,గోపాల్ గౌడ్,బీ విట్టలయ్య గౌడ్,సి నర్సిములు ,ప్రభాకర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,బేగరి యాదయ్య ,గోటూరి రామచేంద్రయ్య గౌడ్ చిన్న,కర్రె విఠల్,గోటూరి శ్రీనివాస్,కావాలి గోపాల్ , బూర్ల మల్లేష్,గుండ్రంతి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ నిర్మాణానికి యువతే పునాది

**బీజేపీ నాయకురాలు రావు పద్మ రెడ్డి**



**హన్మకొండ, సెప్టెంబర్ 15(సింగిడి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 4వ డివిజన్ రెడ్డి కాలనీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ చేరికల కార్యక్రమం జరిగింది. బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గొర్రె ఓం ప్రకాష్ నేతృత్వంలో, డివిజన్ అధ్యక్షులు రేవంత్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శ పద్మ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెడ్డి కాలనీ, యాదవ్ నగర్ ప్రాంతాల నుండి జంగా చరణ్ యాదవ్ నేతృత్వంలో దాదాపు 50 మంది యువకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, బీజేపీ సైద్ధాంతిక విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన యువకులకు రావు పద్మ రెడ్డి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ వికసిత భారత్ నిర్మాణానికి యువతే పునాదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత భారత్ లక్ష్య సాధన కోసం యువత ముందుండి నడవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు శివ, ఏడుకొండలు, ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టిగణపతిని పూజిద్దాం- పర్యావరణాన్ని రక్షిద్దాం



**కొడంగల్, సెప్టెంబర్ 15(సింగిడి):** మట్టిగణపతిని పూజించి, పర్యావరణాన్ని రక్షిద్దామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రవీంద్ర యాదవ్ అన్నారు. కొడంగల్ లోని శాంతినగర్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టిగణపతి ప్రతిమలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా రవీంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తో తయారు చేసే గణపతి విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేసినప్పుడు తొందరగా కరిగిపోవనీ, తద్వారా నీటి కాలుష్యం కూడా జరుగుతుందనీ, జలచర జీవాలకు ముప్పువాటిల్లుతుందనీ, జలచర జీవులకు హాని కలిగించిన వారమవుతామనీ, అందుకే మట్టి విగ్రహాలను పూజించాన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కె.మురహరి వాశిష్ట, సహాయ కార్యదర్శి భీమరాజు, దస్తప్ప, ఆనంద్ లాహోటి,నందారం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.


## అధైర్యపడకండి, ఆదుకుంటాం

**షార్ట్ సర్క్యూట్‌తో నష్టపోయిన కుటుంబసభ్యులతో ఎమ్మెల్యే**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో జరిగిన ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన బాధితుడు రెడ్డి ల్యాబ్స్ శ్రీనివాస్ ఇంటిని ఆదివారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ స్థానిక నాయకులతో కలిసి ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకస్మాత్తుగా జరిగిన విద్యుత్ ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన శ్రీనివాస్ అధైర్యపడవద్దని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తీవ్రంగా నష్టపోయిన బాధితులు శ్రీనివాస్ కు వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని ఫోన్ ద్వారా అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకుంటామని, విద్యుత్ అధికారులతో చర్చించి బాధితుడికి నష్ట పరిహారం అందేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## కొలన్ సులోచన మృతికి కాల్వ సుజాత సంతాపం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి, కీ.శే. కొలన్ సులోచన 9న అకాల మరణం చెందడంతో ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు విచ్చేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కొలన్ హన్మంత్ రెడ్డి ని పరామర్శించి, సులోచనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ప్రభాతవన
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
16-9-2026

# ఎడిటోరియల్

Editorial

## పాంచజన్యం పూరించిన కవిత !

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీనీ ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

# సంగీత సామ్రాజ్ఞి ఎం.ఎస్.సుబ్బులక్ష్మి

## సెప్టెంబర్ 16...ఎం. ఎస్. జయంతి

'ఎం.ఎస్.సుబ్బులక్ష్మి లేదా ఎం.ఎస్.గా పేరుగాంచిన మదురై షణ్ముఖ వడివు సుబ్బులక్ష్మి (1916 సెప్టెంబర్ 16 -- 2004 డిసెంబర్ 11) కర్ణాటక సంగీత విద్వాంసురాలు, గాయని, నటి. ఆమె భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని పొందిన మొట్ట మొదటి సంగీత కళాకారిణి. ఆసియా నోబెల్ ప్రైజ్‌గా పరిగణించే రామన్ మెగసెసే పురస్కారం పొందిన తొలి భారతీయ సంగీత కళాకారిణి. తన జీవిత కాలంలో సంగీత ప్రపంచంలో బహుశా ఎవరూ సాధించని రికార్డులు, రివార్డులు ఆమె పాదాక్రాంత మయినాయి. ఆమె సంగీత ప్రపంచంలో ఎక్కని 'శిఖరం లేదు, పొందని బహుమానం లేదు. అత్యంత ప్రతిష్మాత్మక పురస్కారాలు ఎన్నో సుబ్బులక్ష్మి గాత్రానికి దాసోహ మంటూ ఆమె ముందు వాలాయి.

తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో న్యాయవాది సుబ్రహ్మణ్య అయ్యర్, వీణావాద్య విద్యాంసురాలు షణ్ముఖవడివు అమ్మాళ్ కు 1916



సెప్టెంబర్ 16 న జన్మించింది. చిన్నప్పుడు ఆమెను ముద్దుగా కుంజమ్మ అని పిలిచేవారు. తల్లి ఆమె తొలి గురువుగా 10 ఏళ్ళ ప్రాయం నుంచే సంగీత ప్రస్థానం ప్రారంభమైంది. సుబ్బులక్ష్మి శుద్ధ సంప్రదాయ కుటుంబంలో జన్మించి, భారతీయ సంప్రదాయాన్ని, సంస్కారాన్ని అమితంగా ప్రేమించింది. చదువు మానేసి అక్క, అన్నదమ్ములతో కలసి సంగీత సాధన చేసి, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ వద్ద సంగీతంలో శిక్షణ పొంది తన ప్రతిభకు స్పష్టమైన రూపునిచ్చి, తదనంతర కాలంలో జాతి గర్వించతగ్గ అంతర్జాతీయ సంగీత సామ్రాజ్ఞిగా ఎదిగింది. 1926 లో 10 సంవత్సరాల వయసులో గుడిలో పాటలు పాడడంతో తన తొలి సంగీత ప్రదర్శన మొదలైంది. నాటి నుండి సంగీత ప్రియులను తన మధుర స్వరంతో సంగీతంలో ఓలలాడిస్తూనే ఉంది. అప్పుడే తను మొట్టమొదటి సారిగా హెచ్.ఎం.వి కోసం ఆల్బమ్ అందించింది.

సుబ్బులక్ష్మిలోని ప్రతిభను గుర్తించిన తల్లి మధురై నుంచి చెన్నైకి మకాం మార్చటంతో ఆమె జీవితంలో మరో అధ్యాయం ప్రారంభమైంది. ఆమె 1933 లో మద్రాస్ సంగీత అకాడెమీలో తన మొట్ట మొదటి సంగీత కచేరీకి శ్రీకారం చుట్టింది. ఆనంద వికటన్ పత్రిక సీనియర్ ఎగ్జిక్యూటివ్, స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయవాది అయిన త్యాగరాజన్ సదాశివన్ తో 1940 లో ఆమె ప్రేమవివాహం అయింది. 1938 సంవత్సరంలో "సేవా సదనం" సినిమా ద్వారా సుబ్బులక్ష్మి సినీ సంగీత ప్రపంచంలో అడుగు పెట్టింది. తమిళ సినిమాలలో గాయనిగా తెరపై కూడా కనిపించి ప్రేక్షకులను అలరించింది. 1940 వ సంవత్సరంలో "శకుంతలై" అన్న తమిళ సినిమాలో ఆమె తొలిసారిగా గాయక నటిగా తెరపై కనిపించింది. 1945 వ సంవత్సరంలో నిర్మించ బడిన 'మీరా' చిత్రం హిందీలో పునర్నిర్మించ బడి కూడా విజయవంతం కావడంతో సుబ్బులక్ష్మి పేరు భారతదేశ మంతటికీ సుపరిచిత మయింది. 'మీరా' సినిమాలోని ఆమె నటనకు, గాన మాధుర్యానికి జాతీయ, అంతర్జాతీయ ప్రశంసలు లభించాయి. అది ఆమె ఆఖరి సినిమా.

నుదుటి మీద ఎర్రటి కుంకుమ బొట్టు, చేతుల నిండా గాజులు, కళ్లకు నిండుగా కాటుక, కొప్పు నిండా మల్లెపూలు, చేతిలో తంబూర పట్టుకొని నిండైన విగ్రహంతో, భారతీయతకు ప్రతీకగా ఒంటినిండా పట్టుచీరతో

సంగీత కచేరీ ప్రారంభించగానే శ్రోతలు ఆమె గాన లహరిలో మునిగిపోయే వారు. కర్ణాటక గానం ధ్యానంలా సాగేది. సుబ్బు లక్ష్మి పాడుతుంటే స్వయంగా అమ్మవారే పాడుతున్నట్లు భావించేవారు. పదికి పైగా భాషల్లో ఎన్నో కృతులను, కీర్తనలును, శాస్త్రీయ, లలిత గీతాలను, భజనలు, జానపద గేయాలు, మరాఠీలో అభంగాలు, దేశభక్తి గేయాలు కూడా పాడారు. ఏ భాషలో పాడినా అదే తన మాతృభాష అన్నట్లుగా స్పష్టమైన భాషా నుడికారంతో భావయుక్తంగా ఆలపించడం సుబ్బులక్ష్మి ప్రత్యేకత. శృతి, లయ, ఆలపనతో పాటు భావాన్ని, భక్తిని సమ పాళ్ళలో వ్యక్తీకరించడంతో పాటు పామరులను సైతం శాస్త్రీయ సంగీతంతో మెప్పించడం ఆమెకు మాత్రమే సాధ్యం. సంక్లిష్ట సమాసాలతో కూడిన సంస్కృత భాషలోని భావం దెబ్బతినకుండా అలవోకగా ఆలపించడం ఆమె సాధన ద్వారా సాధించుకున్న గొప్ప వరం. త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి వంటి సంగీత దిగ్గజాలు రూపొందించిన గీతాలకు సుబ్బులక్ష్మి తన గాత్రం ద్వారా ప్రాణం పోశారు.

మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన "వైష్ణవ జనతో, తేనె కహెరే, జో పీర్ పరాయీ జానేరే" వంటి గీతాలకు ప్రాణం పోసిన వ్యక్తి ఆమె. గాంధీజీ ప్రార్థన సమయములో ఆ పాటను పాడించు చుకునే వారు. భజనను మొక్కుబడిగా పాడటం వేరు, అలా పాడుతూ పూర్తిగా దైవ చింతనలో లీనమవడం వేరు అని మహాత్మా గాంధీ ఆమెను ప్రశంసించారు.

ఐక్య రాజ్య సమితిలో పాడిన గాయనిగా చరిత్ర సృష్టించారు సుబ్బులక్ష్మి. ఆ సందర్భంలో న్యూయార్క్‌టైమ్స్ పత్రిక సుబ్బులక్ష్మిని ప్రశంసిస్తూ తన సంగీతంతో సందేశాన్ని వినిపించగల సమర్థురాలిగా పేర్కొన్నాయి. రాయల్ ఆల్బర్ట్ హాల్, లండన్లో ప్రదర్శన యిచ్చినపుడు ఇంగ్లండ్ రాణిని కూడా తన్మయురాలిని చేసి ఆమె ప్రశంసలు పొందింది.

భారత ప్రభుత్వం 1954 పద్మభూషణ్ బిరుదు, సంగీత కళానిధి ది మ్యూజిక్ అకాడమి చెన్నై, తమిళనాడు 1965 మొట్ట మొదటి సారిగా అందుకున్న గాయకురాలు.

డాక్టరేట్ శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం అంధ్రప్రదేశ్ 1971, డాక్టరేట్ ఢిల్లీ యూనివర్సిటి ఢిల్లీ 1974 , రామన్ మెగసెసే పురస్కారం, ఫిలిప్పీన్స్ ప్రభుత్వం 1974 , పద్మవిభూషణ్ భారత ప్రభుత్వం 1975, డాక్టరేట్ బెనారస్ యూనివర్సిటి ఉత్తర ప్రదేశ్ 1980, డాక్టరేట్ యూనివర్సిటి ఆఫ్ మద్రాస్ తమిళనాడు 1987,

కాళీదాస్ సన్మాన్ మధ్యప్రదేశ్ ప్రభుత్వం 1988 , ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా అవార్డు లాంటివి ఎన్నో ఆమెను వరించాయి.

అత్యున్నత పురస్కారం భారతరత్నను 1998లో మొట్టమొదటి సారిగా అందుకుని చరిత్ర సృష్టించిన స్త్రీ.

జీవిత సాఫల్య పురస్కారంఢిల్లీ ప్రభుత్వం 2004 ఎం.ఎస్.సుబ్బులక్ష్మి తనకు పురస్కారం క్రింద వచ్చిన 11 లక్షల రూపాయల నగదును స్వర్గీయ కంచి ఆచార్య చంద్ర శేఖరేంద్ర సరస్వతీ స్మృతి కట్టడానికి విరాళ మిచ్చారు.

ఇంటింటా పవిత్ర సుమ సుగంధాలను వెదజల్లిన ' సుప్రభాత ' గీతమై ప్రతి ఇంటా ఆధ్యాత్మిక భావనలను విరజిమ్మిన విష్ణు సహస్రనామ నిత్యస్తోత్రమై ఈ ధరణీతలాన్ని కొన్ని దశాబ్దాల పాటు పులకింప చేసిన కర్ణాటక శాస్త్రీయ సంగీత స్వరధార 2004, డిసెంబర్ 11న శాశ్వతంగా మూగబోయింది. కాని ఆమె గొంతు మాత్రం విశ్వం ఉన్నంత కాలం ప్రపంచం అంతా మారు మోగుతూనే ఉంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# బ్రిక్స్.. మారుతున్న ప్రపంచానికి కొత్త దిశా నిర్దేశమా?

## భారత్ వేదికగా గ్లోబల్ సౌత్ స్వరం.. చైనా - భారత్ సాన్నిహిత్యానికి కొత్త అడుగు

ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలు వేగంగా మారుతున్న సమయంలో న్యూఢిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సాధారణ అంతర్జాతీయ సదస్సు కాదు. అభివృద్ధి చెందుతున్న దేశాల సమూహంగా మొదలైన బ్రిక్స్.. ఇప్పుడు ప్రపంచ రాజకీయ, ఆర్థిక సమీకరణాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం కోసం ప్రయత్నిస్తున్న వేదికగా మారింది. 2026 బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన భారత్.. "=వంఅశ్రీఅవఅఎవ, ×అఅశీఙఞఅశీఅ, జశీశీజూవతీఞఅశీఅఖఅనాబఞఖఅఖఎఅశ్రీఊఎ" -- అంటే స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత అనే నాలుగు ప్రధాన స్తంభాల పై సమావేశాన్ని నడిపించింది. భారత్ అధ్యక్షతన ఏడాది కాలంలో 350కుపైగా సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.

నాలుగు దేశాల నుంచి 11 దేశాల దిశగా...

2000లలో బ్రెజిల్, రష్యా, భారత్, చైనాలతో ప్రారంభమైన బ్రిక్స్.. దక్షిణాఫ్రికా చేరికతో విస్తరించింది. ఇటీవలి విస్తరణతో ఈ కూటమిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ, ఇండోనేషియా, సౌదీ అరేబియా వంటి దేశాలు చేరాయి. ప్రస్తుతం 11 సభ్యదేశాలతో ఉన్న బ్రిక్స్ ప్రపంచ జనాభాలో దాదాపు సగం, కొనుగోలు శక్తి సమానత్వం ఆధారంగా ప్రపంచ జీడీపీలో సుమారు 40 శాతం వాటాను కలిగి ఉంది. ఇదే బ్రిక్స్ ప్రాధాన్యతను అర్థం చేసుకోవడానికి కీలకమైన అంశం.

ఇది ఇక కేవలం ఆర్థిక సహకార వేదిక కాదు. అమెరికా -- యూరప్ ఆధిపత్యంతో ఉన్న ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థలో గ్లోబల్ సౌత్‌కు ఎక్కువ ప్రాతినిధ్యం కావాలనే ఆకాంక్షకు ఇది ఒక రాజకీయ వేదికగా కూడా ఎదుగుతోంది.

'వ్యతిరేక కూటమి'గా కాకుండా ప్రత్యామ్నాయ వేదికగా..

బ్రిక్స్‌ను అమెరికా వ్యతిరేక కూటమిగా చిత్రీకరించడం సులభమే. కానీ వాస్తవ పరిస్థితి అంత సులభం కాదు. బ్రిక్స్‌లోనే అమెరికాతో సన్నిహిత సంబంధాలు ఉన్న దేశాలున్నాయి. అదే సమయంలో రష్యా, ఇరాన్ వంటి అమెరికాతో తీవ్రమైన విభేదాలున్న దేశాలూ ఉన్నాయి. భారత్‌కు అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది; చైనాతో సరిహద్దు వివాదం ఉన్నప్పటికీ ఆర్థిక సంబంధాలు కూడా ఉన్నాయి.

అందువల్ల బ్రిక్స్ అసలు బలం అందరూ ఒకే అభిప్రాయంలో ఉండటం కాదు.. భిన్నాభిప్రాయాలున్న దేశాలు ఒకే వేదికపై మాట్లాడగలగడం. ఇదే న్యూఢిల్లీ సమావేశంలో స్పష్టమైంది.

భారత్--చైనా సంబంధాల్లో 'కొత్త కిటికీ'

సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ కావడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. 2020 సరిహద్దు ఘర్షణల తర్వాత దెబ్బతిన్న సంబంధాలను క్రమంగా సాధారణ స్థితికి తీసుకురావాలన్న ప్రయత్నాలకు ఇది మరో అడుగుగా కనిపించింది.

రెండు దేశాలు వ్యాపారం, రవాణా సంబంధాలు, ప్రజల మధ్య సంబంధాలను పెంచుకోవడంపై దృష్టి పెట్టినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే దీన్ని వెంటనే భారత్--చైనా సంబంధాల్లో పూర్తిస్థాయి మార్పుగా భావించడం తొందరపాటు.

సరిహద్దు సమస్య ఇంకా ఉంది. వ్యూహాత్మక అనుమానాలు ఇంకా ఉన్నాయి.

కానీ ఒక విషయం మాత్రం స్పష్టమైంది--- ప్రత్యర్థిత్వం ఉన్నప్పటికీ సంభాషణను ఆపకూడదనే వాస్తవిక దౌత్యాన్ని భారత్ కొనసాగిస్తోంది.

ఇరాన్--యూఏఈ ఒకే వేదికపై..

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో ఇరాన్, యూఏఈ నాయకులు ఒకే బ్రిక్స్ వేదికపై ఉండటం కూడా గమనార్హం. ఒకవైపు ఇరాన్‌పై అమెరికా ఒత్తిడి, మరోవైపు గల్ఫ్ దేశాల భద్రతా ఆందోళనలు---ఇలాంటి విభిన్న ప్రయోజనాల మధ్య బ్రిక్స్ ఏకాభిప్రాయం సాధించడం అంత సులభం కాదు. అయినా న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో మధ్యప్రాచ్య సంక్షోభంపై గరిష్ఠ సంయమనం, చర్చలు, దౌత్యపరమైన పరిష్కారానికి పిలుపునిచ్చారు.

ఇది బ్రిక్స్‌కు ఒక పరీక్ష కూడా. యుద్ధాలను ఆపగలదా? లేక కేవలం ప్రకటనలకే పరిమితమవుతుందా? దీనికి సమాధానం భవిష్యత్‌లోనే తెలుస్తుంది.

డాలర్‌కు ప్రత్యామ్నాయం.. ఎంతవరకు సాధ్యం?

బ్రిక్స్ చర్చల్లో అత్యంత ఆసక్తికరమైన అంశాల్లో ఒకటి స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం, సరిహద్దు చెల్లింపుల వ్యవస్థలను బలోపేతం చేయడం. అమెరికా ఆంక్షలు, సుంకాలు, ఆర్థిక ఒత్తిళ్ల నేపథ్యంలో అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు ఒకే ప్రశ్నను వేస్తున్నాయి: అంతర్జాతీయ వాణిజ్యం

మొత్తం ఒకే కరెన్సీపై ఎందుకు ఆధారపడాలి?

బ్రిక్స్ దీనికి వెంటనే 'కొత్త కరెన్సీ'ని తీసుకురావడం కంటే స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం, చెల్లింపు వ్యవస్థలు, ఆర్థిక సహకారాన్ని పెంచే దిశగా ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తోంది.

అయితే డాలర్ స్థానాన్ని భర్తీ చేయడం అంత తేలిక కాదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డాలర్‌కు ఉన్న లోతైన మార్కెట్లు, ఆర్థిక సంస్థలు, విశ్వసనీయత, అంతర్జాతీయ లావాదేవీల వ్యవస్థలను ప్రత్యామ్నాయంగా నిర్మించడానికి చాలా కాలం పడుతుంది.

కాబట్టి 'డాలర్ అంతం' కంటే 'డాలర్‌పై ఆధారపడే పరిస్థితిని తగ్గించడం' బ్రిక్స్‌కు వాస్తవిక లక్ష్యంగా కనిపిస్తోంది.

ఘా×, కీలక ఖనిజాలు.. రాబోయే శక్తి పోరాటం

ఈ సదస్సులో మరో ముఖ్యమైన అంశం సాంకేతికత. కృత్రిమ మేధస్సు (ఘా×), సెమీకండక్టర్లు, డిజిటల్ మౌలిక వసతులు, కీలక ఖనిజాలు భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు ఎంత ముఖ్యమో బ్రిక్స్ గుర్తించింది. ప్రధాని మోదీ కూడా సాంకేతికత, కీలక ఖనిజాలను ఆయుధాలుగా మార్చే ధోరణిపై హెచ్చరించారు. ఇది కేవలం పెద్ద దేశాల సమస్య కాదు. ఎలక్ట్రిక్ వాహనాల నుంచి మొబైల్ ఫోన్ల వరకు.. సోలార్ ప్యానళ్ల నుంచి రక్షణ రంగం వరకు.. కీలక ఖనిజాల సరఫరా భవిష్యత్ ఆర్థిక శక్తిని నిర్ణయించబోతోంది.

అదే విధంగాఘా× ఎవరి చేతుల్లో ఉంటుందన్న ప్రశ్న కూడా కీలకం.ఘా×ని అభివృద్ధి చేసిన దేశాలే భవిష్యత్ సమాచార, ఆర్థిక, సైనిక శక్తిని నియంత్రించే పరిస్థితి రాకుండా చూడాలంటే అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సాంకేతిక సహకారం అవసరం.

సాధారణ మనిషికి బ్రిక్స్ ఏం ఇస్తుంది?

ఇదే అసలు ప్రశ్న. బ్రిక్స్ సమావేశాలు జరిగాయి. నాయకులు ప్రసంగించారు. ప్రకటనలు వెలువడ్డాయి. కానీ రైతుకు ఏం లాభం? చిన్న వ్యాపారికి ఏం ప్రయోజనం? యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి? మందుల ధరలు తగ్గుతాయా? ఇంధన భద్రత పెరుగుతుందా?... భారత్ అధ్యక్షతలో బ్రిక్స్ చర్చలను ప్రజల జీవితాలతో అనుసంధానం చేయడానికి ప్రయత్నించింది. ఆరోగ్యం, ఆహార భద్రత, వ్యవసాయం, విపత్తుల నిర్వహణ, శాస్త్రసాంకేతిక రంగం, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చింది. అందుకే బ్రిక్స్ భవిష్యత్తు విజయాన్ని సదస్సుల సంఖ్యతో కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించే ఫలితాలతో కొలవాలి. బ్రిక్స్ ముందు ఉన్న అతి పెద్ద సవాలు బ్రిక్స్‌కు శక్తి ఉంది. కానీ అంతర్గత విభేదాలు కూడా ఉన్నాయి.

భారత్--చైనా వ్యూహాత్మక పోటీ, ఇరాన్--గల్ఫ్ దేశాల మధ్య ఉద్రిక్తతలు, రష్యా--పాశ్చాత్య దేశాల ఘర్షణ, సభ్యదేశాల వేర్వేరు ఆర్థిక ప్రయోజనాలు--- ఇవన్నీ బ్రిక్స్ ఏకాభిప్రాయానికి సవాళ్లు.

అందుకే బ్రిక్స్ నిజంగా ప్రపంచ వ్యవస్థను మార్చాలంటే ప్రకటనల కంటే సంస్థాగత సామర్థ్యం, ఆర్థిక సహకారం, పరస్పర విశ్వాసం, ఆచరణాత్మక ప్రాజెక్టులు అవసరం.

మారుతున్న ప్రపంచానికి కొత్త సమీకరణం కోసం జరుగుతున్న ఒక ప్రయోగం.

**-ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9440287170**

# తెలుగువారు గర్వించదగ్గ వాగ్గేయకారుడు శ్యామశాస్త్రి

సంగీత త్రిమూర్తులలో మూడవ వాడైన శ్యామశాస్త్రి (ఏప్రిల్ 26, 1763 – ఫిబ్రవరి 6, 1827) ప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసులు. దాక్షిణాత్య కర్ణాటక సంగీత రత్న త్రయంలో వయసురీత్యా పెద్దవారు శ్యామశాస్త్రి (క్రీ. శ. 1763 –1827). శ్యామ శాస్త్రి కన్నా త్యాగరాజు కొద్దిగా చిన్నవారు (క్రీ.శ.1767–1847). వీరు ఇరువురి కన్నా చిన్నవారు ముత్తుస్వామి దీక్షితులు (క్రీ. శ. 1776–1835). శ్యామశాస్త్రి తండ్రి విశ్వనాథ శాస్త్రి. ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని గిద్దలూరుకు సమీపంలోగల కంభం ప్రాంతీయులు. మహమ్మదీయుల దండయాత్రలకు బెదిరి వారి కుటుంబీకులు 17వ శతాబ్దంలో తమిళనాడుకు వలస వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. శ్యామశాస్త్రి అసలు పేరు వేంకట సుబ్రహ్మణ్యము. అయితే, చిన్నతనంలో ముద్దుపేరుగా శ్యామకృష్ణ గా పిలుస్తూ, ఆ పేరే చివరకు వ్యవహారికంలో సార్థకమైందని ఆయన శిష్యులు పేర్కొంటారు. పుత్రుడు కలుగునని" చెప్పినట్లే ఇతనితల్లి గర్భవతిఅయి క్రీ.శ1763లో చిత్రభాను సంవత్సరంలో మేష రవి కృత్తికా నక్షత్రమునందు శ్రీనగరమను తిరువారూరిలో శ్యామశాస్త్రిలు జన్మించినట్లు పేర్కొంటారు.

తండ్రి విశ్వనాధ శాస్త్రి సంస్కృత, తెలుగు భాషలలో పండితుడు కావడంతో– శ్యామశాస్త్రి చిన్నతనంలో తండ్రి దగ్గరే సంస్కృతాంధ్ర భాషలు అభ్యసించాడు. సంగీతంలో తన మేనమామ దగ్గర స్వరపరిచయం కల్గినా, ఆ పిదప తంజావూరులో 'సంగీత స్వామి' అనబడే ప్రముఖ తెలుగు సంగీత విద్వాంసుని దగ్గర, తంజావూరులోని రాజాస్థానంలో సంగీత విద్వాంసుడైన శ్రీ పచ్చిమిరియము ఆది అప్పయ్య సహకారంతో సంగీత శాస్త్రాలలో మర్మములు ఎన్నో అధ్యయనం చేశాడు. శ్యామశాస్త్రి రచించిన అనేక కీర్తనలు ఉల్లాసం కలిగించేవి, చక్కని లయ, తాళ ప్రదర్శనలకు అనుగుణంగా ఉండేవి. నాదోపాసన ద్వారా ఆత్మానందం సాధించ వచ్చని ఆయన అభిప్రాయ పడేవారు. శ్యామశాస్త్రి తెలుగు, తమిళ, సంస్కృత భాషలలో అనేక కృతులు, కీర్తనలు రచించినా అధికభాగం తెలుగులోనే వ్రాశారు. అయితే, త్యాగరాజు తన కీర్తనలలో భావ రాగలకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా, శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన 'తాళ' రచన చేసినట్లు సంగీతాభిమానులు అంటారు. శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన రచనతోపాటు, ఆయనకు శిష్యులు అధిక సంఖ్యలో లేకపోవడం వల్ల కూడా, ఈయన కీర్తనలు అధిక ప్రాచుర్యం పొందలేదని వారు భావిస్తారు. శ్యామశాస్త్రి రచించిన "ప్రోవవమ్మ", "మాంజిరాగం" అలాగే



'కల్లడ '(కలగడ ), 'చింతామణి ' రాగాలు, "హిమాద్రిసుతీ " అనే కీర్తన, ఒకే స్వరంతో సంస్కృతం,తెలుగు భాషలలో వేరు వేరుగా రాసిన ఆయన కీర్తనలు సంగీత కళాకారు లందరికి సుపరిచతమే.. త్యాగరాజాదులచే కొనియాడ బడిన ఆయన లయజ్ఞానము శ్లాఘనీయమైనది. ఆనంద భైరవి రాగమన్న ఆయనకు చాల యిష్టమని చెపారు. ఆయన మదురైకు వెళ్లినపుడు మీనాక్షి దేవిని స్తుతించుచూ తొమ్మిది కృతులు ("నవరత్నమాలిక") గానం చేశాడు.

శ్యామశాస్త్రి ప్రసిద్ధి చెందిన ఆనంద భైరవీ, ధన్యాసి, కల్గడ, కళ్యాణి, కాంభోజి, కాపి, చింతామణి వంటి రాగాల్లో కృతులు స్వర పరిచాడు. సంగీత పాఠాల్లో సరళీ స్వరాలు, జంట స్వరాలు, గీతాలు, స్వరజతులు, వర్ణాలు, కృతులు అనేవి ఒక పద్ధతిలో నేర్పుతారు. వీటిలో స్వరజతి రూపకర్త శ్యామశాస్త్రి. తోడి రాగంలో "రావే హిమగిరి కుమారి", భైరవి రాగంలో 'కామాక్షీ అనుదినము'వంటివి కొన్ని ప్రసిద్ధి జెందిన స్వరజతులు.

ఈ స్వరజతులే కాకుండా విలోమ చాపు తాళాన్ని కూడా శ్యామశాస్త్రి బహుళ ప్రాచుర్యం లోకి తెచ్చాడు. సాధారణంగా చాపు తాళం గతి 3 ం 4 పద్ధతిలో ఉంటుంది. ఇలా కాకుండా 4 ం 3 రీతిలో తాళ గతిని మార్చి కొన్ని కీర్తనలు స్వర పరిచాడు. పూర్వి కళ్యాణి రాగంలో 'నిన్ను వినగ మరి', ఫరజ్ రాగంలో 'త్రిలోకమాత నన్ను' అనేవి ఈ విలోమ చాపు తాళంలో ప్రసిద్ధి చెందిన కీర్తనలు.

తంజావూరు జిల్లాలో తిరువాయూరులో ఉన్న కామాక్షి దేవాలయ అర్చకత్వం చేసుకుంటూ, తన గాన కళా పాండిత్యంలో కామాక్షి అమ్మవారి సేవలో, ఆమె సన్నిధానంలోనే ' శ్యామకృష్ణ' అనే ముద్రతో అనేక కీర్తనలు, కృతులు రచించాడయన.

శ్యామశాస్త్రి ఇంటి ఇలవేల్పుగా కామాక్షిదేవిని కీర్తిస్తూ, తమ ఇంటి 'ఆడపడుచుగా' అమ్మవారిని భావిస్తూ -- అపూర్వం, అనన్య సామాన్య కృతులెన్నింటినో శ్యామశాస్త్రి రచించాడని ఆయన శిష్యులు, సంగీత కళారాధకులు పేర్కొంటారు. అందువల్లనే, శ్యామశాస్త్రి తన కీర్తనలలో కొన్నింటిని "శ్యామకృష్ణ – సహోదరి" అని పేర్కొన్నట్లు వారు చెపుతారు.

శ్యామశాస్త్రి కుమారుడు సుబ్బరాయశాస్త్రి కూడా ప్రముఖ వాగ్గేయకారిడిగా ప్రసిద్ధి చెందాడు. శ్రీ అలసూరు కృష్ణయ్య , శ్రీ తలగంబాడి పంచనాదయ్య తదితరులు శ్యామశాస్త్రి శిష్యులలో ప్రముఖులు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

ప్రభాతవార సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi బుధవారం 16-9-2026

## ఏసీపీ కార్యాలయంలో వార్షిక తనిఖీలు



- పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి
- వినాయక చవితికి పటిష్ట భద్రత కల్పించాలి
- ఉన్నతాధికారుల ఆదేశం

**కరీంనగర్, సెప్టెంబర్15(సింగిడి):** వార్షిక తనిఖీల్లో భాగంగా కరీంనగర్ టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని రాజన్న జోన్-3 డీఐజీ, సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న ఉన్నతాధికారులకు పోలీసు అధికారులు స్వాగతం పలికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం డివిజన్ పరిధిలోని నేరాల నమోదు, పెండింగ్ కేసులు, నేర పరిశోధన, నేరాల నియంత్రణ, పోలీసు వ్యవస్థలోని కేసుల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్లు రామచందర్ రావు, తిరుమల్, పుల్లయ్యతో పాటు డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో గణనాథునికి మహా నైవేద్యం



- శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం

**కరీంనగర్, సెప్టెంబర్15(సింగిడి):** స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శ్రీ మహాగణపతికి 108 రకాల ప్రసాదాలతో మహా నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, గణనాథుడు సకల విఘ్నాలను తొలగించి, విద్య విజయాలను అందించడంతో పాటు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించే దైవమన్నారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గణనాథునికి ప్రీతికరమైన ఉండ్రాళ్లు, మోదకాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, సిరా, పొంగలి, పాయసం తదితర ప్రసాదాలతో పాటు వివిధ రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం స్వామివారికి మహాహారతి నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

## జమ్మికుంట వేద పండితుడికి దక్కిన అరుదైన గౌరవం

### ముఖ్యమంత్రి నివాసంలో కపర్తిశర్మ పూజలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (సింగిడి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వేద పండితులు మండ లేముల కపర్తిశర్మ తెలంగాణ ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జమ్మికుంట పట్టణానికి చెందిన ఆస్థాన వేద పండితులు బ్రహ్మశ్రీ మండలేముల కపర్తి శర్మ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో వినాయక పూజలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం జరిగే వినాయక పూజలో గత 12 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ కాటనుంచి గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంట్లో కూడా శ్రీ కపర్తి శర్మ పూజలు నిర్వహించారు. మారుమూల గ్రామానికి చెందిన జమ్మికుంట నుండి పురోహితంలో విశేష అనుభవంతో పాటు అనర్గళంగా మంత్రాలను ఉచ్ఛరించ గల కపర్తి శర్మ ముఖ్యమంత్రి నివాసాలలో పూజలు చేయడం ఈ ప్రాంతంలోని ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు.

## ఆర్టీసీ కాలనీలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### విగ్రహాన్ని అందించిన బత్తుల రాజయ్య కాంతమ్మ దంపతులు, భక్తులకు అన్నదానం



**కరీంనగర్, సెప్టెంబర్15(సింగిడి):** సీతారాంపూర్‌లోని 23వ డివిజన్ ఆర్టీసీ కాలనీ గౌడ్ హాస్టల్ సమీపంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విగ్రహాన్ని బత్తుల రాజయ్య--కాంతమ్మ దంపతులు దాతలుగా అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. గణపతి నామస్మరణతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. రానున్న రోజుల్లో మండపం వద్ద వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బత్తుల రాజయ్య, కాంతమ్మ, రావుమల్ల సుగుణాకర్, మిర్యాల వెంకటరమణారెడ్డి, పాలోజి లక్ష్మీకాంతం, రావుల కిరణ్‌రెడ్డి, రావుల సంపత్, కుమారస్వామి, రోహిత్‌కుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానపరిచిన హమారాప్రసాద్‌ను అరెస్టు చేయాలి

- అఖిలపక్ష, జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (సింగిడి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమాన పరుస్తూ ఒక కల్పిత గాంధీ గా వర్ణిస్తూ పుస్తకాన్ని రిలీజ్ చేయబోతున్న దళిత ద్రోహి హమారా ప్రసాద్ దుశ్చర్యను ఖండిస్తూ హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద అతని దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసనను వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష ప్రజాసంఘాలు, బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమాన పరుస్తూ, దళిత ద్రోహి అమరా ప్రసాద్ చేస్తున్న తన వ్యాఖ్యలను వెనుకకు తీసు కొని కల్పిత గాంధీ పుస్తక ఆవిష్కరణను నిలిపివేయా లని హెచ్చరించారు. ఒక వైపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రపంచజ్ఞానిగా యుఎన్ఓ గుర్తించి లండన్ లో అతని విగ్రహాన్ని ప్రతి ష్టించగా హమారా ప్రసాద్ నీవు చేస్తున్నటువంటి వ్యాఖ్యలు ఎంతవరకు సరియైనవో ఒక్కసారి ఆలో చించుకోమని ఖబర్దార్ బిడ్డ అని ఈ సందర్భంగా అఖిల పక్ష ప్రజాసంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు. మనువాద ముసుగులో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కించపరచడం అంటే భారత ప్రజలను కించ పరచడమేనని ఇట్టి చర్యను సుమోటో కింద భావించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అతనిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో హుజురాబాద్ లో మొదలైన ఈ నిరసన కార్యక్రమము హైదరాబాదు వరకు కొన సాగకుండాచూడవలసినటువంటి బాధ్యత ప్రభుత్వంతో పాటు అధికారపక్షంలో ప్రతి పక్షంలో ఉన్నటువంటి బడుగు బలహీనవర్గాల ప్రజాప్రతినిధుల పైన ఉందని ఈ సందర్భంగా ప్రజా ప్రతి నిధులకు గుర్తు చేసినారు. అదేవిధంగా హమారా ప్రసాద్ దళితుడిని అని సోయి మరిచి పోయి దళిత బిడ్డయి ఉండి భారత రాజ్యాంగ నిర్మాత దళిత ముద్దుబిడ్డ అంబేద్కర్ను కల్పిత గాంధీగా వాఖ్యానం చేయడమే కాకుండా పుస్తకాన్ని రిలీజ్ చేయడాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని లేకుంటే జరిగే పరిణామానికి పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా అఖిలపక్షాల ప్రజాసంఘాల బీసీ జేఏసీ నాయకులు మరొకసారి డిమాండ్ చేసినారు. ఈ శాంతియుత నిరసన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామ చందర్, బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్దన్, సందేల వెంకన్న, తాళ్లపల్లి రమేష్, ఉప్పుకాయల సాగర్, కొలిపాక క్రాంతికుమార్, కన్నెబోయిన జంపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదుగుల ఓదెలు, కౌన్సిలర్ బోరగాల మొగిలి, ఇల్లందుల సమ్మయ్య, సీపీఐ నాయకులు ఆకిన పెల్లి ప్రవీణ్ కుమార్, గడప రాజు, మిడిదొడ్డి రాజు, తునికి వసంత్, శనిగరం రవి, పిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో..ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన

### బాబోయ్ ...ఈ సారు ..మాకు వద్దు.
### సార్ వస్తే బడి బంద్ చేస్తామంటూ విద్యార్థుల నిరసన



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (సింగిడి):** విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి సక్రమమైన మార్గంలో నడిపించ వలసిన ఉపాధ్యాయుడు విద్యార్థులను దండించడమే కాకుండా అసభ్యకరంగా ప్రవర్తించడం పట్ల ఈ సారు మాకు వద్దు అంటూ నిరసన చేసిన సంఘటన కరీంనగర్ జిల్లాలో సంచలనం సృష్టించింది. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పనిచేస్తున్న రామ్ రాజయ్య అనే ఉపాధ్యాయుడు విద్యార్థులను కొట్టడమే కాకుండా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు అంటూ విద్యార్థులు మంగళవారం పాఠశాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ రామ్ రాజయ్య అనే ఉపాధ్యాయుడు తమకు సరిగా చదువు చెప్పకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టడమే కాకుండా తన సెల్ ఫోన్ లో ఉన్నటువంటి అసభ్యకరమైన చిత్రాలను చూపెడుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులకు తెలియజేయగా తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయునికి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పూర్తిగా వివరాలు సేకరించిన ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు చెప్పిన తరహాలో తన ప్రవర్తన ఉందని ఈ విషయం గురించి ఉన్నతాధికారులకు నివేదికను పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాగా ఈ విషయం జరుగుతున్న సమయంలో సదరు ఉపాధ్యాయుడు పాఠశాలలో లేకపోవడంతో తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుని తీరును గురించి ప్రశ్నించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మాత్రం ఈ సారు పాఠశాలలో ఉంటే తాము బడికి రామని బహిరంగంగా తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు పాఠశాలకు చేరుకొని విద్యార్థుల దగ్గర నుండి పూర్తి వివరాలు సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తనుగులలో మర్డర్.. కలకలం..

### కుటుంబ సభ్యుల పనే అంటూ అనుమానం..?




**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (సింగిడి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో మర్డర్ కలకలం సృష్టించింది. స్థానికులు తెలిపిన విశ్వసనీయ సమాచారం మేరకు జమ్మికుంట మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన వొజ్జుపల్లి రాజబాబు(35) అనే వ్యక్తిని వారి కుటుంబ సభ్యులే హత్య చేసి తనుగుల పరిసర సెంట్రల్ సమీపంలో పూడ్చి వేసినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కాగా మృతుడు కుటుంబ సభ్యులతో అసభ్యకరంగా ప్రవర్తించడం వల్ల హత్య చేశారా..? లేక పొలానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీల వల్ల హత్య చేశారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతుడు జమ్మికుంట పట్టణంలో సుతారి పని చేసుకుంటూ ఉండేవాడని, అతిగా మద్యం సేవించేవాడని గతంలో ఇతని భార్య ఇవి తట్టుకోలేకనే అతని నుండి విడిపోయినట్లు సమాచారం. మర్డర్ విషయంలో భిన్న కథనాలు వినబడుతుండగా సుఫారీ తీసుకొని హత్య చేశారని అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. మర్డర్ కు సంబంధించిన విషయంలో పోలీసులు ముగ్గురు కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. పూర్తిస్థాయిలో వివరాలను విచారణ అనంతరం వెల్లడిస్తానని జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

**కేసును నీరు గార్చే ప్రయత్నం?**

మండలంలోని తనుగుల గ్రామంలో వెలుగు చూసిన మర్డర్ కేసు లో గ్రామానికి చెందిన వ్యక్తుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తూ ఉండడంతో వారిని కాపాడేందుకు ఒక మాజీ ప్రజాప్రతినిధి విశ్వప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అస్తి కోసమే హత్య జరిగినట్లు గ్రామంలో జోరుగా చర్చ జరుగుతున్న సమయంలో ఒక ఒంటరి మహిళ హత్య చేసి పూడ్చి పెట్టే సాహసం చేయదని దీనికి గ్రామంలోని కొంతమంది వ్యక్తుల సహాయ సహకారాలు తీసుకున్నట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కేసును పోలీసులు సవాల్ గా తీసుకొని నిష్పక్షపాతంగా విచారణ చేపడితే విస్తు పోయే నిజాలు బయటికి వస్తాయని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఏది ఏమైనా ఆస్తికోసం సుపారి హత్య జరిగినట్లు ప్రచారం జరగడంతో గ్రామం తోపాటు మండలంలో కలకలం రేపుతుంది.

# ఘనంగా తుమ్మేటి సమ్మిరెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (సింగిడి):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ టీపీసీసీ మీడియా సెల్ కన్వీనర్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దివంగత నేత తుమ్మేటి సమ్మిరెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలను సోమవారం జమ్మికుంటలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదవులకే వన్నెతెచ్చిన మహా నాయకుడు సమ్మిరెడ్డి అని అలాంటి వ్యక్తి ఆకస్మికంగా మృతి చెంది రెండు సంవత్సరాలు గడిచిపోయాయని ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన దారిలో కొనసాగుతున్నామని పేర్కొన్నారు. ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పించాడని అలాంటి మహానేత గుండెపోటుతో చనిపోవడం విషాదకరమైన ఘటన అని పేర్కొన్నారు. అన్నా అంటే నేను ఉన్నాను అనే మనస్తత్వం గల సమ్మిరెడ్డి మృతి ఈ ప్రాంత వాసులకు తీరని లోటు అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దిడ్డి రాము మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి సలీం వినోద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ప్రసంగి విద్యార్థుల ఘన విజయం

- రుతికకు జాతీయస్థాయి ప్రథమ బహుమతి
- ప్రకృతి, రసజ్ఞలకు ప్రతిభా భారతి పురస్కారాలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (సింగిడి):** లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో కళా అశోక్ నిర్వహించిన "మేరా భారత్ కో సలాం -- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు" కార్యక్రమంలో ప్రసంగి డాన్స్ స్టూడియో ఆ ఫిట్‌నెస్ సెంటర్ -- జమ్మికుంట, సంగారెడ్డి విద్యార్థులు జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి పలు పురస్కారాలు అందుకున్నారు. సంగారెడ్డికి చెందిన సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ విద్యార్థిని, ప్రసంగి డాన్స్ స్టూడియో -- సంగారెడ్డికి చెందిన రుతిక అద్భుతమైన నృత్య ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా "జాతీయ స్థాయి ప్రతిభా భారతి పురస్కారం -- 2026" అందుకుంది. అదేవిధంగా శ్రీరాములపేటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో ఆ ఫిట్‌నెస్ సెంటర్ -- జమ్మికుంట విద్యార్థినులు ప్రకృతి, రసజ్ఞ లు తమ నృత్య ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. వీరికి "జాతీయ స్థాయి ప్రతిభా భారతి పురస్కారం -- 2026" ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభకు మరింత గౌరవంగా "మేరా భారత్ కో సలాం" అవార్డులు కూడా అందజేయడం విశేషం.

**మాస్టర్స్ ప్రసంగి, రాజేష్‌లకు నృత్య భారతి పురస్కారం**

విద్యార్థుల విజయాలతో పాటు ప్రసంగి డాన్స్ స్టూడియో మాస్టర్స్ ప్రసంగి, రాజేష్ లకు కూడా జాతీయ స్థాయి నృత్య భారతి పురస్కారం -- 2026" అందజేశారు. నృత్య రంగంలో వారు అందిస్తున్న సేవలు, విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో టీ టీ డీ ఎస్ వీ బీ సి (శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్), కూచిపూడి అకాడమీ అవి తెలంగాణ ప్రతినిధులతో పాటు ప్రముఖులు మాస్టర్ సుమన్, జబర్దస్త్ నటుడు రాజిక్ రాజ్, రామకృష్ణ, టెక్నో శ్రీధర్, షార్ట్ ఫిల్మ్ నటి సౌజన్య తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన రుతిక, ప్రతిభా భారతి పురస్కారాలు అందుకున్న ప్రకృతి, రసజ్ఞ, అలాగే నృత్య భారతి పురస్కారాలు అందుకున్న మాస్టర్స్ ప్రసంగి, రాజేష్ విజయాలు ప్రసంగి డాన్స్ స్టూడియో ఆ ఫిట్‌నెస్ సెంటర్‌కు ఎంతో గర్వకారణంగా నిలిచాయి. విద్యార్థుల్లోని నృత్య ప్రతిభను వెలికితీసి వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పిస్తూ సుపరిచిత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ప్రసంగి డాన్స్ స్టూడియో డైరెక్టర్ శ్రీలత అందిస్తున్న సహకారం, ప్రోత్సాహం ఎంతో కీలకమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల విజయాలకు కృషి చేసిన డైరెక్టర్ శ్రీలత, మాస్టర్స్ ప్రసంగి, రాజేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను పలువురు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థి చేయూత

### విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, కప్పుల పంపిణీ



**కరీంనగర్, సెప్టెంబర్15(సింగిడి):** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఎలగందుల బోనాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి సర్దు అనిల్ తనవంతు సహకారం అందించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుడు రామమల్ల శ్రీనివాస్ ను స్ఫూర్తిగా తీసుకున్న అనిల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, కప్పులను అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం శ్రీనివాస్ చేస్తున్న సేవలకు స్ఫూర్తి పొంది విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, అనసూర్య, చంద్రయ్య, మహేందర్, మధు, రాకేష్, శ్రీకాంత్, అనిల్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతకుంట కెనాల్‌లో నీరు విడుదల చేయాలి

### వినాయక నిమజ్జన ఏర్పాట్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, సెప్టెంబర్15(సింగిడి):** వినాయక నిమజ్జనానికి చింతకుంట కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి చింతకుంట కెనాల్‌లో నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించారు. ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదల లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని గంగుల కమలాకర్ తెలిపారు. అక్కడి నుంచే ఎస్సారెస్పీ ముఖ్య ఇంజినీర్ సుమతితో ఫోన్‌లో మాట్లాడి, కనీసం 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి అదుకట్ట ఏర్పాటు చేస్తే 10 నుంచి 12 అడుగుల మేర నీటిని నిల్వ చేయవచ్చని సూచించారు. రెండు, మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తే నిమజ్జన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేసుకోవచ్చన్నారు. కరీంనగర్‌లో ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా వినాయక నిమజ్జనాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. చింతకుంట, కొత్తపల్లి, మానకొండూరు ప్రాంతాల్లో నిమజ్జన కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ ఉప మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, కార్పొరేటర్ గడ్డం ప్రదీప్, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, డివిజన్ ప్రజలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హన్మకొండ, సెప్టెంబర్ 15(సింగిడి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు. హనుమకొండ మున్సిపల్ గెస్ట్ హౌస్ సమీపంలో శివకుమార్ అనే వ్యక్తి చెరువు మట్టితో సహజంగా, పర్యావరణహితంగా తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాల స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల తయారీ విధానం, వాటి ప్రత్యేకతలను పరిశీలించారు. ఈ సందర్భంగా మట్టి గణపతికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. గతపన్నెండుసంవత్సరాలుగా మట్టి వినాయక



విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు శివ కుమార్ కలెక్టర్ కు వివరించారు. మట్టి విగ్రహాలను చాలా ఆకర్షణీయంగా తయారు చేశారని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ. వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించి, ప్రకృతి వనరులను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. చెరువు మట్టితో సహజంగా తయారు చేసిన గణపతి విగ్రహాలనువినియోగించడం ద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండ ఉంటుందన్నారు. మట్టి విగ్రహాల నిమజ్జనం సులువుగా జరుగుతుందని, నిమజ్జనం అనంతరం లభించే మట్టిని చెట్లకు, పొలాలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్టించడంపట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని అన్నారు. మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వారికి జిల్లా యంత్రాంగం పరంగా పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకుందామన్నారు. పర్యావరణ హితమైన వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ ప్రకృతి పరిరక్షణకు ప్రతిఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

## పీజీ సీటు దక్కలేదని వైద్యుడి ఆత్మహత్య

- రెండుసార్లు ప్రవేశ పరీక్ష రాసినా ఫలితం లేకపోవడంతో మనోవేదన
- రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్15(సింగిడి):** పీజీ సీటు దక్కలేదనే మనోవేదనతో ఓ ఎంబీబీఎస్ వైద్యుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరీంనగర్ గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. న్యూ సరస్వతి నగర్, తిగలగుట్టపల్లికి చెందిన పసుల గౌతమ్ (39) ఎంబీబీఎస్ పూర్తి చేసి నాలుగేళ్లుగా ధర్మారం మండలం నందిమేడారం, చొప్పదండి మండలం కటికనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒప్పంద ప్రాతిపదికన వైద్యుడిగా పనిచేశాడు. నెల రోజుల క్రితం ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటి వద్ద ఉంటున్నాడు. గతంలో రెండుసార్లు పీజీ ప్రవేశ పరీక్ష రాసినా తగిన మార్కులు రాక సీటు లభించలేదు. దీంతో కొంతకాలంగా తీవ్ర మనోవేదనకు గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి తల్లిదండ్రులతో మాట్లాడిన అనంతరం గౌతమ్ తన గదిలోకి వెళ్లి నిద్రించాడు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో తల్లి లేచి చూడగా గదిలో ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి పసుల రాజమొగిలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన కుమారుడి మృతిపై ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ, సెప్టెంబర్ 15(సింగిడి):** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మట్టి గణపతులను పంపిణీ చేశారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు ప్రకృతికి హాని కలగకుండా మట్టి గణపతులను పూజించాలని ఎమ్మెల్యే సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళాశక్తి భవనానికి శంకుస్థాపన



**పాలకీడు, సెప్టెంబర్ 15(సింగిడి):** మండలంలోని జానపహాడ్ గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మహిళాశక్తి భవనానికి సర్పంచ్ కవిత ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు మహిళాశక్తి భవనం దోహదపడుతుందని అన్నారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గ్రామంలో మహిళలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్‌వీ సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ మోతిలాల్, దర్గా సర్పంచ్ చరణ్, చెర్వుతండా సర్పంచ్ సైదా, బీసీ సెల్ నాగయ్య, ఎస్టీ సెల్ నాగరాజు, కిరణ్, రాము, మహిళా సంఘాల సభ్యులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి కేసీఆర్ ఎందుకు రాలేదు?

జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు బెజ్జం సాయి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 15(సింగిడి):** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి పార్టీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ హాజరు కాకపోవడంపై సర్పంచ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బెజ్జం సాయి ప్రశ్నించారు. ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు కాకపోవడంపై ఇప్పటికే రాజకీయంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, సొంత పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీకి కూడా ఆయన రాకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ (ఎస్సీ) ఎమ్మెల్యే మాణిక్‌రావును స్పీకర్ పాత్రలో, తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ముఖ్యమంత్రి పాత్రలో కూర్చోబెట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురు ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెజ్జం సాయి మాట్లాడుతూ.. సొంత పార్టీ నాయకులు, తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదో బీఆర్ఎస్ స్పష్టత ఇవ్వాలని కోరారు. ఇటీవల దళితుల అంశంపై రాజకీయంగా వివాదాలు, ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, దళిత ఎమ్మెల్యే మాణిక్‌రావు స్పీకర్ పాత్రలో ఉన్న మాక్ అసెంబ్లీకి కేసీఆర్ హాజరై ఉంటే ప్రజలకు మంచి సందేశం వెళ్లేదని పేర్కొన్నారు. అయితే మాణిక్‌రావు దళితుడు కావడం వల్లే కేసీఆర్ కార్యక్రమానికి రాలేదని ఆధారాలు లేకుండా చెప్పడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాకపోవడం, సొంత పార్టీ నిర్వహించిన మాక్ అసెంబ్లీకి కూడా హాజరు కాకపోవడంపై ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. ఇది వ్యక్తిగత విమర్శ కాదని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ నిర్వహించాల్సిన ప్రజాస్వామ్య బాధ్యతలపై తలెత్తుతున్న ప్రశ్నగా చూడాలని బెజ్జం సాయి పేర్కొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను, పాఠ్య పుస్తకాలలో చేర్చాలి

- సిపిఎంజిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**జమ్మికుంట, సెప్టెంబర్ 15 (సింగిడి):** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు తెలంగాణ ప్రాంతంలో సాగించిన సాయుధ రైతాంగ పోరాట చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో డీసీఎంఎస్ నుండి బొమ్మల గుడి మీదుగా గాంధీ చౌరస్తా ప్రధాన వీధుల గుండా మోత్కులగూడెం చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 1946నుండి 1951 వరకు ఐదు సంవత్సరాల పాటు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదట భూస్వాములు, దొరలు జాగిర్దారులు, జమీందారులు, నైజాం నవాబుకు వ్యతిరేకంగా, కుల, మత ప్రాంత, బాషలకి కతితంగా ఈ చారిత్రాత్మక పోరాటం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా నాయకత్వంలో సాయుధ పోరాటం కొనసాగిందని దీనిని గమనించిన నెహ్రూ, పటేల్ ప్రభుత్వ సైన్యం రంగంలోకి దిగి నిజాం రాజుతో యధాతథా ఒప్పందం చేసుకున్న యూనియన్ గవర్నమెంట్, కమ్యూనిస్టుల పోరాటాన్ని నిజం ఎదుర్కోలేరని గ్రహించి తెలంగాణ రాజ్యం తమ చేతుల్లోకి తెచ్చుకోవాలని హడావిడిగా పటేల్ సైన్యం 1948 సెప్టెంబర్ 13న రంగంలోకి దిగిందని సెప్టెంబర్ 17న నిజాం రాజ్యం భారత దేశంలో విలీనం అయింది. పటేల్ నెహ్రూ ఏ చరిత్ర లేకుండా నిజాం ను రాజ్ ప్రముఖుగా చేశారన్నారు. రజాకారులతో కుమ్మక్కై ప్రజల్ని హింసించిన నిజాము రాజును జైల్లో వేసి శిక్షించకుండా పదవిలో కూర్చో బెట్టడం ద్వారా నెహ్రూ పటేల్ ప్రభుత్వం భూస్వాముల వైపు వైపు ఉందని తేలిపోయిందన్నారు. రజాకార్ల దాడులకు 2000 మంది అమరులైతే, ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులపై దొరలు భూస్వాములు, రజాకార్లు దాడులు చేసి రెండు వేల మందిని పొట్టన పెట్టుకుంటే, విలీనం తర్వాత యూనియన్ సైన్యం 2500 మంది కమ్యూనిస్టు నాయకులను కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నది పటేల్ సైన్యం, అని ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు తెలంగాణలో పంచబడిందని తెలిపారు. 3500 గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు అయ్యాయన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధంలేని నేటి బిజెపి పార్టీ పోరాట స్ఫూర్తిని త్యాగాలను వక్రీకరిస్తూ కేవలం దీనిని అప్పటి నిజాం ముస్లిం రాజు కావున, హిందువులపై దాడిగా చిత్రీకరిస్తూ ఈ ఈ పోరాటానికి మొత్తం రంగు పులుముతుందన్నారు. హిందూ ముస్లిం కొట్లాటగా చిత్రీకరిస్తూ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. సాయుధ పోరాటంలో ఇసుమంతైన పాత్రలేని బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు. దీనిని విమోచన దినంగా ప్రకటించాలని ప్రచారం చేస్తుందని, ఇది సరైన కాదని వాస్తవానికి, భారతదేశంలో అప్పటి హైదరాబాద్ రాజ్యం విలీనం మాత్రమే జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 న విలీన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట చరిత్రను గ్రామ గ్రామానికి కరపత్రం ద్వారా తీసుకెళ్తామన్నారు. సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, కమిటీ సభ్యులు, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, భాషిర సంపత్ రావు, రాచపల్లి ఐలయ్య, బైరం సమ్మయ్య, గేర రాజకుమారి, కన్నం సదానందం, రాచపల్లి తిరుపతి, సాగర్ల కుమార్, రంజిత్, పోచయ్య, రాజు, పుల్ల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి వేషంలో హెల్మెట్, డ్రగ్స్ పై వినూత్న అవగాహన

**నల్లగొండ, సెప్టెంబర్ 15 (సింగిడి):** హెల్మెట్, డ్రగ్స్, గంజాయిపై నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి తదితర ప్రాంతాల్లో వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని వేషధారణలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయకుడికి తలపోతే రెండో తల వచ్చింది కానీ మనుషులకు అలా రాదని, అందుకే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని, వేగంగా నడపరాదని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని, వాటి వల్ల తల నుంచి పాదాల వరకు అన్ని అవయవాలు దెబ్బతిని




జీవితం నాశనమవుతుందని హెచ్చరించారు. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేసి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. కరపత్రాలు, ఫ్లెక్సీలతో అవగాహన కల్పించారు.

## ఆ నీళ్లు రైతులవే.. రైతుల కోసం పోరాటానికి సిద్ధం

- సాగర్ నీటిపై బీఆర్ఎస్ పోరుబాట
- మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 15(సింగిడి):** తెలంగాణ నీటి హక్కులు, రైతుల సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ మరోసారి పోరుబాటకు సిద్ధమవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నల్లగొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన కార్యాచరణ, నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలంలో, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటి లభ్యతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. పోతిరెడ్డిపాడు, వెలిగొండ మార్గాల ద్వారా ఏపీకి నీటి తరలింపు జరుగుతోందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అసమర్థతను ఆసరాగా చేసుకుని ఏపీ నీటిని వినియోగించు



కుంటోందని విమర్శించారు. ప్రస్తుతం సాగర్‌లో ఉన్న నీటిని ఎడమ కాల్వ, వరద కాల్వ, ఏఎంఆర్పీ ఆయకట్టు పరిధిలోని రైతులకు తొలి పంట కోసం వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. పరిమిత నీటితో ఒక పంటకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ప్రభుత్వం సమర్థంగా వ్యవహరిస్తే రెండు పంటలకు కూడా నీరు అందించవచ్చన్నారు. నీటి విడుదలపై వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. ఈ నీళ్లు రైతులవే.. వాటి కోసం కొట్లాడి తెచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. రైతులు అధైర్యపడొద్దు. రైతులకు ఇబ్బంది వస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు" అని జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. కేఆర్ఎంబీకి లేఖ రాయాలి. ఏపీ నీటి వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి లేఖ రాయాలని ఆయన డిమాండ్ చేశారు.

**భూవ్యవహారాలపై ప్రభుత్వాన్ని టార్గెట్**

రాష్ట్రంలో పాలన కంటే భూముల వ్యవహారాలపైనే ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తోందని ఆరోపించారు. ధరణి స్థానంలో భూభారతి తీసుకురావడం, భూములను నిషేధిత జాబితాలో చేర్చడం వంటి అంశాలపై అనేక అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఉదయ సముద్రం, విద్యుత్‌పై విమర్శలు**

ఉదయ సముద్రం పరిస్థితిపైనా ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఏఎంఆర్పీ ద్వారా చెరువులు, కుంటలకు నీరు అందించాలని కోరారు. కన్నెపల్లిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ఎత్తిపోతల ద్వారా వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పార్టీ నేతలు రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, సింగం రాంమోహన్, నిరంజన్‌వలీ, మారగోని గణేష్, రావుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతులనే పూజిద్దాం

చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 15(సింగిడి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో పట్టణంలోని కెనరా బ్యాంకు ముందు ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసుపునూరి నాగభూషణం, 19వ వార్డు కౌన్సిలర్ బండారు స్వర్ణలత, హాజరై విగ్రహాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని కొనియాడారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు దూరంగా ఉంటూ, పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేశ్, జంగాల హనుమంతరావు, రాచమల్ల లక్ష్మీనారాయణ, కొడితాల నవీన్, జోన్ చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, ఆకుల రమేష్, మంచాల ఋషికేష్, మాజీ జోన్ చైర్మన్ చీకటిమల్ల రాములు, పసుపునూరి మనోహర్, మంచికంటి రవి, గాదె శ్రీనివాస్, పులిగిల్ల సోమచంద్ర గుప్త, మంచికంటి వెంకటేశం, రావుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతిని విస్తృత పర్చేందుకు కృషి

- హైకోర్టు న్యాయవాది, ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కడారు ప్రభాకర్‌రావు

**నల్గొండ ప్రతినిధి ,సెప్టెంబర్ 15(సింగిడి):** భారతీయ సంస్కృతిని, కళలను ప్రపంచవ్యాప్తంగా. విస్తృత పర్చేందుకు భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్) కృషి చేస్తుందని హైకోర్టు న్యాయవాది, ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కడారు ప్రభాకర్ రావు పేర్కొన్నారు. ఆదివారం నల్గొండ లోని ఐఎంఏ హాల్లో ఇస్కఫ్ నల్గొండ జిల్లా మహాసభలు డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ దేశాలు ఆంధ్ర రాజ్యాల దురాక్రమలను ప్రశ్నించడం ను హర్షించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సైతం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంకులలో తగిన స్థానం కోరటం సహితమైనది కాదన్నారు. గత 80 సంవత్సరాలుగా ఇస్కాఫ్ దేశ సమైక్యత, సమగ్రత కోసం




కృషి చేస్తుందన్నారు. ఇటీవల వెనుజుల అధ్యక్షులు మదురోని అక్రమంగా అమెరికా సైన్యం అరెస్టు చేసి న్యూయార్క్ జైల్లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఐ ఏ ఎల్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ ఇరాన్ పై అకారణంగా అమెరికా యుద్ధం ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా ప్రపంచ దేశాల శాంతి అలీన ఉద్యమ బలోపేతం, పాలస్తీనా, ఇరాక్ సరిహద్దు వివాదాల వంటి వాటిపై ఇస్కాఫ్ పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు కారింగు బిక్షమయ్య, కరీం, కోశాధికారి అవ్వ విజయలక్ష్మి ,న్యాయవాదులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, కట్ట అనంతరెడ్డి, కస్తాల సర్పంచ్ ఎల్. సత్యం, ఐఎంఏ పట్టణ అధ్యక్షులు ఆర్ రమేష్ తదితరులు ప్రసంగించారు. అనంతరం ఇస్కాఫ్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా కస్తాల సర్పంచ్ ఎల్. సత్యం, కోశాధికారిగా బి రామలింగంలతో పాటు 35 మందితో జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బీసీల దళపతి ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 15(సింగిడి):** జాతీయ అధ్యక్షులు బీసీల దళపతి నిరంతరం బీసీల కోసం 50 సంవత్సరాల ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న జన్మదిన వేడుకలను నల్లగొండ జిల్లా కేంద్రంలో పెద్ద గడియారం సెంటర్లో ఘనంగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బీసీ ఉద్యోగుల సంఘం బీసీటీయూ ఉపాధ్యాయుల సంఘం యువజన సంఘం మహిళా సంఘం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు తుడుపు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ బీసీల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు ఆర్ కృష్ణ అన్న 25 గా జీవోలు చేయించిన ఘనత 34 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు సాధించిన ఘనత అభివృద్ధి ఆత్మ గౌరవ రాజ్యాధికార దిశగా పోరాటం చేస్తున్న గురుకుల పాఠశాలను హాస్టల్ బడుగు బలహీన వర్గాలకు విద్య లేనిదే రాజ్యాధికారం రాదనే దేశం దిశగా నమ్మి బడుగు బలైన వర్గాలని అభివృద్ధి పథంలో నడిపే దిశగా 2008లో ఆమరణ దీక్ష తీసి బీసీలకు అగ్రవర్ణ పేదలకు ఇన్కమ్ సర్టిఫికెట్ కాస్ట్ ఉన్నట్లయితే పూర్తి ఫీజు ప్రభుత్వం చెల్లిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పుడున్నటువంటి రాజశేఖర్ రెడ్డి ఫీజు అమల్లో కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేముల ఎల్లయ్య దళిత కవి గుండు వెంకటేశ్వర్లు కూరెల్ల విజయ్ కుమార్ మామిడి పద్మ జేరిపోతుల రమేష్ గౌడ్ పుట్ట ఎంకన్న ఎలక్ట్రిసిటీ బిసి జనరల్ సెక్రటరీ ఊట్కూరుగిరి బిసి టు యు జిల్లా అధ్యక్షుడు తిరందాస్ రామదాస్ ప్రధాన కార్యదర్శి నల్ల పోతు శ్రీనివాస్ యాదవ్ అసోసియేషన్ అధ్యక్షుడు పగుడోజు నాగభూషణ చారి కుకుడాల ఏడుకొండలు. బక్కతట్ల వెంకన్న. వల్ల కీర్తి శ్రీనివాస్ చిట్టి మల్ల దశరథ రాజా. వీరమల్లు నాగరాజ్ గౌడ్ నల్పరాజు కాశీపతి రుద్ర లక్ష్మీనారాయణ గంజి రాధా యాదగిరి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ విద్యార్థి సంఘం మోహన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో రైతులకు సాంకేతిక మార్గదర్శకం

**పట్టు సాగు పునరుద్ధరణకు "మేరా రేశమ్ మేరా అభిమాన్",(ఎం ఆర్ ఎం ఏ ) 2.0 ఊతం**

**హనుమకొండ, సెప్టెంబర్ 15(సింగిడి):** మేరా రేశం – – మేరా అభిమాన్ (ఎం ఆర్ ఎం ఏ ) 2. 0' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా హనుమకొండ జిల్లాలో కేంద్ర సిల్క్ బోర్డు (సీ ఎస్ బీ ) తెలంగాణ రాష్ట్ర సెరికల్చర్ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సాంకేతిక మార్గదర్శక (ఫీల్డ్ డే ) కార్యక్రమాలను నిర్వహించారు. ప్రస్తుతం పట్టు సాగు చేస్తున్న రైతులను మరింత ప్రోత్సహించడం, నిలిపివేసిన రైతులను పట్టు సాగు పునఃప్రారంభించేలా చేయడం, అలాగే కొత్తగా పట్టు సాగు రావాలనుకునే రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక మార్గదర్శకత్వం అందించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లోని పట్టుపురుగు రేరింగ్ షెడ్లను, మల్బరీ తోటల నిర్మాణంలో ఉన్న రేరింగ్ షెడ్లను క్షేత్రస్థాయిలో సందర్శించి రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు. నారాయణగిరిలోని 100 అడుగుల రేరింగ్ షెడ్‌ను సందర్శించి, మనోహర్ రెడ్డికి అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుని పట్టు సాగు పునఃప్రారంభించే అంశంపై సాంకేతిక మార్గదర్శకత్వం



అందించారు. ధర్మసాగర్‌లో పట్టు సాగు ను కొత్తగా ప్రారంభించాలనుకుంటున్న రాహుల్ కి మల్బరీ తోట స్థాపన, తగిన స్థల ఎంపిక, రేరింగ్ హౌస్ నిర్మాణం, అవసరమైన ప్రాథమిక సదుపాయాలపై ముందస్తు సాంకేతిక సూచనలు అందించారు. వంగపాడులో నాన్-స్పిన్నింగ్ సమస్య ప్రభావిత ప్రాంతాన్ని సందర్శించి, సమస్యకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించి రైతులకు తగిన సాంకేతిక సూచనలు అందించారు. ముస్త్యాలపల్లిలో రేరింగ్ హౌస్ మల్బరీ తోట నిర్మాణం చేపడుతున్న రైతులకు శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా రేరింగ్ హౌస్ నిర్మాణం, గాలి ప్రసరణ, తగిన స్థలం, మల్బరీ తోట నిర్వహణ రేరింగ్‌కు అవసరమైన సదుపాయాలపై మార్గదర్శకత్వం ఇచ్చారు. అలాగే ఎల్కతుర్తి, దేవునూర్ తదితర ప్రాంతాల్లో తక్కువ వ్యయంతో నిర్మించగల రేరింగ్ షెడ్లపై రైతులకు అవగాహన కల్పించారు. రేరింగ్ హౌస్ నిర్మాణానికి ముందు రైతులు స్థల ఎంపిక, నిర్మాణ పరిమాణం, గాలి ప్రసరణ, వెలుతురు, నీటి సౌకర్యం, సిల్క్‌వార్మ్ రేరింగ్‌కు అనుకూలమైన వాతావరణపరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా షెడ్ల నిర్మాణం చేపట్టడం. తద్వారా భవిష్యత్తులో రేరింగ్‌లో ఎదురయ్యే సమస్యలను తగ్గించి, నాణ్యమైన కోకూన్ ఉత్పత్తికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలను సీ ఏసీబీ సీ ఎస్ ఆర్ టీ ఐ మైసూరు శాస్త్రవేత్త డా. వజ్రమ్మ, సంజీవ రెడ్డి, జిల్లా నోడల్ అధికారి, ఎం ఆర్ ఎం ఏ 2. 0; తిరుపతి రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, వరంగల్, మల్లయ్య, సెరికల్చర్ అధికారి, వరంగల్, హనుమకొండ సహకారంతో నిర్వహించారు.

# మజ్జిగలో ఈ పొడితో తాగారంటే..!




మీరు ఎక్కడికి వెళ్తే నేను అక్కడికి వస్తా అంటున్న ఎండలు. రోజు రోజుకు ఎండ పేలిపోతోంది. జనాలు వామ్మో బాబోయ్ మేము తట్టుకోలేకపోతున్నాం అంటూ అడుగు కూడా పెట్టలేకపోతున్నారు. చాలా మంది చల్లగా ఉండే మజ్జిగను తాగుతారు. అయితే, దీనిలో ఈ పొడిని వేసుకుని తాగితే కొన్ని అనారోగ్య సమస్యలు తగ్గుతాయి.



సమ్మర్లో తాగాల్సిన పానీయాల్లో మజ్జిగ కూడా ఒకటి. ఎందుకంటే, ఇది తాగిన తరవాత చల్లగా మారుతుంది. దీనిని ఒక గ్లాసు మజ్జిగా తాగితే చాలా మంచిదని అంటున్నారు. అయితే, డయాబెటిస్ రోగులకు ఇంకా చాలా బెటర్. ఒక గ్లాస్ చాలు ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చని చెబుతున్నారు. ఒత్తిడి వలన డయాబెటిస్ చాలా మందికి వస్తోంది.

ఈ మజ్జిగ నేచురల్ ప్రోబయోటిక్ డ్రింక్. ఇంకా దీనిలో కేలరీలు, కొవ్వు ఉంటాయి. అందు వలన డయాబెటిస్ తో ఇబ్బంది పడేవారు దీనిని తప్పక తాగాలి. అయితే మీరు దీనిలో ఒత్తి మజ్జిగ తాగడం కంటే దీనిలో ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర పొడి వేసి తీసుకుంటే ఎంతో మంచిది. జీలకర్ర మసాలా దినుసు కాబట్టి అనారోగ్య సమస్యలను కూడా తరిమికొట్టగలదు
ఇంకా జీలకర్రలో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, జీలకర్రలో యాంటీఆక్సిడెంట్లు గుణాలు బ్లడ్ లో షుగర్ లెవెల్స్ తగ్గిస్తాయని అంటున్నారు. షుగర్ వ్యాధి కంట్రోల్ చేయడం చాలా కష్టం అయితే, ఈ సమయంలో మజ్జిగ సూపర్ మెడిసిన్ లా పనిచేస్తుంది. అయితే, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు ఎక్కువగా తాగండి. ఇది పుల్లగా ఉంటుంది కాబట్టి, వైద్యున్ని సంప్రదించి తాగాలి.



# ముళ్ల వంకాయలతో ఇలా కూర చేస్తే..

పల్లెటూర్లలో ఇప్పుడు చెప్పబోయే ఈ కూర అందరికీ తెలుసు. పట్టణం వాళ్ళకి వీటి గురించి సరైన అవగాహన ఉండదు. ఇంకా ఈ వెనుకటి రకం ముళ్ల వంకాయలతో ఇలా కూర చేస్తే ఎవరూ కూడా వదలరు అంత రుచిగా ఉంటుంది.

ఈ వంకాయలు చాలా చిన్నగా, గింజలు కూడా తక్కువగా ఉంటాయి. వీటితో కూర చేసి తింటే ఏ నాన్ వెజ్ కూరలు కూడా సరిపోవు.


కొద్దిగా కారం, మసాలాలు వేసి చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా ఇది చాలా టేస్టీగా ఉంటుంది ఇక వేడి వేడి అన్నంలో కొద్దిగా నెయ్యి వేసుకుని తింటే ఆ కూర మజానే వేరు. ఒక్కసారి తింటే ఆ రుచిని మరిచిపోలేరు. మరి, అస్సలు ఆలస్యం చేయకుండా దీనికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం గురించి ఇక్కడ చదివి తెలుసుకుందాం..

ముళ్ల వంకాయల కూర తయారీకి కావలసిన పదర్ధాలు: పావు కిలో ముళ్ల వంకాయలు, నాలుగు ఉల్లిపాయలు , రెండు టమాటాలు , మూడు పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ , ఒక టేబుల్ స్పూన్ కారం, ఒక టేబుల్ స్పూన్ ధనియాల పొడి, రుచికి సరిపడా ఉప్పు , మూడు టేబుల్ స్పూన్స్ నూనె, నాలుగు కరివేపాకు ఆకులు, కొత్తిమీరను తీసుకోవాలి.

ముళ్ల వంకాయల కూర తయారీ విధానం: ముందుగా వంకాయలను తీసుకుని వాటిని బాగా కడిగి రెండు భాగాలుగా చీల్చాలి. ఆ తరవాత పాన్ లో ఆయిల్ వేసి కట్ చేసిన ఉల్లిపాయలు, నాలుగు పచ్చిమిర్చి వేసి బాగా వేయించాలి. ఇంకా ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే దాకా స్టవ్ మీదే ఉంచాలి.
రెండు టమాటాలు, కొద్దిగా కారం, మసాలా పొడి వేసి బాగా ఉడికించాలి. ఆ తర్వాతవంకాయలు వేసి మగ్గనిచ్చి దించేయాలి.

# ఏఐ లేఆఫ్స్ వేళ మీ కెరీర్‌ను కాపాడుకోవడానికి ఈ ఒక్కటి చాలు!

గ్లోబల్ టెక్ దిగ్గజాలు మరోసారి లేఆఫ్స్ బాట పట్టాయి. ఈసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఞా×) కారణంగా ఉద్యోగాల కోత మొదలవ్వడంతో భారతీయ ఐటీ హబ్‌లలో ఆందోళన నెలకొంది. మల్టీ నేషనల్ కంపెనీలు కొత్త నియామకాలను నిలిపివేస్తుండగా, దేశీయ సంస్థలు కూడా కొత్త జాబ్ ఆఫర్లను తాత్కాలికంగా హోల్డ్‌లో పెడుతున్నాయి. ఈ మారుతున్న పరిస్థితుల్లో ఐటీ నిపుణులు తమ ఉనికిని చాటుకోవాలంటే తక్షణమే నైపుణ్యాలను పెంచుకోవడం (ఖజూంఎఆశ్రీశ్రీఅఅస్త్ర) తప్పనిసరిగా మారింది.



| ఉద్యోగ విభాగం | రిస్క్ స్థాయి | నియామకాల పరిస్థితి |
|---|---|---|
| డేటా అనోటేషన్ | ఎక్కువ | నిలిపివేత |
| ఏఐ ఆర్కిటెక్చర్ | తక్కువ | కొనసాగుతున్నాయి |
| సిస్టమ్ సపోర్ట్ | ఓ మోస్తరు | మందగమనం |

గత 24 గంటల్లో వెలువడిన మార్కెట్ సంకేతాల ప్రకారం.. టెక్ రంగం వేగంగా ఆటోమేషన్ వైపు మళ్లుతోంది. క్లయింట్ల డిమాండ్ మేరకు భారతీయ ఐటీ సర్వీస్ కంపెనీలు తమ కార్యకలాపాల్లో జనరేటివ్ ఏఐ (+వఆూ×)ని విరివిగా వాడుతున్నాయి. దీనివల్ల సంప్రదాయ సపోర్ట్ రోల్స్‌లో ఉన్నవారికి ముప్పు పొంచి ఉండగా, స్పెషలైజ్డ్ టెక్నికల్ పొజిషన్లలో ఉన్నవారు మాత్రం సురక్షితంగా ఉన్నారు. భారతీయ ఐటీ ఉద్యోగులకు ఇది ఒక కీలక మలుపు వంటిది. ఉద్యోగ భద్రత కోసం మారుతున్న ఇండస్ట్రీ ప్రమాణాలకు అనుగుణంగా త్వరగా అప్‌డేట్ అవ్వాల్సి ఉంటుంది.

**భారత ఐటీ హబ్‌లపై ఏఐ లేఆఫ్స్ ఎఫెక్ట్**
బెంగళూరు, హైదరాబాద్, పుణె వంటి నగరాల్లో ఉద్యోగాల మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఇక్కడి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (+జజ) తక్కువ మందితో ఎక్కువ పని చేసేలా (ూఖుఱ ఖుఎం) తమ వ్యూహాలను మారుస్తున్నాయి. ముఖ్యంగా మాన్యువల్ టెస్టింగ్, బేసిక్ డేటా ఎంట్రీ వంటి పనులకు డిమాండ్ తగ్గుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అదే సమయంలో ప్రాంప్ట్ ఇంజనీరింగ్, మోడల్ ఫైన్-ట్యూనింగ్‌లో నైపుణ్యం ఉన్నవారికి అవకాశాలు పెరుగుతున్నాయి. వివిధ విభాగాల్లో ప్రస్తుత ఉద్యోగ పరిస్థితులు ఎలా ఉన్నాయో కింది పట్టికలో చూడవచ్చు.

కొత్తగా గ్లోబల్ జాబ్ ఆఫర్లు అందుకున్న వారు వచ్చే 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు. కంపెనీలు ఇప్పుడు డిజిటల్ నైపుణ్యాలు ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తూ తమ అభ్యర్థుల జాబితాను వడపోస్తున్నాయి. అందుకే చాలా సంస్థలు తమ ఉద్యోగుల కోసం ఆటోమేషన్ టూల్స్‌పై క్రాష్ కోర్సులను నిర్వహిస్తున్నాయి. కెరీర్‌లో దీర్ఘకాలం నిలదొక్కుకోవాలంటే క్లౌడ్ కంప్యూటింగ్ పరిజ్ఞానం ఇప్పుడు ప్రాథమిక అవసరంగా మారింది. ఏఐ సాయంతో ఉత్పాదకతను పెంచే వారికే కంపెనీలు పెద్దపీట వేస్తున్నాయి

# బంగారం ధరలు మళ్లీ పెరిగాయి..



పశ్చిమాసియాలో యుద్ధం తారా స్థాయికి చేరింది. ఇరాన్-అమెరికా మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావం బంగారం ధరలు మీద పడుతోంది. దేశీయ మార్కెట్లో గత మూడు రోజుల నుంచి బంగారం, వెండి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. అంతర్జాతీయ ఆందోళనకర పరిస్థితుల మధ్య




సామాన్యుడు బంగారం కొనే పరిస్థితి కనపడటం లేదు. పసిడి ధరలు అందనంత దూరానికి వెళు తున్నాయి. ఈ రోజు బంగారం ధరలు చూద్దాం.

మే 21, గురువారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము +శీశ్రీs ధర రూ.49 పెరిగి రూ.15,993 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.45 పెరిగి రూ.14,660 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.37 పెరిగి రూ.11,995 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.4,900 పెరిగి రూ.15,99,300 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.4,500 పెరిగి రూ. 14,66,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.3,700 పెరిగి రూ.11,99,500 వద్ద ట్రేడ్ అవుతోంది.

హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,59,930 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,46,600 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,19,950 గా నమోదైంది.

విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.490 పెరిగి రూ.1,59,930 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.450 పెరిగి రూ.1,46,600 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.370 పెరిగి రూ.1,19,950 గా నమోదైంది.

# లోన్ రికవరీకి ఆర్‌బీఐ ప్రతిపాదనలు.. ఫోన్ బ్లాక్ చేస్తామంటే కుదరదు!

దిల్లీ: రుణాలు తిరిగి చెల్లించని సందర్భంలో వాటిని వసూలు చేసే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. లోన్ల రికవరీ పేరుతో కస్టమర్లను వేధించే బ్యాంకులకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. ఈమేరకు 'కండక్ట్ ఆఫ్ రెగ్యులేటెడ్ ఎంటిటీస్ ఇన్ రికవరీ ఆఫ్ లోన్స్ అండ్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్' పేరిట ముసాయిదా నిబంధనలను ప్రతిపాదించింది. దీనిపై మే 31 వరకు వాటాదారులు, ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధనలు అమలు చేయనుంది.



ఫోన్‌పై నియంత్రణకు నో
వ్యక్తిగత, కారు, హోమ్‌లోన్ విషయంలో రుణగ్రహీత సకాలంలో తిరిగి చెల్లింపులు చేయనప్పుడు మొబైల్‌ఫోన్‌ను లాక్ చేయడం, దాని ఫీచర్లను నిలిపివేయడం వంటివి బ్యాంకులు చేయకూడదని పేర్కొంది. ఒకవేళ ఆ మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్‌ను కొనుగోలు చేయడానికి సదరు బ్యాంకే లోన్ ఇచ్చి ఉంటే, అప్పుడు మాత్రమే ఫోన్ ఫీచర్లను నిలిపివేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టంచేసింది. అది కూడా సదరు లోన్ బకాయి పడి 90 రోజుల గడువు దాటి ఉండాలి. కస్టమర్‌లకు నోటీసులు ఇచ్చినా స్పందించని సందర్భాల్లోనే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఫోన్ బ్లాక్ చేసినప్పటికీ.. ఇంటర్నెట్, ఇన్‌కమింగ్ కాల్స్, అత్యవసర సేవలు, ప్రభుత్వ ఎమర్జెన్సీ అలర్టులు నిలిపివేయకూడదని పేర్కొంది. ఒకవేళ కస్టమర్ తన బకాయిని చెల్లిస్తే గంటలోనే ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలి. ఆలస్యమైతే గంటకు రూ.250 చొప్పున బ్యాంకే తిరిగి రుణగ్రహీతకు పరిహారంగా చెల్లించాలి.

ఏజెంట్ల మాటలు రికార్డ్
లోన్ రికవరీ కోసం బ్యాంక్ ఉద్యోగులు లేదా రికవరీ ఏజెంట్లు చేసే అన్ని కాల్స్ సమయం, నంబర్లను రికార్డ్ చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. అలాగే వారు చేసే ఆడియో, టెక్ట్స్ సంభాషణలను భద్రపరచాలని బ్యాంకులకు సూచించింది. రుణాల వసూళ్లలో లోన్ ఏజెంట్లు/ఉద్యోగులు అసభ్య పదజాలం, బెదిరింపులకు దిగడం వంటివి చేయకూడదని స్పష్టంచేసింది. కస్టమర్ల వ్యక్తిగత వివరాలు, ఆడియో/వీడియో రికార్డులను సోషల్‌మీడియాలో పెట్టడం, సామాజిక మాధ్యమాల ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, కాల్స్ చేసి పదేపదే వేధించడం వంటివి చేయకూడదని ఆర్‌బీఐ ప్రతిపాదించింది

# పేరు' తెచ్చిన సంపద.. ఈ కంపెనీలు 'పొరపాటు'న లాభపడ్డాయ్..!

భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ వైరల్ 'మెలోడీ' మూమెంట్ పుణ్యమా అని ఈ చాక్లెట్ తయారు చేసిన 'పార్లే' పేరు నెట్టింట మార్మోగింది. అది కాస్తా 'పార్లే ఇండస్ట్రీస్'కు కలిసొచ్చింది. మెలోడీతో దీనికి ఏం సంబంధం లేనప్పటికీ.. స్టాక్ మార్కెట్లలో ఈ కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. అయితే, ఇప్పుడే కాదు.. గతంలోనూ ఇలా పేర్ల గందరగోళంతో వేరే కంపెనీలు కారణం లేకపోయినా భారీగా లాభపడిన సందర్భాలున్నాయి. అవేంటో ఓసారి చూద్దాం..!



పార్లే..
మెలోడీ చాక్లెట్లను పార్లే ప్రొడక్ట్స్ సంస్థ తయారు చేస్తోంది. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కాలేదు. ఇప్పుడు మెలోడీ మూమెంట్‌తో పార్లే పేరు వైరల్ అవడంతో అదే పేరుతో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఉన్న పార్లే ఇండస్ట్రీస్ షేర్లలో ర్యాలీ కొనసాగుతోంది. వరుసగా రెండో రోజు ఈ కంపెనీ షేర్లు గురువారం అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి.

బాంబే ఆక్సిజన్..
2021లో కొవిడ్ మహమ్మారి భారత్ సహా యావత్ ప్రపంచాన్ని వణికించింది. ఆ సమయంలో మెడికల్ ఆక్సిజన్, ఆక్సిజన్ సిలిండర్ల పేర్లు వార్తల్లో మార్మోగాయి. దీంతో ఆక్సిజన్ పేరుతో ఉన్న కంపెనీల షేర్లు రాణించాయి. అలా 'బాంబే ఆక్సిజన్' కంపెనీ షేర్లు కూడా పెరిగాయి. వాస్తవానికి ఈ కంపెనీ ఆక్సిజన్ తయారీ వ్యాపారం నుంచి 2019లోనే బయటికొచ్చి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా మారింది. కానీ, పేరు అదే ఉండటంతో కొవిడ్ సమయంలో షేరు విలువ భారీగా పెరిగింది. 2021 మార్చి 31న దాదాపు రూ.11వేలు ఉన్న షేరు విలువ.. ఆ ఏడాది ఏప్రిల్ 20 నాటికి ఏకంగా రూ.25,500కు పెరగడం గమనార్హం. ఒకానొక దశలో ఈ అసాధారణ ధరపై కంపెనీ నుంచి బీఎస్ఈ వివరణ కూడా కోరాల్సి వచ్చింది.

సిగ్నల్..
2021 జనవరిలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 'యూస్ సిగ్నల్' అంటూ కేవలం రెండు పదాల పోస్ట్ చేశారు. నాడు మెసేజింగ్ యాప్ 'వాట్సప్'లో గోప్యతపై ఆందోళనలు వ్యక్తమైన సమయంలో 'సిగ్నల్' మెసేజింగ్ యాప్‌ను వినియోగించాలనే ఉద్దేశంతో మస్క్ ఆ పోస్ట్ పెట్టారు. అది కాస్తా మైక్రోక్యాప్ సంస్థ 'సిగ్నల్ అడ్వాన్స్'కు కలిసొచ్చింది. కేవలం రోజుల వ్యవధిలోనే ఈ కంపెనీ షేర్లు ఏకంగా 5వేలశాతం పెరగడం గమనార్హం.

జూమ్..
లాక్‌డౌన్ సమయంలో 'వర్క్ ఫ్రమ్ హోమ్' తప్పనిసరిగా మారింది. దీంతో 'జూమ్' వీడియో కాన్ఫరెన్స్‌లకు ఆదరణ పెరిగింది. ఆ సమయంలో ప్రముఖ జూమ్ వీడియో కమ్యూనికేషన్స్, చైనాకు చెందిన జూమ్ టెక్నాలజీస్ సంస్థల మధ్య మదుపర్లు గందరగోళానికి గురయ్యారు. దీంతో జూమ్ టెక్నాలజీస్ కంపెనీ షేర్లు రాణించాయి. చాలాసార్లు చైనా రెగ్యులేటర్లు ఈ కంపెనీ ట్రేడింగ్‌ను నిలిపివేయాల్సి వచ్చింది. అనంతరం చైనా కంపెనీ తన సింబల్‌ను గాూవీ నుంచి ఎచీూగా మార్చుకుంది.

మెటా మెటీరియల్స్..
2021లో మెటావర్స్‌పై దృష్టిపెట్టిన ఫేస్‌బుక్ తన మాతృసంస్థ పేరు మెటాగా మార్చిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలకు ఏమాత్రం సంబంధం లేనప్పటికీ.. ఆ సమయంలో కెనడా మెటీరియల్స్ కంపెనీ 'మెటా మెటీరియల్స్' లాభపడింది. ఈ కంపెనీ షేర్లు అమాంతం పెరిగాయి.

లాంగ్ బ్లాక్‌చెయిన్..
2017లో క్రిప్టోకరెన్సీ పేరు మార్మోగిన సమయంలో 'లాంగ్ ఐలాండ్ ఐస్డ్ టీ కార్పొరేషన్' అనే కంపెనీ తన పేరులో 'బ్లాక్‌చెయిన్' అనే పదాన్ని చేర్చుకుంది. దీంతో 'లాంగ్ బ్లాక్‌చెయిన్ కార్పొరేషన్' కంపెనీ షేర్లు రాణించాయి. ఒకానొక దశలో 200శాతం వరకు పెరిగాయి.

ఎల్‌జీ..
గతేడాది అక్టోబరులో దక్షిణకొరియా సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ స్టాక్ మార్కెట్లలోకి అడుగుపెట్టింది. అది తమిళనాడుకు చెందిన ఎల్‌జీ బాలకృష్ణన్ అండ్ బ్రోస్ కంపెనీకి అనూహ్య లాభాలను తెచ్చిపెట్టింది. 'ఎల్‌జీ' పేరు విషయంలో మదుపర్లు గందరగోళానికి గురవడంతో ఈ తమిళనాడు కంపెనీ షేర్లను భారీగా కొన్నారు. ఎల్‌జీ బాలకృష్ణన్ అండ్ బ్రోస్ కంపెనీలో ఏకంగా రూ.4300 కోట్ల మేర పెట్టుబడులు పెరిగాయి. ఆ తర్వాత పొరపాటును గుర్తించిన కొందరు మదుపర్లు.. తమ సొమ్మును వెనక్కి తీసుకున్నారు.

# ఆశీర్వాద దీపం'తో మోదీకి ప్రజల ఆశీస్సులు

**మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, (సింగిడి):** గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్పం–ప్రజా సేవే ప్రభు సేవ' పేరుతో దేశవ్యాప్తంగా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్‌లో మేయర్ కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం నిర్వహించి, మోదీ నిండు నూరేళ్లు ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ దేశవ్యాప్తంగా దీపాలు వెలిగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులంతా ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. అదే రోజు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 7 వరకు పాఠశాలల్లో చిత్రలేఖనం, ప్రసంగ పోటీలు, గ్రామా ల్లో కళా ప్రదర్శనలు, రంగోలి కార్యక్రమాలు నిర్వహి స్తామని తెలిపారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను సన్మానించడంతో పాటు కేంద్ర సంక్షేమ పథకాలపై ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామన్నారు. 2047 నాటికి వికసిత భారత నిర్మాణానికి ప్రజలను భాగస్వాములను చేస్తామని, యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం...**

సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినో త్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చి మాట తప్పాయని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఊరూవాడా విమోచన దినోత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటు తెలంగాణ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చుతామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అవినీతి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు వైపులా ఉన్న ఒకే నాణెం వంటివని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలించలేని పరిస్థితిలో ఉందని, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కేంద్రాన్ని ఆదుకోవాలని కోరుతున్న పరిస్థితులే ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణలోనూ భూములు విక్రయించి ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ ఆర్థికంగా శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటి దేశాల పరిస్థితిని ఎదుర్కొనే ప్రమాదం ఉందని బండి సంజయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యుటీ మేయర్ సునీల్ రావు, ప్రవీణ్ రావు, రమణ రెడ్డి వికాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డెడ్‌లైన్‌లోగా 'యంగ్ ఇండియా'

# పాఠశాల పూర్తి చేయాలి

**నాణ్యతలో రాజీ వద్దు.. పనులు వేగవంతం చేయాలి**

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**





**సుల్తానాబాద్, (సింగిడి):** 'యంగ్ ఇండియా' ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పెండింగ్ పనుల ను వేగవంతం చేయాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లిలో ని ర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్‌లోని ప్రాథమిక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించి, రెండు నెలల్లో గా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాల ని ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ 5వ వా ర్డులోని శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్.. మార్గదర్శకాల ప్రకారం విచారణను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నోటీసు లు అందుకున్న ఓటర్లు సమర్పించే ఆధార పత్రాల ను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను త్వరితగ తిన పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల వివ రాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో పూర్తి ఖచ్చితత్వంతో వ్యవహరించాలని, ఎలాం టి పొరపాట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఈడ బ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, తహసీల్దార్లు యాకన్న, బషీరోద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, డిప్యూటీ ఈఈలు బాబు రెడ్డి, మారుతి, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సుద్ద ముక్కపై విశ్వేశ్వరయ్య ప్రతిమ



**కోదాడ, (సింగిడి):** కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వేగ్గలం నరేష్‌చారి మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఇంజినీర్స్ డే సందర్భంగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రతిమను సుద్ద ముక్కపై సూక్ష్మంగా చెక్కారు. అతి చిన్న సుద్ద ముక్కపై విశ్వేశ్వరయ్య ముఖచిత్రాన్ని ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంజినీరింగ్ రంగానికి విశేష సేవలందించిన విశ్వేశ్వరయ్యకు తన సూక్ష్మ కళ ద్వారా నివాళులర్పించినట్లు నరేష్‌చారి తెలిపారు. ఆయన కళాఖండాన్ని చూసిన పలువురు అభినందించారు.

## క్రీడాకారులకు చేయూత.. 10 మందికి స్పోర్ట్స్ దుస్తులు



**కోదాడ, (సింగిడి):** కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న 10 మంది విద్యార్థులకు కబడ్డీ క్రీడ కోసం రూ. 7 వేల విలువైన స్పోర్ట్స్ దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాప కురాలు శ్రీలక్ష్మి ఆర్థిక సహకారంతో ప్రిన్సిపల్ డాక్టర్ హదసారాణి చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు అందించారు. ఈ నెల 17, 18 తేదీల్లో యూనివర్సిటీలో జరిగే అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల్లో కళాశాల జట్టు పాల్గొననుందని తెలి పారు. క్రీడాకారు లకు దుస్తులు ఎంతో ఉపయోగపడతాయని ప్రిన్సిపల్, పీడీ ఫ్రాన్సిస్ అన్నారు. విద్యార్థు లను ప్రోత్సహించేందుకు సహకరించిన శ్రీలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బి. సైదిరెడ్డి, విద్యార్థులు నాగరాజు, అజిత్, అనిల్, గురుమూర్తి, శ్రీచరణ్, సాయిపవన్, షబ్బీర్, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**కలెక్టర్ కె.హరిత**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):** జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు, బాలలను లైంగిక నేరాల నుంచి రక్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, రెవెన్యూ, శిశు సంక్షేమ, వైద్యారోగ్య, విద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆమె సమీక్ష నిర్వహించారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కిశోర బాలికల సాధికారత కార్యక్రమాలను సమర్థంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బాలలపై లైంగిక వేధింపులు, దాడులకు పాల్పడటం, అశ్లీల చిత్రాల కోసం పిల్లలను వినియోగించడం వంటి నేరాలకు పాల్పడే వారిని గుర్తించి, పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి సర్పంచ్‌లు, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**పోషణ మాసంపై సమీక్ష**

'మన అంగన్‌వాడీ–మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా పోషణ మాసం నిర్వహణపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ నెల 9 నుంచి అక్టోబరు 8 వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో 9వ పోషణ మాసం కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. మూడేళ్లలోపు పిల్లలందరూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పప్పులు, ఆకుకూరలు, చిరుధాన్యాలతో కూడిన అనుబంధ పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం పోషణ మాసానికి సంబంధించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా విద్యాధికారి సచ్చిదానందచారి, డీసీపీవో మహేష్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి రాందాస్, సీడీపీవోలు, సఖి–బాలల రక్షణ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**మట్టి గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపనతో పర్యావరణహితంగా వేడుకలు**



**కరీంనగర్, (సింగిడి):** అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్‌తో పాటు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రాంగణాల్లో గణేష్ ప్రతిష్ఠాపన, కలశ స్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ వి. వనజ నరేందర్ రెడ్డితో కలిసి ఉత్సవాల తొలిరోజు పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, వినాయక చవితి హిందువుల ముఖ్యమైన పండుగల్లో ఒకటని, ఏ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా విఘ్నేశ్వరుడిని పూజించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి సకల శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు. విదేశాల్లోనూ వినాయక చవితిని ఘనంగా నిర్వహించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు గొప్ప ప్రతీక అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భగత్‌నగర్, వావిలాలపల్లి, మంకమ్మతోట, సీతారాంపూర్, కొత్తపల్లిలోని విద్యాసంస్థల్లో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణహితంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు ప్రత్యేక పూజల అనంతరం విశేష హారతి నిర్వహించారు. ఆయా ప్రాంగణాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సఖి సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద ఉన్న సఖి (వన్ స్టాప్) సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్‌లోని షెల్టర్ గది, కౌన్సిలింగ్ గది, మీటింగ్ హాల్‌తో పాటు పై అంతస్తులో నిర్వహిస్తున్న షీ టీం విభాగాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి (డీ డబ్ల్యు ఓ) రాజేందర్ గౌడ్‌తో కలిసి సఖి సెంటర్ సిబ్బందితో మాట్లాడి కేంద్రం నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లోని హాజరు రిజిస్టర్, వివిధ రికార్డులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు సఖి సెంటర్ ద్వారా ఎంతమంది బాధితులకు సేవలు అందించారనే వివరాలతో పాటు, గత నెల రోజులుగా ఎంతమంది బాధితులు సెంటర్‌ను ఆశ్రయించారనే సమా చారాన్ని అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌కు ఎక్కువగా ఎలాంటి కేసులు వస్తున్నాయని, బాల్య వివాహాలకు సంబంధించిన కేసులు ఎన్ని నమోదయ్యాయని కలెక్టర్ ప్రశ్నించగా, వివాహాల సీజన్‌లో బాల్య వివాహాలకు సంబంధించిన కేసులు ఎక్కువగా వస్తుంటాయని సెంటర్ బాధ్యురాలు క్రాంతిరేఖ వివరించారు. సఖి సెంటర్‌లో నమోదైన గృహ హింస, లైంగిక దాడులు, వరకట్న వేధింపులు, పోక్సో, అదృశ్యం, అపహరణ, మోసం, ప్రేమ వివాహాలు, ఆశ్రయం కల్పించిన కేసులు, కౌన్సిలింగ్, వైద్య సేవలు, ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులకు సం బంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బాధితులకు సఖి సెంటర్‌లోనే భోజనం అందించేలా కిచెన్ గదిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే సెంటర్ పై అంతస్తులో నిర్వహిస్తున్న షీ టీం విభాగాన్ని ఇతర అనువైన ప్రదేశానికి తరలించే అంశంపై డీ డబ్ల్యు ఓ తో చర్చించారు. కోస్గి ప్రాంతం నుంచి వచ్చే బాధితులకు నారాయణపేట కంటే మహబూబ్‌నగర్‌కు చేరుకోవడం సులభంగా ఉంటుందని పేర్కొన్న కలెక్టర్, మహబూబ్‌నగర్ సఖి సెంటర్ నిర్వాహకులతో మాట్లాడి కోస్గి ప్రాంతానికి చెందిన బాధితులకు అక్కడే అవ సరమైన ఆశ్రయం, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డీ డబ్ల్యు ఓ కు సూచించారు. అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ)కి సంబంధిం చిన కేసుల సంఖ్య, గత రెండు నెలల్లో నమోదైన కేసుల పూర్తి వివరాలను తనకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సఖి సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాధితులకు అవసరమైన సేవలు సత్వరమే అందేలా సఖి సెంటర్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా తాగునీటి ట్యాంకుల పరిశుభ్రత




**కల్వకుర్తి, (సింగిడి):** ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ జలధార కార్యక్రమం కొనసాగు తోంది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం తో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెల్దండ మండలం ఘనుగుట్ట తండా గ్రామంలో తాగునీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రపరిచారు. రెండవ విడతలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో తాగునీటి ట్యాంకుల్లో పేరుకుపోయిన మురికి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి ట్యాంకులను శుభ్రం చేశారు. దీంతో గ్రామ ప్రజలకు మరింత పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు తాగునీటి నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా స్వచ్ఛ జలధార కార్యక్రమాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో దశలవారీగా కొనసాగించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఘనుగుట్ట తండా గ్రామ సర్పంచ్ మౌనిక లచ్చిరాం, ఉప సర్పంచ్ బూరి, ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు తరుణ్, రమేష్, వార్డు సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో సత్తా చాటిన విద్యార్థినికి సహాయం అందజేసిన కానుగుల జోగయ్య



**కల్వకుర్తి (సింగిడి):** నీట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వైద్య విద్య సీటు సాధించిన వెల్దండ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని గుడ్డేటి సరితను బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య ఘనంగా సన్మానించారు. వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుడ్డేటి శేఖర్, అలివేలు దంపతుల కుమార్తె గుడ్డేటి సరిత నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించడం పట్ల జోగయ్య అభినందనలు తెలిపారు. విద్యార్థినిని శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కానుగుల జోగయ్య మాట్లాడుతూ, గుడ్డేటి సరితను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదివితే ఉన్నత విజయాలు సాధించవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి వైద్య, ఇంజినీరింగ్ తదితర ఉన్నత విద్యా రంగాల్లో రాణించాలని సూచించారు. వైద్య విద్యను కొనసాగించేందుకు సరితకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేస్తామని జోగయ్య తెలిపారు. అందులో భాగంగా పై చదువుల కోసం రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ సర్పంచ్ గుడ్డేటి ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, వార్డు నెంబర్ శేఖర్, మాజీ వార్డు సభ్యులు నారాయణరెడ్డి, సీనియర్ జంగా చారి, ఈదులపల్లి జగన్, జోగు రవికుమార్, వెంకటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రాజ్ కాటన్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిన్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్**



**వెల్దుర్తి, (సింగిడి):** గురువారం నాడు నేడు మేడ్చల్ పట్టణంలో వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన "రామ్ రాజ్ కాటన్ షాపింగ్ మాల్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి గార్లు పాల్గొనారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్వరూప నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు అందుబాటులోకి రావడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, స్థానికులు తదితరులు పాల్గొనారు..





# నాబార్డ్ నిధులతో వరి విత్తనోత్పత్తి క్షేత్రాల పరిశీలన

**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** నాబార్డ్ నిధులతో చేపట్టిన వరి విత్తనోత్పత్తి కార్యక్ర మంలో భాగంగా తీలేర్ నర్వ మండలాల్లోని విత్తనో త్పత్తి వరి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి ఆర్ వి కె), నారాయణపేట శాస్త్రవేత్త సమన్వయ కర్త డా. ఈటెల సత్యనారాయణ పరిశీలిం చారు. ఈ సందర్భంగా వరి పంటలు ప్రస్తుతం చురుకైన పిలకల దశ లో ఉన్నట్లు గుర్తించారు. పంటల స్థితిగతులను పరిశీలించిన అనంతరం రైతులకు ఎరువుల వినియోగం, సమతుల్య పోషక యాజమాన్యం, తెగుళ్లు పురుగుల నివారణ చర్యలపై శాస్త్రీయ సూచనలు చేశారు. విత్తనోత్పత్తి క్షేత్రాల్లో పంటను ఆరోగ్యంగా నిర్వహిస్తూ, నాణ్యమైన విత్తనోత్పత్తికి అవసరమైన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. నాబార్డ్ సహకారంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన వరి విత్తనాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, స్థానికంగా విత్తనోత్పత్తిని ప్రోత్సహించేందుకు టి ఆర్ వి కె కృషి చేస్తోందని డా. ఈటెల సత్యనారాయణ తెలిపారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
16-9-2026

## భక్తుడు మర్చిపోయిన
# వస్తువులు అప్పగింత

### నిజాయతీ చాటుకున్న టీటీడీ సిబ్బంది

**అమరావతి,(సింగిడి):** తిరుమల కొండపై విధులు నిర్వర్తించే టీటీడీ సిబ్బంది మరోసారి తమ నిజాయతీని, అప్రమత్తతను చాటుకున్నారు. ఓ భక్తుడు పొరపాటున మర్చిపోయిన సుమారు రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉన్న బ్యాగును విజిలెన్స్ సిబ్బంది సురక్షితంగా అతనికి అప్పగించారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం తిరుమల మార్గంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తమిళనాడుకు చెందిన పి. కార్తికేయన్ అనే భక్తుడు తన కుటుంబంతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరారు. సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో అలిపిరి తనిఖీ కేంద్రం (చెప్పా యింట్) వద్ద తనిఖీల అనంతరం, ఆయన తన బ్యాగును అక్కడే మర్చిపోయి తిరుమలకు వెళ్లిపోయారు. విధి నిర్వహణలో ఉన్న విజిలెన్స్ సిబ్బంది అక్కడ పడి ఉన్న బ్యాగును గుర్తించారు. దాన్ని పరిశీలించగా, అందులో విలువైన బంగారు ఆభరణాలతో పాటు కొంత నగదు ఉన్నట్లు గమనించారు. వెంటనే బ్యాగులో లభించిన వివరాల ఆధారంగా భక్తుడు కార్తికేయన్‌ను ఫోన్‌లో సంప్రదించారు. బ్యాగు తమ వద్ద సురక్షితంగా ఉందని, తిరిగి వచ్చి తీసుకువెళ్లాలని సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కార్తికేయన్ వెంటనే తనిఖీ కేంద్రానికి చేరుకున్నారు. అధికారులు బ్యాగులోని వస్తువుల గురించి అడగగా, ఆయన అన్నింటినీ సరిగ్గా వివరించారు. ఆయన చెప్పిన వివరాలు సరిపోలడంతో, సిబ్బంది బ్యాగును అతనికి అందజేశారు. బ్యాగులో రూ.10,900 నగదు, రెండు గాజులు, ఒక బంగారు గొలుసు, రెండు బంగారు ఉంగరాలు ఉన్నాయని టీటీడీ సెక్టార్-5 ఏవీఎస్వో రమేశ్ తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. తన విలువైన వస్తువులు తిరిగి దొరకడంతో భక్తుడు కార్తికేయన్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇంతటి అప్రమత్తత, నిజాయతీతో వ్యవహరించి తన బ్యాగును భద్రంగా అప్పగించిన టీటీడీ విజిలెన్స్ అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీకి రాజీనామా చేసిన బొత్స మేనల్లుడు

**అమరావతి, (సింగిడి):** వైసీపీలో కీలక పరిణామం చోటుచేసు కుంది. పార్టీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు, విజయనగరం జిల్లా వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను వైసీపీ అధినేత జగన్ కు పంపించారు. ఈ పరిణామం ఉత్తరాంధ్ర వైసీపీ శ్రేణులకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. మజ్జి శ్రీనివాసరావు తన రాజీనామా లేఖలో పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు, తాను నిర్వహిస్తున్న విజయనగరం జిల్లా అధ్యక్ష పదవి, భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి కూడా వైదొలగుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బొత్స కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా, జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించే చిన్న శ్రీను అకస్మాత్తుగా ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బొత్స సత్యనారాయణ కుటుంబానికి ఉత్తరాంధ్రలో గట్టి పట్టుంది. అలాంటి కీలక నేత మేనల్లుడే పార్టీని వీడటం వైసీపీకి తీవ్ర నష్టంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లాలో కీలకమైన జడ్పీ ఛైర్మన్ పదవిలో ఉంటూ, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న నేత రాజీనామా చేయడం వెనుక కారణాలపై పార్టీ వర్గాల్లో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే, తన రాజీనామాకు గల కారణాలను చిన్న శ్రీను ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఆయన భవిష్యత్ కార్యాచరణ ఏమిటనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కిలో ఉల్లిగడ్డలు 32 రూపాయలే

**సామాన్యులకు ఊరట కల్పించేలా చర్యలు**
**వచ్చే వారం నుంచి రైతు బజార్లలో లభ్యం**
**ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



**అమరావతి, (సింగిడి):** ఆంధ్రప్రదేశ్‌లో నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న సామా న్య ప్రజలకు కూటమి ప్రభుత్వం ఊరట కల్పించే దిశగా కీలక నిర్ణయం తీసుకుం ది. వంటింటి భారాన్ని తగ్గించే లక్ష్యంతో, కిలో ఉల్లిపాయలను కేవలం రూ.32కే రాయితీపై అందించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం సోషల్ మీడియా ద్వారా వివరాలు వెల్లడించారు. వచ్చే వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లు, ప్రత్యేక మొబైల్ కౌంటర్ల ద్వారా ఈ రాయితీ ఉల్లిపాయల విక్రయాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఉల్లితో పాటు, చౌకధరల దుకాణాల (రేషన్ డిపోలు) ద్వారా రాయితీపై కంది పప్పు, పామాయిల్ కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్ ధరలతో పోలిస్తే దాదాపు 30 శాతం తక్కువ ధరకే నాణ్యమైన సరుకులను ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభు త్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

### జగన్ నాతో నీతులు చెప్పించుకునే
## స్థాయికి దిగజారారు: దస్తగిరి

**అమరావతి,(సింగిడి):** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి అమరావతికి వచ్చారు. తనను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు దస్తగిరి దంపతులు అమరావతికి వచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తనను చంపేస్తానని బెదిరించిన అధికారులే ఇప్పటికీ ఇబ్బంది పెడుతున్నా రంటూ దస్తగిరి వ్యాఖ్యానించారు. జగన్ తనతో కూడా నీతులు చెప్పించుకునే స్థాయికి దిగ జారారంటూ దుయ్యబట్టారు. రాష్ట్రం గురించి మాట్లాడే ముందు సొంత బాబాయ్ కూతురికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివేకా కేసులో వాస్తవాలు, మనీలాండరింగ్‌పై సీఎంకు వివరాలు అందిస్తానని దస్తగిరి తెలిపారు. సిద్దార్థ్ లూథ్రా వద్ద తాను వకాలత్ తీసుకున్నట్టు నిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధమని.. నిరూపించలేకపోతే జగన్ రాజకీయాలు వదులుకుంటారా అంటూ సవాల్ విసిరారు. వివేకా కేసులో జగన్, భారతి దర్యాప్తు సంస్థలకు సహకరించాలని దస్తగిరి కోరారు.

**పులివెందులలో మాకు ప్రాణభయం ఉంది: షేక్ షభానా**

బాబాయ్‌కి, సునీతమ్మకు, దస్తగిరికి న్యాయం చేయాలని చంద్రబాబును కోరుతున్నామని దస్తగిరి భార్య షేక్ షభానా అన్నారు. సీఎంను కలిసి తమ గోడు చెప్పుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. పులివెందులకు వెళ్లాలంటే భయంగా ఉందని.. అక్కడ ప్రాణభయం ఉందన్నారు. ఉన్న కేసుల గురించి కాకుండా.. వివేకా కేసులో న్యాయం చేయాలని షేక్ షభానా విజ్ఞప్తి చేశారు.

# బాబు అపాయింట్‌మెంట్ కోరిన దస్తగిరి



**అమరావతి, (సింగిడి):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరి, ముఖ్య మంత్రి చంద్రబాబును కలిసేందుకు మంగళవారం అమరావతికి చేరుకున్నాడు. గత ప్రభుత్వంలో తనను వేధించిన అధి కారులే ఇప్పటికీ ఇబ్బందులకు గురిచే స్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎంకు ఒక వినతిపత్రం సమర్పిం చేందుకు అమరావతి వచ్చినట్లు వెల్లడించా డు. తన భార్య షేక్ షబానాతో కలిసి వచ్చిన దస్తగిరి, సీఎం అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూ స్తున్నట్లు మీడియాకు తెలిపాడు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శ లు గుప్పించాడు. ఇప్పుడు జగన్ కు తాను నైతిక విలువలు చెప్పాల్సి వస్తోందని, జగన్ ఆ స్థాయికి దిగజారారని ఎద్దేవా చేశాడు. రాష్ట్రం గురించి మాట్లాడే ముందు, బాబాయి కూతురికి న్యాయం చేయాలని హితవు పలికాడు. తాను న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా నుంచి వకాల్తా తీసుకున్నట్లు నిరూపిస్తే జైలుకు వెళ్లడానికి సిద్ధమని, ఒకవేళ నిరూపించలేకపోతే జగన్ రాజకీయాల నుంచి తప్పుకుంటారా? అని సవాల్ విసిరాడు. వివేకా హత్య కేసులో జగన్, ఆయన భార్య భారతి విచారణ సంస్థలకు పూర్తిగా సహకరించాలని దస్తగిరి డిమాండ్ చేశాడు. అంతేకాకుండా, వివేకా హత్య కేసు, సంబంధిత మనీలాండరింగ్ వ్యవహారాలపై తన వద్ద ఉన్న కీలక వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తానని దస్తగిరి స్పష్టం చేశాడు. "గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నన్ను చంపేస్తామని బెదిరించిన అధికారులే ఇప్పటికీ నా వెంటపడుతున్నారు. వారి వేధింపులు భరించలేకపోతున్నాం. అందుకే మా గోడును సీఎంతో చెప్పుకోవడానికి వచ్చాం" అని దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశాడు. దస్తగిరి భార్య షబానా మాట్లాడు తూ, తాము పులివెందులకు వెళ్లాలంటేనే భయంగా ఉందని కన్నీటిపర్యంతమైంది. తమ కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, న్యాయం పొందాలనే ఆశతో అమరావతికి వచ్చామని ఆమె తెలిపింది. సీఎంను కలిసేందుకు అనుమతి ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేసింది.


# డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం చేస్తున్నది

### పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్




**అమరావతి, (సింగిడి):** టీడీ పీ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వ హిం చిన డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తు న్నది 100 శాతం దుష్ప్రచారమేనని పెనమ లూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తీవ్రంగా విమ ర్శించారు. కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందు కే వైసీపీ ఈ తరహా డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపిందని ఆయన ఆరోపించారు. మం గళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో మంగళవారం ఆయన మీడియా సమావే శంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ కాలువ నుంచి నీటిని విడుదల చేయడంతో రాయలసీమ, ఉత్త రాంధ్ర ప్రాంతాల్లో తమ ఓటు బ్యాంకుకు నష్టం జరుగుతుందనే భయం వైసీపీని వెంటాడుతోందని బోడే ప్రసాద్ అన్నారు. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే కార్య క్రమాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ భుజాని కెత్తుకున్నారని విమర్శించారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై కూడా అక్రమాలు జరిగాయం టూ ఒక పత్రికను అడ్డుపెట్టుకుని విష ప్రచారం చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన నియోజకవర్గంలోని ఇద్దరు అక్కాచెల్లెళ్ల ఉదంతాన్ని ఆయన ఉదహరించారు. సొంత ఇల్లు కూడా లేక అద్దె ఇంట్లో ఉంటున్న ఆ యువతులు కష్టపడి చదివి డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారని, వారిలో ఒకరు 2019లో కేవలం ఒక్క మార్కు తేడాతో ఉద్యోగం కోల్పోయారని తెలిపారు. ఐదేళ్ల తర్వాత వారి కల నెరవేరితే, వారి మెరిట్‌ను కూడా ప్రశ్నిస్తూ వైసీపీ నేతలు అవమానించడం బాధాకరమన్నారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు గతంలో యువత జీవితాలతో ఆడుకున్నారని ఆరోపించారు. గతంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో చేసిన తరహాలోనే ఇప్పుడు డీఎస్సీ అభ్యరులపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వేలాది మంది యువత సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. యువత తిరగబడితే దాని ప్రభావం ఎలా ఉంటుందో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి తెలుస్తుందని అన్నారు. డీఎస్సీపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి వెళ్లి తిప్పికొడతామని బోడే ప్రసాద్ స్పష్టం చేశారు.

## అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో
# పర్యటించనున్న సీఎం చంద్రబాబు నాయుడు..?



**అమలాపురం, (సింగిడి):** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం నాడు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు పర్యటించ నున్నారు. ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరి ఉదయం 10:30 గంటలకు కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇరుసుమండకు చేరుకోనున్నారు. అనం తరం మాచవరం గ్రామం జయంతినగర్‌కి చేరుకుని.. 10.55 గంటల నుంచి 11.35 గంటల వరకు రైతులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించనున్నారు. అనం తరం 11:40 గంటలకు పండువారి పేట గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:55 గంటల వరకు అక్కడ జరిగే గ్రామసభలో పాల్గొంటారు. ఈ సందర్భం గా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో అర్హు లైన రైతులు, లబ్ధిదారులకు పట్టాదారు పాస్ పుస్తకాలను చంద్రబాబు పంపిణీ చేయను న్నారు. ఆ తర్వాత బుడుంగపేటకు వెళ్లి మధ్యాహ్నం 3:15 గంటల నుంచి సాయం త్రం 4:45 గంటల వరకు టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ఇరుసుమండ నుంచి బయలుదేరి సాయంత్రం 5:40 గంటలకు ఉండవల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

## యూట్యూబర్ జోసెఫ్ రావణ్‌కు షాక్..

### రిమాండ్ పొడిగించిన గన్నవరం కోర్టు..

**కృష్ణా జిల్లా, (సింగిడి):** చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కేసులో అరెస్టయిన యూట్యూబర్ బచ్చలకూరి రావణ్‌కు గన్నవరం కోర్టు మరోసారి షాక్ ఇచ్చింది. ఆయన రిమాండ్‌ను ఈ నెల 22 వరకు పొడిగించింది. ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న రావణ్‌ను విచారణ నిమిత్తం గన్నవరం కోర్టుకు పోలీసులు తరలించారు. విచారణ అనంతరం రిమాండ్‌ను పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కాగా, మావోయిస్టు భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలపై జులై 5న రావణ్‌పై కేసు నమోదైంది. ఆ మరుసటి రోజే కోర్టులో హాజరుపర్చగా.. 14 రోజుల రిమాండ్ విధించింది. ఆ తర్వాత ఆయనను నెల్లూరు జైలుకు తరలించారు. అప్పటి నుంచి రావణ్‌కు కోర్టు పలుమార్లు రిమాండ్ విధిస్తూ వస్తోంది. దీంతో ఆయన జైలులోనే ఉంటున్నారు. తాజా గా మరోసారి విచారించిన న్యాయస్థా నం.. కేసు తీవ్రత దృష్ట్యా రిమాండ్‌ను పొడిగించింది.

**రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు..**

రావణ్ కేసుకు సంబంధించి పోలీసులు దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణ సందర్భంగా మావోయిస్టు నేత హిడ్మాను కీర్తిస్తూ రావణ్ చేసిన ప్రసంగాల వీడియోలను పోలీసు లు గుర్తించారు. రావణ్ తన యూట్యూబ్ ఛానల్ ద్వారా సాయుధ తిరుగుబాటును ప్రేరేపించేలా మాట్లాడారని రిమాండ్ రిపోర్టులో వారు ఆరోపించారు. ప్రభుత్వ వ్యవస్థలను కూల్చివే యాలనేలా ప్రసంగించినట్లు తెలిపారు. వాక్ స్వాతంత్ర్యం ముసుగులో యువతలో తీవ్రవాద ఆలోచనలను చొప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

### భోగాపురం ఎయిర్‌పోర్ట్
## తరహాలో విజయవాడ
## విమానాశ్రయం: కేంద్ర మంత్రి

**అమరావతి,(సింగిడి):** తెలుగు సంస్కృతీ సంప్రదా యాలు ఉట్టిపడేలా విజయవాడ అంతర్జాతీయ విమా నాశ్ర య ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణం జరుగు తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ రోజు(మంగళవారం) విజయవాడ ఎయిర్‌పో ర్టును ఆయన సందర్శించారు. విమానాశ్రయంలో జరుగు తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణ పనులను పరిశీలిం చారు. అధికారులు నిర్మాణ పనుల ప్రగతిని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడ అంతర్జా తీయ విమానాశ్రయ పనులు త్వరగా పూర్తిచేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. గతంలో కాంట్రాక్టర్ కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిందని, ఇప్పుడు కొత్త కాంట్రాక్టర్‌ను ఏర్పాటుచేసి పనులను వేగవంతం చేస్తున్నామని వివరించారు. ఎన్నో సమస్యలు ఎదురైనా వాటిని అధిగమించి పనులను కొనసాగిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ తరహాలో కల్చరల్ ఎలిమెంట్స్‌కు ప్రాధాన్యమిస్తున్నామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తెలుగు ప్రజల సంస్కృతితో అనుసంధాన మయ్యేలా, కృష్ణానది, దుర్గమ్మ ఆలయ ప్రత్యేకతలను ప్రతిబింబించేలా టెర్మినల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరూ గర్వపడేలా విజయవాడ ఎయిర్‌పోర్ట్‌ను తీర్చిదిద్దుతామన్నారు.

# డీఎస్సీలో అక్రమాలు జరిగాయి

**లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి**
**వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్**



**అమరావతి,(సింగిడి):** ఆంధ్ర ప్ర దేశ్ డీఎస్సీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని, దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. విజిలెన్స్ విచారణ జరుగుతోందని అధికారులు చెప్పారని... దీని అర్థం డీఎస్సీలో అక్రమాలు జరిగాయని చెప్పడమే అని అన్నారు. విజిలెన్స్ పేరుతో కాలయాపన చేయకుండా ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీసేందుకు సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కోటా కింద కేటాయించిన 382 ఉద్యోగాలను ఎవరికి ఇచ్చారో పూర్తి వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని, నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని మార్గాని భరత్ నిలదీశారు. జూడో అసోసియేషన్ ఛైర్మన్‌గా ఉన్న లోకేశ్ తోడల్లుడు శ్రీభరత్ పైనా ఆరో పణలు చేస్తూ... పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ అక్రమాలు జరిగాయని విమర్శించారు. అసెం బ్లీని, ప్రజలను పచ్చి అబద్ధాలతో తప్పుదోవ పట్టించిన లోకేశ్ కి జగన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. "లోకేశ్ ఎమ్మెల్యే కాకముందే నేను ఎంపీగా గెలిచాను. డీఎస్సీ అక్రమాలపై లోకేశ్ తో ఎక్కడైనా చర్చకు నేను సిద్ధం. కరకట్ట నివాసమైనా, హైదరాబాద్ ఇల్లయినా తేదీ, సమయం ఆయనే ప్రకటించాలి" అని బహిరంగ సవాల్ విసిరారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం
# టీడీపీలో చేరా: శ్రీనివాసరావు





**అమరావతి, (సింగిడి):**
తెలుగుదేశం పార్టీలో వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేరారు. మజ్జి శ్రీనివాసరావుతో పాటు ఆయన కుమార్తె సిరి సహస్ర పసుపు కండువా కప్పుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో వారు టీడీపీలో చేరారు. ఇప్పటికే వైసీపీకి, విజయనగరం జిల్లా అధ్యక్ష పదవితో పాటు.. భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త పదవికి చిన్న శ్రీను రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాస రావు మీడియాతో మాట్లాడారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీలో తాను, తన కూతురు చేరినట్లు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమం తనను ఆకర్షించడంతో తెలుగుదేశం పార్టీలో చేరానని వెల్లడించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తాను భాగస్వామిని కావాలనే ఆశయంతో టీడీపీలో జాయిన్ అ-య్యానని వివరించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో ఈ రాష్ట్రం మరింత ముందుకు వెళ్తుందని భావిస్తున్నానని చెప్పారు. విజయనగరం జిల్లాలో అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలనే టీడీపీలో చేరుతున్నానని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

### మెగా డీఎస్సీపై వైఎస్ జగన్, వైసీపీది
# దిగజారుడు రాజకీయం

### బొండా ఉమామహేశ్వరరావు..



**అమరావతి,(సింగిడి):**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి వచ్చిన పేరు, ప్రతిష్ఠలను తట్టుకోలేక వైసీపీ స్వార్థ రాజకీయాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు. డీఎస్సీ అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. 16,400 మంది డీఎస్సీ యువత భవిష్యత్తుతో వైసీపీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని బొండా ఉమ ఆరోపించారు. పచ్చ కామెర్లు ఉన్న వారికి ఊరంతా పచ్చగా కనిపించినట్లు జగన్ వైఖరి ఉందంటూ ఎమ్మెల్యే బొండా ఉమ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఏపీ హైకోర్టు సైతం వ్యాఖ్యానించిందని చెప్పుకొచ్చారు. నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను అవినీతికి తెరలేపుతూ ఇష్టారీతిన అమ్ముకున్నారని గత ప్రభుత్వంపై ఆయన ఆరోపణలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చిన జగన్.. ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్కసారైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా? అని సూటిగా ప్రశ్నించారు. అలాగే, గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించారా? అని నిలదీశారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు కాపలాగా పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని బొండా ఉమ విమర్శించారు. ఇప్పుడు నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకెళ్తుంటే.. వైసీపీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తోందని నిప్పులు చెరిగారు. ఏపీ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి వారు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే ఉమా హెచ్చరించారు.

## హస్తకళలను గ్లోబల్ మార్కెట్లకు
## అనుసంధానించేలా చర్యలు: పవన్ కల్యాణ్



**అమరావతి,(సింగిడి):** హస్తకళాకారుల అభివృద్ధికి కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యా నించారు. క్లస్టర్ల వారీగా కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు వేగంగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం సీతంపేటలో సవర కళాకారుల సెంటర్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. వీబీ జీ రామ్ జీ నిధులతో సవర కళాకారుల సెంటర్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మదన పల్లి, అనంతపురం, పెడనల్లో సెంటర్ల కోసం స్థలాల గుర్తింపు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. త్వరలో అక్కడ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఉదయగిరి కమ్యూనిటీ సెంటర్ అభివృద్ధికి రూ.12 లక్షలు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఉదయగిరి కమ్యూనిటీ సెంటర్‌కు మరమ్మతులు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఏటికొప్పాక ఆరోగ్య కేంద్రం పనులు పునఃప్రారంభిస్తామని చెప్పారు. హస్తకళాకారుల సంక్షేమానికి మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టిసారించామని అన్నారు. హస్తకళా ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశామని తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కళాకారుడి వివరాలు, శ్రమకు సంబంధించిన సమాచారం అందిస్తామని అన్నారు. హస్తకళలను గ్లోబల్ మార్కెట్లకు అనుసంధానించేలా చర్యలు చేపడుతున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా హస్తకళాకారులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆరు ఉచిత నేత్ర వైద్య శిబిరాల్లో 1,708 మందికి పరీక్షలు చేసినట్లు వెల్లడించారు. సుమారు 93 మందికి ఉచితంగా శుక్లాల ఆపరేషన్లు చేసినట్లు చెప్పారు. 1,253 మందికి పైగా ఉచిత కళ్లద్దాల పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు. హస్తకళాకారులు పస్తులు ఉండకూడదని.. పనికి ఆటంకం కలగకూడదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సోషల్ మీడియాను యాక్టివ్ గా వాడాలి టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం**



**అమరావతి,(సింగిడి):** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంతమంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నతోనే సాంకేతి కతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. "సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసు కోవద్దు. దీనిపై చాలా సీరియస్‌గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు. ప్రతిపక్షాల తీరుపై లోకేశ్ తీవ్రంగా స్పందిం చారు. ప్రతిపక్షం పని కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమేనని, వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు తమ నాయకుడు 'జగన్ మావిగన' అంటే గుడ్డిగా సమర్థిస్తున్నారని, కానీ టీడీపీ అలా కాకుండా వాస్తవాలతో ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
16-9-2026

## పవర్ బోర్ కు మరమ్మతులు చేయించాలని వినతి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**మల్కాజిగిరి, (సింగిడి):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి, హనుమాన్ వ్యాయామశాల వద్ద గత వారం రోజులు గా పవర్ బోర్ పనిచేయకపోవడం వల్ల వాటర్ వర్క్స్ డీ.జీ.ఎం బ్రహ్మ రెడ్డి కి తెలపడం తో వారి సిబ్బంది తో మరమత్తులు చేయిస్తుండగా బోర్ మోటార్ మధ్యలో ఇర్రుకపోవడం జరిగింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో సైనిక్ పురి లోని జీ ఎం సునీల్ ని కలిసి బోర్ మోటార్ ని త్వరగా మరమ్మతులు చేయించి కాలనీవాసులకు నీటి బోరును అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ వినతి పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ బోరు సమస్యని జీ ఎం ద్రుష్టి కి తీసుకెళ్లగా, జీ ఎం సానుకూలంగా స్పందించి అతి త్వరలో బోరు ను అందుబాటు లోకి తెస్తామని తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు బాబయ్య గౌడ్, పండు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా రొట్టెల ధరణ్ కుమార్



**మల్కాజిగిరి, (సింగిడి):** కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రొట్టెల ధరణ్ కుమార్ నియమితులయ్యారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చెన్నయ్య ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ధరణ్ మాట్లాడుతూ తననునమ్మి అధ్యక్షుడుగా నియమించడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ, సామాజిక వర్గాల బలోపేతం కోసం పార్టీ పిలుపు ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సూచ నలతో ముందుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, కాం గ్రెస్ మల్కాజి గిరి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కె. శ్రీనివాస్, కాంగ్రెస్ మల్కాజిగిరి మీడియా కన్వీనర్ గుండె నిరంజన్, సత్యనారాయణ, జివిన్వి సతీష్ కుమార్, పిట్టల శ్రీని వాస్, పిట్టల నాగరాజు, కపిలేశ్వర్, యూసుఫ్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లిలో పోచమ్మ బోనాల వేడుకలు



**కల్వకుర్తి (సింగిడి):** చారకొండ మండలం జూపల్లి గ్రామంలో పోచమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో జూపల్లి గ్రామ సర్పంచ్ అనూష జగపతి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు రాములు యాదవ్, జూపల్లి భాస్కర్ రావు, యువ సేన అధ్యక్షుడు ఎండి సిరాజ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బోనాల వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## బోనాల పండుగ పోస్టర్ ఆవిష్కరణ చేసిన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి




**కల్వకుర్తి (సింగిడి):** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో గురువారం, శుక్రవారం నిర్వహించనున్న బోనాల పండుగకు సంబంధించిన పోస్టర్లను గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలోని పోచమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించు కోవాలని కోరారు. బోనాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాం త వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఈని సన్మానించిన 1104 యూనియన్ నాయకులు



**నారాయణ పేట ప్రతినిధి, (సింగిడి):** నారాయణ పేట జిల్లాలో నూతన డిఈ గా శ్రీనివాస్ బుధవారం భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక విద్యుత్ శాఖ 1104 యూనియన్ సర్కిల్, డివిజన్ నాయకులు శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో డిఈ శ్రీనివాస్ మాట్లాడుతూ నారాయణ పేట ప్రజలకు ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటానని, అలాగే అంతరాయం లేకుండా విద్యుత్ అందించటం లో సిబ్బంది తో కలిసి పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్ర మంలో 1104 సర్కిల్ అధ్యక్షుడు అధ్యక్షుడు పోలెమోని గోవింద్ రాజు, సెక్రటరీ మొగులప్ప, డివిజన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, సర్కిల్ వర్కింగ్ ప్రెసి డెంట్ నూనె రఘు , అడిషనల్ సెక్రటరీ రవీంద్ర చారి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయాక్ , డివిజన్ అడిషనల్ సెక్రటరీ మహేష్ గౌడ్, నజీర్ అహ్మద్, యాసిన్ పాషా, హర్షద్, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరలకే వైద్య పరీక్షలు అందించాలి : ఎమ్మెల్యే

### ఆమనగల్లులో కార్తికేయ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం..

**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు పట్టణంలో అత్యాధునిక పరికరాలతో మాజీ ఎంపిపి అన్నేపాక జంగయ్య కుమారుడు అన్నేపాక శేఖర్ ఏర్పాటు చేసిన కార్తికేయ డయాగ్నస్టిక్ సెంటర్ను బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి, నిర్వాహకులు తో కలిసి ప్రారంభిం చారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని నిర్వాహకులను కోరారు. ఇతర ప్రాంతాలకు



వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామని శేఖర్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికల ఆరోగ్య పోషణపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టరేట్లో 9వ పోషణ్ మహా పోస్టర్ ఆవిష్కరణ. మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ కలెక్టరేట్, (సింగిడి):** పోషకాహారం... ఆరోగ్యకరమైన భవిష్యత్తే పోషకాహార లక్ష్యమని గర్భిణీలు బాలింతలు, చిన్నారులు కిశోర బాలికల ఆరోగ్య పోషణకై ప్రత్యేక దృష్టి సారించామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపా రు. ప్రజల్లో పోషకాహారం ఆరోగ్యం పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవన విధానంపై విస్తృతమైన అవగాహన కల్పించాలని ఉద్దేశంతో 9వ పోషణ్ మహా కార్యక్రమాలను సెప్టెంబర్ 9వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవా రం ఐడిఓసి కాంప్లెక్స్ లో జిల్లా కలెక్టర్ తొమ్మిదవ పోషణ్ మహా



పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు జిల్లాలోని 793 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో వివిధ అవగాహన సామాజిక భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ముఖ్యంగా బాలింతలు చిన్నారులు కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు మహిళల ఆరోగ్య పోషణ పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పోషకా హార లోపం రక్తహీనత నివారణ బాలింతల ఆరోగ్యం చిన్నారుల ఎదుగుదల శిశువులకు సరైన పోషణ అనుబంధ ఆహారం వ్యక్తిగత పరిశుభ్రత పారిశుద్ధ్యం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పోషకాహారం ఆరోగ్యం ఆరోగ్యకరమైన భవిష్యత్తు అనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసే విధంగా సంబంధిత శాఖల సమన్వయంతో తొమ్మిదవ పోషణ మహా కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చనున్నట్లు తెలిపారు

## డిజేల శబ్దాన్ని అడ్డుకోవాలి

### నిబంధనలు ఉల్లంఘించే సౌండ్ సిస్టంలను జప్తు చేయాలి -టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా

**వనపర్తి ప్రతినిధి, (సింగిడి):** ఉత్సవాలు, ఊరేగింపుల పేరుతో మితిమీరిన శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న డీజే సౌండ్ సిస్టమ్‌లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ పాషా డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో డీజేల వినియోగం వల్ల శబ్ద కాలుష్యం పెరిగిపోతోం దని, ముఖ్యంగా రాత్రివేళల్లో అధిక శబ్దాల కారణంగా వృద్ధులు,




చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను ఉల్లంఘిస్తూ డీజేలు నిర్వహిస్తున్న వారి పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు అతిక్రమించి డీజే సౌండ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసే నిర్వాహకులపై కేసులు నమోదు చేయడంతో పాటు, ఆయా సౌండ్ సిస్టమ్‌లను వెంటనే జప్తు చేయాలని ఖాదర్ పాషా డిమాండ్ చేశారు. సంస్కృతి, సంప్రదాయాల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగించే స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించడం సమంజసం కాదన్నారు. ప్రజా ఆరోగ్యం, ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని మైక్ సెట్లు, సాంప్రదాయ వాయిద్యాల వినియోగాన్ని కూడా చట్టబద్ధమైన శబ్ద పరిమితులకు లోబడి అనుమతించాలని ఆయన సూచించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి శబ్ద కాలుష్యం పై కఠిన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఖాదర్ పాషా హెచ్చరించారు.

# కాంగ్రెస్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

### చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

**అమరచింత, (సింగిడి):** మక్తల్ నియోజ కవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజకీయ ప్రత్యర్థులపై విధానపరమైన విమర్శలు చేయడంలో అభ్యంతరం లేదని, అయితే వ్యక్తిగత దూషణలకు దిగడం, నాయకుల గౌరవాన్ని కించప రిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లా డుతూ.. చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ సమస్యలపై తన గళాన్ని వినిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి, ఎన్నికల హామీల అమలు వంటి అంశాలపై ప్రశ్నలు లేవనెత్తినప్పుడు వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాలకపక్షంపై ఉందన్నారు. అయితే సమస్యలపై సమాధానం ఇవ్వకుండా ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలకు



దిగడం రాజకీయ అసహనానికి నిదర్శనమని విమర్శించారు. హామీల అమలుపై సమాధానం చెప్పాలిప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలు, నియోజకవర్గ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రతిపక్షాలు ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియ అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజా సమ స్యలపై నిలదీసే గొంతులను అణచివేసే ప్రయత్నాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. వ్యక్తిగత విమర్శలతో అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేరని అన్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థులను విమర్శించేట ప్పుడు హుందాతనం, సంయమనం పాటించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. నాయకుల వ్యక్తి గత ప్రతిష్ఠను దెబ్బతీసే వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి మంచిది కాదని హితవు పలికారు. భిన్నాభి ప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యలు, విధానాలు, పాలనా వైఫల్యాలపైనే చర్చ జరగాలని వారు కోరారు.

చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు వెంటనే వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ నాయకుల తీరును ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. అవసరమైతే ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాటాలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ శంకరమ్మ బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ కోటేష్, మాజీ కౌన్సిలర్లు చెన్నయ్య, మంద్ల రామకృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, గోపాన్‌పేట్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు గోపాల్‌రెడ్డి, శేఖర్, కర్రె శ్రీను, రాజ్ కిరణ్, రవి, మాసుమ్, తోట రవి, సాదిక్, అశోక్, ఖజా, దావీద్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం

**రాజేంద్రనగర్, (సింగిడి):** రాజేంద్రనగర్ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి, జిల్లా మండల స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి దుర్గా కన్వెన్షన్ హాలులో ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. ఉపాధ్యా యులు సమాజానికి నిజమైన దిక్సూచి అని, వారికి సమాజంలో ఎనలేని గౌరవం ఉందని కొనియాడారు. విద్య అంటే తనకు ఎంతో ఇష్టమని, సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల కృషి అపారమైనదని చెప్పారు. అనంతరం జిల్లా మరియు మండల ఉత్తమ ఉపాధ్యా యులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంఈఓ శంకర్ రాథోడ్, జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, టీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, శ్రీనివాస్, సాగర్. ఎస్టీయూ మండల నాయకులు వెంకటయ్య, ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు జనార్దన్ చారి. తపాస్



అధ్యక్షుడు బాలకృష్ణ. ఉర్దూ మీడియం అసోసియేషన్ నాయకులు దస్తగిరి, ఖాలేద్. స్వీట్ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, మహేష్. ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రతినిధులు ప్రభాకర్ చారి, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బాబురావు. సుమారు 300 మంది మండల ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది భిక్షపతి, ముస్తఫా, రమేష్, శివరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డిసి లక్ష్మారెడ్డి





**రాజేంద్రనగర్ (సింగిడి)::** వినాయక నిమజ్జనోత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్కిల్ డిసి లక్ష్మారెడ్డి బుధవారం వివిధ చెరువులు, బేబీ పాండ్స్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. నెక్నాంపూర్ బేబీ పాండ్, కొత్త చెరువు, కోకాపేట జన్వాడ లేక్ ప్రాంతాలను సందర్శించిన ఆయన, నిమజ్జనం నిమిత్తం చేపడుతున్న పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. **నెక్నాంపూర్ బేబీ పాండ్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన బేబీ పాండ్‌లో నీటి మట్టం, క్రేన్ల అమరిక లైటింగ్ వ్యవస్థను పరిశీలించారు. **కొత్త చెరువు , కోకాపేట:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఘాట్ల వద్ద బారికేడింగ్, పారిశుధ్య నిర్వహణను వేగవంతం చేయాలని ఆదేశించారు. **జన్వాడ లేక్:** విగ్రహాల నిమజ్జనం సజావుగా సాగేందుకు అవసరమైన రక్షణ చర్యలు, ఈతగాళ్ల ఏర్పాటుపై అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా, తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని డిసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇ సంజయ్ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు విజ్ఞాన కేంద్రానికి భూమి పూజ

**నారాయణ పేట (సింగిడి):** నారాయణ పేట మండలం లింగంపల్లి గ్రామ శివారులో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక, ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, గ్రామ సర్పంచి భాగ్యతో కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యాన పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కుంభం శివ కుమార్ రెడ్డి, యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ డా. ఎం. యాకాద్రి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పాల్గొన్నారు.



### నూతన ఏసీపీ రవీందర్ రెడ్డికి

# ఘన సన్మానం

### పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించిన చిలుక ఉపేందర్ రెడ్డి



**ఎల్‌బీనగర్, (సింగిడి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎల్‌బీనగర్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగస్వామి గౌడ్, అక్బర్, దుబ్బాక శేఖర్, కిరణ్, మహమ్మద్, ఎల్లన్న, నబీ, సురేందర్, సుదర్శన్, షఫీ, శ్రీశైలం, పటేల్, రాజు, విప్లవ్, రఘునందన్, లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు అండగా పాపిశెట్టి రాము



**కల్వకుర్తి (సింగిడి):** వెల్దండ మండలం రాఘయపల్లి గ్రామానికి చెందిన సామ రాములు ప్రమాదవ శాత్తు గాయపడడం జరిగింది. గ్రామ ఉప సర్పంచ్ కొండల్ యాదవ్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రామన్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి భరోసాని కల్పించడం జరిగింది. ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్ బి లక్ష్మీపతి గ్రామస్తులు రాములు సామ ఈదన్న సామరాజు తదితరులు పాల్గొన్నారు

### రాజేంద్రనగర్ గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై

# అధికారుల పర్యవేక్షణ



**రాజేంద్రనగర్, (సింగిడి):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హనుమాన్ నగర్ పత్తికుంట వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను బుధవారం జీహెచ్ఎంసీ అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు సంయుక్తంగా పరిశీలించారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ నరేందర్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, డిఈ యాదయ్య తదితర అధికారులు నిమజ్జన ఘాట్ వద్ద జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్తికుంట వద్ద చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తయిన టెండర్ల పురోగతిని అధికారులు సమీక్షించారు. భక్తులకు, ఉత్సవ కమిటీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలు, రక్షణ చర్యలు, తాత్కాలిక రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ బ్రహ్మంకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు జి. బాబురావు, ఈ. వేణుగోపాల్ పలువురు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌పై ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు గందరగోళం

### సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆగ్రహం



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్ లకు ఉన్న చెక్ పవర్ విషయం లో తెలంగాణ ప్రభుత్వం తీసుకురావా లని భావిస్తున్న కొత్త నిబంధనలు సర్పంచులను మరింత ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉన్నాయని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గవినోళ్ల శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌ను రద్దు చేయకుండా, సర్పంచ్ సంతకం చేసిన తర్వాత వారం రోజుల్లోపు ఉప సర్పంచ్ తప్పనిసరిగా సంతకం చేయాలని, అలా చేయని పక్షంలో సర్పంచ్ జిల్లా కలెక్టర్ ద్వారా ప్రొసీడింగ్స్ తీసుకొని నిధులు డ్రా చేసుకునే విధానం తీసుకురావాలని ప్రభు త్వం యోచిస్తున్నట్లు తెలుస్తోందని ఆయన అన్నారు. ఇది సమ స్యకు పరిష్కారం కాదని, సర్పంచులను మరింత ఇబ్బందులకు గురిచేసే చర్య మాత్రమేనని గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు. ప్రజ లు ఎన్నుకున్న సర్పంచ్ ఒక చెక్కు కోసం వారం రోజుల పాటు ఉప సర్పంచ్‌ను అడుక్కోవాలా? వారం రోజుల తర్వాత జిల్లా కలెక్టర్‌ను అడుక్కోవాలా? ఇదేనా సర్పంచ్‌ల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవం?" అని ఆయన ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాల్సిన సర్పంచ్‌లకు ప్రతి విషయం లోనూ అడ్డంకులు సృష్టించడం వల్ల గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఎన్నుకున్న స్థానిక ప్రజాప్రతినిధులకు నిధుల వినియోగంలో స్పష్టమైన అధికారాలు, బాధ్యతలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విషయంలో సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తే, సర్పంచ్‌లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్పష్టమైన, శాశ్వతమైన పరిష్కారం చూపాలని గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కొత్త నిబంధనల పేరుతో సర్పంచ్‌లను అధికారుల చుట్టూ తిప్పే విధానాన్ని తీసుకురావద్దని ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచ్ అంటే ప్రజలు ఎన్నుకున్న గ్రామ నాయకుడు. గ్రామ అభివృద్ధికి బాధ్యత వహించే సర్పంచ్‌ను ప్రతి చిన్న పనికీ ఇతరుల అనుమతి కోసం తిరిగే పరిస్థితిలోకి నెట్టడం సరికాదన్నారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 16-9-2026

# 40 కిలోల లడ్డూ.. కన్నుల పండువగ గణనాథుని ర్యాలీ

**23 ఏళ్ల సాంప్రదాయం.. ఘనమైన గణేష్ ఉత్సవం**

**ర్యాలీలో పాల్గొన్న మేయర్ మధుకర్**



**మంచిర్యాల, (సింగిడి):** వీధివీధినా భక్తి పరిమళం.. గణనాథుని నామస్మరణతో మార్మోగిన షిర్కే కాలనీ.. యువత కేరింతలు.. మహిళల సందడి.. చిన్నారుల ఉత్సాహం.. భక్తుల జయజయధ్వానాలు.. ఇలా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్ షిర్కే కాలనీలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. గత 23 ఏళ్లుగా సంప్రదాయబద్ధంగా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ గణేష్ మండలి ఆధ్వర్యంలో భారీ గణనాథుని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణేశుని ర్యాలీని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా భారీ గణనాథునికి మేయర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తులతో కలిసి ర్యాలీలో పాల్గొని సందడి చేశారు.

**40 కిలోల లడ్డూతో ప్రత్యేక ఆకర్షణ..**

గణనాథునికి నైవేద్యంగా ఏర్పాటు చేసిన 40 కిలోల భారీ లడ్డూ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మేయర్ ధర్ని మధుకర్ స్వయంగా లడ్డూను మోసుకుంటూ ర్యాలీలో పాల్గొనడంతో భక్తుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. గణనాథుని విగ్రహం వెంట భక్తులు పెద్ద సంఖ్యలో కదులుతూ భక్తిగీతాలు, జయజయధ్వానాలతో ర్యాలీని ఉత్సాహంగా కొనసాగించారు.

**23 ఏళ్లుగా అదే సంప్రదాయం..**

వినాయక చవితి వేడుకలను ఒకటి, రెండేళ్లకే పరిమితం కాకుండా 23 ఏళ్లుగా నిరంతరాయంగా నిర్వహించడం శ్రీ లక్ష్మీ గణేష్ మండలి ప్రత్యేకతగా నిలిచింది. తరాలు మారుతున్నా ఉత్సవ సంప్రదాయం కొనసాగుతుండటం కాలనీ ప్రజల్లో ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. భక్తితో పాటు సామాజికంగా అందరినీ ఒక్కచోట చేర్చే వేదికగా గణేష్ ఉత్సవాలు మారుతున్నాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. మండలి సభ్యులు ఏళ్లుగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తుండటాన్ని మేయర్ ధర్ని మధుకర్ అభినందించారు. గణనాథుని ఆశీస్సులతో కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా కాలనీ ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చే సామాజిక వేడుకగా మారాయి. యువత, మహిళలు, చిన్నారులు, వృద్ధులు అనే తేడా లేకుండా అందరూ ర్యాలీలో పాల్గొనడం ఉత్సవానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చింది. 23 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం భక్తితోపాటు పరస్పర ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మద్రి శ్రీలత, రాజమొగిలి, అగ్గు సాగర్, గణేష్ మండలి సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, భక్తులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదానంలో ‘35’.. మానవత్వంలో మాత్రం నంబర్ వన్

**‘ఓ’నెగటివ్ రక్తం అవసరమని తెలియగానే స్పందించిన మడ్డి సాయికిషోర్ గౌడ్**



**సుల్తానాబాద్, (సింగిడి):** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, తన సేవాస్ఫూర్తిని చాటుకున్నారు సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి యువనాయకుడు, వైకే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్. ఇప్పటివరకు 35 సార్లు రక్తదానం చేసిన ఆయన, తాజాగా అరుదైన ఓ నెగటివ్ రక్తం అవసరమైన ఓ బాధితురాలికి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సాహితీ హాస్పిటల్‌లో సుల్తానాబాద్ మండలం సాంబయ్యపల్లి గ్రామానికి చెందిన మనీషా రక్తహీనతతో బాధపడుతున్నారు. ఆమెకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరమని సమాచారం అందడంతో మడ్డి సాయికిషోర్ గౌడ్ వెంటనే స్పందించారు. స్వయంగా కరీంనగర్‌లోని ప్రజా బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానంచేశారు. ఈసందర్భంగా సాయి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. సమాజంలో రక్త దానం చేయడంతో పాటు, అవసరమైన వారికి రక్త దాతలను అందించడం ప్రత్యేకమైన సామాజిక బాధ్యత గా భావించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం అంటే ఒక ప్రాణదానం. రక్తదానంపై ఎవరికీ ఎలాంటి అపోహలు ఉండకూడదు. అవసరమైన సమయంలో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని ఆయన కోరారు. 35వసారి రక్తదానం చేసిన మడ్డి సాయికిషోర్ గౌడ్‌ను వైకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్, గౌరవ సలహాదారు విజేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు అరిగే వెంకటేష్, బాధిత కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు, యువకులు అభినందించారు.

# మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్‌బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌక్‌లో సోమవారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్యావరణ రక్షణకు హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి, నిమజ్జనం చేయాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, హిందూ ఉత్సవ సమితి కాగజ్‌నగర్ పట్టణ అధ్యక్షుడు తాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ లోయా, కోశాధికారి దెబ్బటి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వరరావు, చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు సింధం శ్రీనివాస్, పెద్ది హరీష్, గొల్లపల్లి వీరభద్రచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాన హోదా..40 శాతం లాభాల వాటా!

**బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీధర్**



**మంచిర్యాల, (సింగిడి):** సింగరేణిలో గుర్తింపు పొందిన కార్మిక సంఘం పదవీకాలం ముగియడంతో కార్మిక సంఘాల మధ్య సమాన ప్రాతినిధ్యం అంశం మరోసారి తెరపైకి వచ్చింది. కొత్తగా గుర్తింపు ఎన్నికలు నిర్వహించి, కొత్త సంఘానికి అధికారిక గుర్తింపు వచ్చే వరకు జాతీయ స్థాయిలో JBCCIలో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా, సమాన అవకాశాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యాన్ని బీఎంఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనుల్లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన సంఘం పదవీకాలం ముగిసిన తర్వాత కూడా ఒక సంఘానికే ప్రత్యేక ప్రాధాన్యత కొనసాగించడం సమంజసం కాదని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు, సంక్షేమం, హక్కులకు సంబంధించిన చర్చల్లో అన్ని సంఘాలకు సమాన భాగస్వామ్యం కల్పించడం యాజమాన్యం బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. సమావేశాల్లో అందరికీ ఆహ్వానం కార్మికుల సమస్యలపై యాజమాన్యం నిర్వహించే అధికారిక సమావేశాలు, చర్చలు, సంప్రదింపులు, ఇతర కార్యక్రమాలకు JBCCIలో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని సంఘాలను సమానంగా ఆహ్వానించాలని డిమాండ్ చేశాడు. ఏ ఒక్క సంఘానికీ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వకుండా అన్ని సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన కోరారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేసే అవకాశం అన్ని సంఘాలకూ ఉండాలని పేర్కొంది. తద్వారా కార్మికుల్లో సమానత్వ భావన పెంపొందడంతోపాటు, యాజమాన్యం–కార్మిక సంఘాల మధ్య ఆరోగ్యకరమైన పారిశ్రామిక సంబంధాలు కొనసాగుతాయని తెలిపింది. 2025బి26 ఆర్థిక సంవత్సరానికి కార్మికులకు 40 శాతం లాభాల వాటాను తక్షణమే ప్రకటించి, ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేసింది. సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో కార్మికుల పాత్రను గుర్తించి వారి శ్రమకు తగిన ప్రతిఫలం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల వరకు సమాన ప్రాతినిధ్యమే కీలకం కొత్త గుర్తింపు ఎన్నికలు జరిగే వరకు కార్మిక సంఘాల మధ్య తేడాలు చూపకుండా సమాన హోదా కల్పించాలన్న డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సెక్రటరీ బుర్ర అరుణ్‌కుమార్ గౌడ్, పిట్ సెక్రటరీ కుమ్మరి చంద్రశేఖర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ గూడ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ పగడి శ్రీకాంత్, గోనె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కారా కారా.. మంచిర్యాలలో మ్యూజికల్ హంగామా!

**వీడియో సాంగ్‌ను విడుదల చేసిన మేయర్ మధుకర్**




**మంచిర్యాల, (సింగిడి):** వెండితెరపై తమ ప్రతిభను చాటుకోవాలనే ఆశతో ముందుకొస్తున్న కొత్త కళాకారులకు ప్రోత్సాహం అందితే.. వారి సృజనాత్మకతకు మరింత బలం చేకూరుతుంది. ముఖ్యంగా చిన్న చిత్రాలు, స్వతంత్రంగా తెరకెక్కుతున్న సినిమాలకు ప్రేక్షకుల ఆదరణతోపాటు స్థానికంగా లభించే ప్రోత్సాహం కీలకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ‘దాత్రీ’ చిత్రంలోని ‘కారా కారా’ వీడియో సాంగ్ విడుదల కార్యక్రమం మంచిర్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్ చేతుల మీదుగా ‘కారా కారా’ వీడియో సాంగ్‌ను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మేయర్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సినిమా, సంగీత రంగాల్లో కొత్త ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికంగా ప్రతిభ ఉన్న కళాకారులు, సాంకేతిక నిపుణులు తమ అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ‘కారా కారా’ పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. సినిమా పాటలకు సామాజిక మాధ్యమాలు, డిజిటల్ వేదికలు ప్రధాన ప్రచార సాధనాలుగా మారిన నేపథ్యంలో.. పాటను యూట్యూబ్‌లో వీక్షించి, లైక్, షేర్ చేయడం ద్వారా చిత్ర బృందాన్ని ప్రోత్సహించాలని కోరారు. ప్రేక్షకుల స్పందనే కొత్త చిత్రాలకు, కొత్త కళాకారులకు మరింత ఉత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు. మంచిర్యాల వంటి పట్టణాల్లో సినీ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా స్థానిక ప్రేక్షకులకు సినిమా బృందాలతో అనుసంధానం ఏర్పడటంతోపాటు.. ఔత్సాహిక కళాకారులకు స్ఫూర్తి లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తమైంది. ప్రతిభకు అవకాశాలు, ప్రేక్షకుల ఆదరణ కలిస్తే చిన్న చిత్రాలు కూడా విస్తృత స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం ఉందని చిత్ర బృందం పేర్కొంది. కార్యక్రమంలో దాత్రీ చిత్ర హీరో లక్కీ వెంకట్, నటుడు ఉప్పులేటి రవి, మిట్టపల్లి సురేందర్, ఆకుల లక్ష్మణ్ తదితరులతోపాటు అభిమానులు, సినీప్రియులు పాల్గొన్నారు.

# 107 మందికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**నిర్మల్ ప్రతినిధి /బాసర, (సింగిడి):** బాసర మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన. ఆయా గ్రామాలకు చెందిన మంజూరు పత్రాలను 107 మంది లబ్ధిదారులకు ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎలాంటి భేదాభిప్రాయాలకు, పక్షపాతానికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ ఇల్లు మంజూరు కాని వారిని గుర్తించి, వారికి కూడా ప్రభుత్వ పథకం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి అర్హత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ కమిటీని ముందుకు తీసుకెళ్తాం

**ఎమ్మెల్యే విప్ విజయ రమణారావును కలిసిన నూతన పాలకవర్గం**

**చైర్మన్ పొట్టాల రమేష్‌కు ఘన సన్మానం..**





**సుల్తానాబాద్, (సింగిడి):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావును మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్టాల రమేష్, వైస్ చైర్మన్ కోరుకంటి వెంకటేశ్వరరావుతో పాటు పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌కు పుష్ప గుచ్ఛం అందజేశారు. తమపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు చింతకుంట విజయ రమణారావుకు చైర్మన్ పొట్టాల రమేష్, వైస్ చైర్మన్ కోరుకంటి వెంకటేశ్వరరావు, పాలక మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ చిత్తశుద్ధితో పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విప్ విజయ రమణారావు నూతన చైర్మన్, వైస్ చైర్మన్, పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

**మార్కెట్ చైర్మన్ కు ఘన సన్మానం..**

అనంతరం ఎలిగేడు మండలం రావులపల్లె గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్టాల రమేష్‌కు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్, ఉప సర్పంచ్ తీట్ల విద్యలతో విజయ్, పంచాయతీ కార్యదర్శి హరిబాబు తదితరులు చైర్మన్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పొట్టాల రమేష్ బాధ్యతలు స్వీకరించడం ఎలిగేడు మండల రైతులకు మరింత మెరుగైన మార్కెటింగ్ సేవలు అందించేందుకు దోహదపడుతుందని గ్రామపంచాయతీ పాలకవర్గం ఆకాంక్షించింది. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యులు ఎస్. పరశురాములు, కె. సంపత్‌రావు, పి. స్వామి, ఏ. శ్రీనివాస్, పి. మల్లేశం, హరీష్, జి. మహేందర్, కె. రమేష్, పి. మల్లారెడ్డి, ఆంజనేయరావు, పీఏసీఎస్ చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, ఎలిగేడు మండల సర్పంచులు, కప్పల ప్రవీణ్, గోపు రజిత లక్ష్మారెడ్డి, ఏలేటి వెంకట్‌రెడ్డి, రంగుల త శ్రీనివాస్, రామిడి శైలజ వెంకటరామిరెడ్డి, గంగ జమున వేణుమాధవ్, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, సిద్ధి తిరుపతి యాదవ్, మారం కొమురయ్య యాదవ్, దుగ్యాల వాణి గోపాలరావు, మద్దెల సంపత్ రమాదేవి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ రాయమల్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రావులపల్లె సన్మాన కార్యక్రమంలో వార్డు సభ్యులు పి. తిరుపతి యాదవ్, కె. సందీప్ రెడ్డి, జి. శృతి, సతీష్, పరశురాం, ఏ. రాజకుమార్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రయ్య, ప్రేమ్ కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

# మట్టి గణపతి... ప్రకృతికి ఊపిరి!

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, (సింగిడి):** వినాయక చవితి వచ్చిందంటే వీధివీధినా గణనాథుల కొలువుదీరుతారు.. భక్తిశ్రద్ధలతో పూజలు అందుకుంటారు. అయితే పండుగ ముగిసిన తర్వాత ఆ విగ్రహాల నిమజ్జనంతో చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల పై పడే పర్యావరణ ప్రభావం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో మట్టి వినాయకులనే ప్రతిష్ఠించి పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే సందేశాన్ని వాసవి క్లబ్, యూత్ క్లబ్ సభ్యులు చాటిచెప్పారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాసవి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ వద్ద సోమవారం వాసవి క్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హాజరై భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. నీటిలో సులభంగా కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం కేవలం పూజా విధానం కాదని.. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తీసుకునే బాధ్యతాయుతమైన నిర్ణయమని అన్నారు. పండుగ ఆనందం ఒకవైపు.. ప్రకృతి పరిరక్షణ మరోవైపు అనే సమతూకాన్ని పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మట్టి విగ్రహాల ప్రత్యేకత నిమజ్జనంతోనే తెలుస్తుంది. నీటిలో కలిసిపోయే మట్టితో తయారు చేసిన గణనాథుడు తిరిగి ప్రకృతిలోనే కలిసిపోతాడు. అదే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో త్వరగా కరగకపోవడంతో పాటు రంగులు, రసాయనాల కారణంగా జలవనరులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించడమే లక్ష్యంగా వాసవి క్లబ్, యూత్ క్లబ్ చేపట్టిన కార్యక్రమం ప్రాధాన్యం సంతరించుకుంది. వినాయకుడిని విఘ్నేశ్వరుడిగా కొలిచే మన సంప్రదాయంలో ప్రకృతికి కూడా విశిష్ట స్థానం ఉంది. అలాంటి పండుగను పర్యావరణానికి హాని కలిగించే విధంగా కాకుండా ప్రకృతికి అనుకూలంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. అందుకే మట్టి వినాయకుల వినియోగంపై అవగాహన పెంచడం, ప్రజలను ఆ దిశగా ప్రోత్సహించడం కీలకమని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. వాసవి క్లబ్, యూత్ క్లబ్ సభ్యులు చేపట్టిన పర్యావరణహిత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలంతా మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని కోరుతూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో.. టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, టీపీసీసీ సభ్యులు కొండా శేఖర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వాసవి క్లబ్, యూత్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు గా పొన్నమనేని బాలాజీ రావు

**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కు రాష్ట్రస్థాయి పదవి**

**బాలాజీ రావు సేవలకు రాష్ట్ర పదవితో సత్కారం**

**రాష్ట్ర పదవి ఎన్నికతో సుల్తానాబాద్ లో ఆనందోత్సవాలు**



**సుల్తానాబాద్, (సింగిడి):** సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన సీనియర్ ప్రజా ప్రతినిధి, మాజీ ఎంపీపీ, పొన్నమనేని బాలాజీ రావుకు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎట్టకేలకు తన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి పదవి అప్పగించింది. పార్టీ సంస్థాగతబలోపేతంలో భాగంగా అన్ని విభాగాలకు రాష్ట్ర శాఖ అధ్యక్షులను నియమించగా అందులో, సీనియర్ ప్రజా ప్రతినిధి, తెలంగాణ ఆవిర్భావంలో ఒకరిగా ఉన్నటువంటి బాలాజీ రావుకు తెలంగాణ రక్షణ సేన పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమించారు. దీంతో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కు రాష్ట్రస్థాయి గుర్తింపు రానుంది. కాగా బాలాజీ రావు సీనియర్ ప్రజా ప్రతినిధిగా పలు పదవులు చేపట్టిన అనుభవం ఉంది. అంతే కాకుండా ప్రజాబలం కూడా ఉండడంతో బాలాజీ రావు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరి, పార్టీ కార్యకలాపాలతో పాటు కార్యాలయ విధులు నిర్వహించారు. బాలాజీ రావు అంకితభావంతో పనిచేసే, పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో మంచి గుర్తింపు నివ్వాలని కల్వకుంట్ల కవిత బాలాజీ రావుకు ఏకంగా రైతు విభాగం రాష్ట్ర అధ్యక్ష పదవితో సత్కరించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా బాలాజీ రావు నియామకం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. బాలాజీ రావు నియామకం పట్ల పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంతో పాటు పెద్దపల్లి జిల్లాలో పార్టీ శ్రేణులు ఆనందోత్సవాలలో మునిగి తేలారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన బాలాజీ రావు మాట్లాడుతూ, తనపై నమ్మకముతో రాష్ట్ర అధ్యక్ష పదవిని అప్పగించినందుకు పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితకు బాలాజీ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియాకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పురుషోత్తం రావు ఆశయాల సాధనకు కృషి

**సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్‌బాబు**






**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు ఆశయాల సాధనకు కృషి చేస్తామని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. పురుషోత్తం రావు 27వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాగజ్‌నగర్‌లో ఆయన చిత్రపటానికి, నౌగాం బస్తీలోని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజల కోసం పురుషోత్తం రావు చేసిన సేవలు చిరస్మరణీయ మన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వరరావు, చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు మనోహర్ గౌడ్, పాల్వాయి సుధాకర్‌రావు, ధోని శ్రీశైలం, పుల్ల అశోక్, రాచర్ల మహేష్, సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, రణ్వీస్ విశ్వాస్, బికాస్ ఘరామి, వీరభద్రచారి, రాచర్ల మహేష్ యాదవ్, పీర్సింగుల తిరుపతి, కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ చందా రికవరీ నిలిపివేయాలి!

**ఎన్నికల వరకు అందరూ సమానమే!**



**మంచిర్యాల, (సింగిడి):** సింగరేణిలో కార్మిక సంఘాల ప్రాతినిధ్యం, యూనియన్ చందాల రికవరీ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గుర్తింపు పొందిన ప్రాతినిధ్య సంఘం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలోనూ ఒక సంఘానికి మాత్రమే ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం, కార్మికుల వేతనాల నుంచి యూనియన్ చందా రికవరీ చేయడం సరికాదని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య పేర్కొన్నారు. ఇకపై యాజమాన్యం అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలను సమానంగా పరిగణించి, ఎన్నికలు నిర్వహించే వరకు సమాన హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకెబి1 ఏ, ఐకే ఓసీపీ గని మేనేజర్లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల వేతనాల నుంచి ప్రతి నెల రూ. 50 చొప్పున ఏఐటీయూసీ యూనియన్ చందాగా రికవరీ చేస్తున్న మొత్తాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు. 2025 డిసెంబరు 27తో గుర్తింపు పొందిన ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసిందన్నారు. ఆయా సంఘాలకు గుర్తింపు లేఖలు సుమారు తొమ్మిది నెలల తర్వాత జారీ కావడంతో, అదనంగా దాదాపు పది నెలల పాటు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు అధికారిక గుర్తింపుతో కొనసాగాయని పేర్కొన్నారు. సెప్టెంబరు 8 నాటికి ఏఐటీయూసీకి సంబంధించిన కాలపరిమితి కూడా ముగిసిందని తెలిపారు. కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా కొందరు అధికారులు ఏఐటీయూసీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు కార్మిక సంఘాల మధ్య అసంతృప్తికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. గుర్తింపు గడువు ముగిసిన పరిస్థితిలో అన్ని సంఘాలను ఒకే విధంగా చూడాల్సి ఉండగా, ఒక సంఘానికే అధికారిక వ్యవహారాల్లో ప్రాధాన్యత ఇవ్వడం పక్షపాత ధోరణికి దారితీస్తుందని విమర్శించారు. సింగరేణిలో కార్మిక సంఘాల మధ్య సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం ఉండటం ద్వారానే కార్మికుల సమస్యలపై సమగ్ర చర్చ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలు నిర్వహించి కొత్తగా ప్రాతినిధ్య సంఘాన్ని ఎన్నుకునే వరకు ఏ ఒక్క సంఘానికీ ప్రత్యేక హోదా ఇవ్వకూడదని కోరారు. సింగరేణిలో నిర్వహించే సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, టెంపుల్ కమిటీతో పాటు ఇతర అధికారిక సమావేశాలకు అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సంఘానికి సమాన ప్రాతినిధ్యం కల్పించి, కార్మిక సమస్యలపై చర్చించే అవకాశం ఇవ్వాలని కోరింది. ఒక సంఘం అభిప్రాయానికే ప్రాధాన్యత ఇస్తే కార్మికులందరి సమస్యలు సమగ్రంగా వెలుగులోకి రావని, అన్ని సంఘాలను భాగస్వామ్యం చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. గుర్తింపు సంఘం విషయంలో నెలకొన్న వివాదాలకు శాశ్వత పరిష్కారం ఎన్నికలేనని స్పష్టం చేశారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో ఆలస్యం చేయకుండా ఎన్నికలు నిర్వహించి, కార్మికుల తీర్పు మేరకు కొత్త ప్రాతినిధ్య సంఘాన్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు దుర్గం లక్ష్మణ్, ఎస్కే. వలి, పులి రాజేందర్, కాసర్ల అశోక్‌రెడ్డి, పిట్ సెక్రటరీలు గుండ్ల లక్ష్మణ్‌కుమార్, ఎర్రం శెట్టి సాయికుమార్, ఏరియా నాయకులు రాధాకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, దుర్గాప్రసాద్, బాలరాజు, చుంచు శ్రీను, నాగరాజు, అశోక్‌రెడ్డితో పాటు పలువురు హెచ్ఎంఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మెరిసే వెండి గౌనులో

# ఐశ్వర్య మీనన్

క్లిష్టమైన సీక్విన్ మరియు పూసల పని వివరాలతో కూడిన, అత్యంత ఆకర్షణీయంగా అలంకరించిన వెండి గౌనులో ఐశ్వర్య మీనన్ మెరిసిపోతున్నారు.

సినిమా సింగిడి
Cinma Singidi

బుధవారం
16-9-2026

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737